

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
గురువారం 3 ఆగస్టు 2017 | 16



క్రిమినల్ కోణం ఉంటే.. కేసులు తప్పవు

అందిన ఫిర్యాదులు **2,085**

80 ఫిర్యాదులపై విచారణ పూర్తి



- 54 మందిపై కేసుల నమోదుకు ఆదేశించాం
- మరో 13 మంది రెవెన్యూ సిబ్బందిపై అభియోగాలు
- కలెక్టర్ ద్వారా షోకాజ్ ఇచ్చాం
- 69 ఎన్‌వోసీలపై విచారణ
- ఇదింటిలో క్రిమినల్ కోణం
- పాత్రధారులు, సూత్రధారులపై కేసులు
- రెండు నెలల్లో విచారణ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం
- రికార్డుల గల్లంతుపై ప్రత్యేక దృష్టి
- స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ
- రాజకీయ నేతల ఒత్తిడి లేదు

'ఆంధ్రజ్యోతి'తో సిట్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

భూముల రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై లోతుగా విచారణ జరుపుతున్నామని, క్రిమినల్ కోణం ఉన్నట్టు రుజువైతే పోలీసు కేసులు తప్పవని విశాఖ భూకుంభకోణంపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ స్పష్టం చేశారు. విచారణ ...మిగతా 6లో


ఎల్‌ఐసీలో చోరీ




ఎల్‌ఐసీ కార్యాలయం

- ప్రధాన కార్యాలయంలోని సిటీ బ్రాంచిలో క్యాషియర్ దృష్టి మరల్చి రూ.1.7 లక్షలు అపహరణ
- ఆరుగురు పాల్గొన్నట్టు గుర్తింపు
- బిహార్‌కు చెందిన ముఠాగా అనుమానం
- సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు

కేప్‌మోరీస్ గ్యాంగ్ నగరంలో మరో చోరీకి పాల్పడింది. గతంలో మాదిరిగా రోడ్లపై కాకుండా ఈసారి ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయంలోని సిటీబ్రాంచ్‌ను లక్ష్యంగా చేసుకుంది. క్యాష్ కౌంటర్‌లోని మహిళా ఉద్యోగిని దృష్టిమరల్చి కౌంటర్‌లోని రూ.1.7 లక్షల నగదును అపహరించుకుపోయింది...వార్త 10వ పేజీలో


సీసీ కెమెరా ఫుటేజీలో అనుమానితులు

హైదరాబాద్ టూ విశాఖ



రూ.16,821

ఆకాశంలో విమాన టిక్కెట్ల ధరలు

- ఎప్పుడు చూసినా రూ.10 వేలపైనే ప్రయాణికుల గగ్గోలు
- డిమాండ్ లేకుంటే రూ.4,600
- సింగపూర్, శ్రీలంకలకు మాత్రం రూ.6 వేలే

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విమానయానం అందరికీ అందుబాటులోకి తెస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో కనిపించడం లేదు. దేశంలో ఒక నగరం నుంచి మరొక నగరానికి వెళ్లడానికి అయ్యే ఖర్చుతో పోల్చుకుంటే విదేశమైన సింగపూర్ ప్రయాణ వ్యయమే తక్కువగా వుంది. డిమాండ్ అధికంగా వున్న రోజుల్లో విమాన టిక్కెట్ల ధరలు పెరగడం సహజమే. అయితే అవి మరీ అధికంగా వుంటున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. విశాఖపట్నం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు నగరాలకు విమాన యానం చేసేవారు అధికం. ఆ డిమాండ్‌కు తగ్గట్టుగానే విమాన సంస్థలు సర్వీసులు నడుపుతున్నాయి. ఆషాఢం పోయి శ్రావణ మాసం రావడంతో శుభకార్యాల జోరు పెరిగింది. దాంతో ఎక్కువ మంది సమయం కలిసి వస్తుందని విమానయానాన్ని ఎంచుకుంటున్నారు. సాధారణ రోజుల్లో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు/హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి రూ.4,600 ధరకు టిక్కెట్ లభిస్తుంది. మూడు నాలుగు రోజుల ముందు బుక్ చేసుకుంటే ఇదే ధర. ఒకరోజు ముందు ప్రయాణం చేయాలని నిర్ణయించుకుంటే ఇంకొంచెం ఎక్కువ ...మిగతా 14వ పేజీలో

వేలంలోనూ మాన్సాస్‌కు అన్యాయం?




చిప్పాడ భూములు

- మెడికల్ కళాశాలకు అవసరమైన నిధుల కోసం భూముల అమ్మకం
- 113.98 ఎకరాలు విక్రయం
- లభించిన ఆదాయం రూ.53.59 కోట్లే!
- 'ఈ వేలం' ద్వారా వుడా విక్రయం
- తక్కువ ధర వచ్చిందని ఆరోపణలు
- బహిరంగ వేలం ద్వారా విక్రయించి వుంటే ఎకరానికి రూ.30 లక్షలకుపైగా అదనంగా లభించే వుండేదనే అభిప్రాయం
- ఇప్పటికే చేతులు మారిన కొన్ని భూములు

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

మహారాజా అలక్ నారాయణ్ సొసైటీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (మాన్సాస్)కు చెందిన వందలాది ఎకరాల భూములకు సంబంధించిన రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారం తాజాగా వెలుగులోకి రాగా, గతంలో నిర్వహించిన వేలంలోనూ అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది. వైద్య కళాశాలకు అవసరమైన నిధుల కోసం మాన్సాస్ భూములను విక్రయించాలని నిర్ణయించింది. విశాఖతోపాటు విజయనగరంలోనూ కొన్ని భూములు విక్రయించేందుకు ఏర్పాట్లు చేసి, ఆ బాధ్యతను వుడాకు అప్పగించింది. గత ఏడాది ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ఇందుకోసం మొత్తం ఏడు ప్లాట్లుగా విభజించి భీమునిపట్నం మండలం చిప్పాడలో ఐదు ప్లాట్లు, ఆనందపురం మండలం బాకూరుపాలెంలో రెండు ప్లాట్లను వేలం ద్వారా విక్రయించారు. చిప్పాడలో 82.85 ఎకరాలు, బాకూరుపాలెంలో 31.13 ఎకరాలు...మొత్తం 113.98 ఎకరాలు 'ఈ వేలం' ద్వారా విక్రయించి రూ.53,5989300 కోట్లను సమీకరించారు. ఇందులో అత్యధికంగా చిప్పాడలోని ప్లాట్ నంబర్ ఐదులో ఎకరా రూ.కోటి ఒక లక్షకు విక్రయించగా, అదే చిప్పాడలోని ప్లాట్ నంబర్ వన్‌లో అత్యల్పంగా రూ.40.30 లక్షలకు వెళ్లింది. ఈ క్రమంలో మాన్సాస్ ట్రస్ట్‌కు రూ.కోట్లలో ...మిగతా 14వ పేజీలో



సిట్ అదుపులో మాజీ కార్పొరేటర్?

- ఇంట్లో తనిఖీలు...పత్రాలు స్వాధీనం
- గ్రామ కరణాల ఇళ్లలో కూడా సోదాలు

-వార్త 6వ పేజీలో..



జపాన్ బృందంతో విశాఖ ఐటీ, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

విశాఖలో ఐటీ, నిర్మాణ రంగాలపై
జపాన్ బృందం ఆసక్తి

విశాఖపట్నం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జపాన్ పారిశ్రామిక బృందం నగరంలో బుధవారం పర్యటించింది. వీరికి ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు స్వాగతం పలికారు. విశాఖపట్నం, పరిసరాల్లో ఐటీ అభివృద్ధి, మానవ వనరుల లభ్యత, నైపుణ్య కేంద్రాలపై బృందం ఆరా తీసింది. నిర్మాణ రంగంతో పాటు గ్రీన్ సిటీ కాన్సెప్ట్ పైన వారు ఆసక్తి చూపించారు. ఇక్కడ వనరులు, నైపుణ్యాలను ఐటాప్ అధ్యక్షులు రవి ఈశ్వరపు, కార్యదర్శి కొసరాజు శ్రీధర్, సింబియోసిస్ నరేశ్‌కుమార్ వివరించారు. నార్ ఇయో ఇవాసాకి అధ్యక్షతన విశాఖ వచ్చిన జపాన్ బృందం సాయంత్రం రుషికొండ ఫిన్‌టెక్ వ్యాలీకి వెళ్లి రాష్ట్ర ఐటీ సలహాదారు జేఏ చౌదరిని కలిసి మరికొన్ని అంశాలపై చర్చించింది. వీరి రాకవల్ల జపాన్ పెట్టుబడులు వస్తాయని ఇక్కడి పారిశ్రామిక వర్గాలు ఆశిస్తున్నాయి.

చంద్ర గ్రహణం పాక్షికం
మహాకామేశ్వరీ పీఠాధిపతి అయ్యన్నపంతులు



మాట్లాడుతున్న యుద్ధనపూడి అయ్యన్నపంతులు

పెందుర్తి: ఈనెల ఏడో తేదీ శ్రావణ పౌర్ణమిన ఏర్పడే చంద్ర గ్రహణం పాక్షికం అని మహాకామేశ్వరీ పీఠాధిపతి యద్ధనపూడి అయ్యన్న పంతులు పేర్కొన్నారు. చంద్రుడికి వాయువ్యంలో గ్రహణ స్పర్శ వల్ల ఇది పాక్షికం అయ్యిందని అన్నారు. పెందుర్తిలోని సాధూమఠం సమీపంలో గల మహాకామేశ్వరీ పీఠంలో బుధవారం విలేఖరుల సమావేశంలో పీఠాధిపతి అయ్యన్న పంతులు మాట్లాడారు. యాజ్ఞాలు, యాగాలు, పౌర్ణమి పూజలు ఆరోజు సాయంత్రం నాలుగు గంటలు తరువాత చేయరాదన్నారు. అలాగే పీఠంలో ఏడో తేదీన కాలసర్పదోష నివారణ, నాగశాంతి మహాయజ్ఞం నిర్వహిస్తామన్నారు.

సెన్సార్ బోర్డు సభ్యురాలిగా రాజకుమారి



విశాఖపట్నం: కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.రాజకుమారి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు నియామక ఉత్తర్వులు జారీ చేసింది. తనను నామినేట్ చేసిన భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం. వెంకయ్యానాయుడుకు, సహకరించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కె.హరిబాబుకు రాజకుమారి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆమె పేర్కొన్నారు.

సోలార్ స్టార్టప్

'రెడ్ సోలార్'తో యువకుల ముందడుగు

అమెరికాలో ఉన్నత ఉద్యోగాలు వదిలి ఉపాధి బాట

ఏడాదిన్నరలో రెండు కోట్ల టర్నోవర్

యువ

ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం: అత్యంత డిమాండ్ కలిగిన వనరుల్లో విద్యుత్ ముఖ్యమైనది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ మరింత పెరగనుంది. డిమాండ్‌తోపాటు చార్జీల బాదుడు కూడా అంతేస్థాయిలో ఉండనుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే సౌర విద్యుత్‌ను ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. ఇదే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఇద్దరు యువకులు 'రెడ్ సోలార్' పేరుతో స్టార్టప్ కంపెనీ ప్రారంభించి దూసుకు పోతున్నారు. ఏడాదిన్నర క్రితం రూ.పది లక్షలతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం రూ.రెండు కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకుంది.

అమెరికా నుంచి..

రాజేష్‌వర్మ భూపతిరాజు, వెంకటేష్ మజ్జి ఉన్నత చదువులు పూర్తి అమెరికాలో ఉద్యోగాలు చేసేవారు. ఏదైనా స్టార్టప్ కంపెనీ స్టార్ట్ చేసి ఉన్నతంగా తీసుకెళ్లాలన్న ఆశయంతో ఏడాదిన్నర క్రితం ఇండియాకు వచ్చి రెడ్‌సోలార్ పేరుతో సంస్థను ప్రారంభించారు. తమతోపాటు మరో పదిమందికి ఉపాధి కల్పించేలా ఉండడంతోపాటు భవిష్యత్‌లో ఉపయోగంగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ స్టార్టప్‌ను ప్రారంభించారు.



ఇదీ ప్రత్యేకత..

పలు కంపెనీలు సోలార్ ప్యానల్స్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్నప్పటికీ రెడ్ సోలార్ మాత్రం విభిన్నంగా ప్రజల వద్దకు తీసుకెళుతోంది. ఉచితంగా కన్సల్టేషన్, సైట్ వెరిఫికేషన్ చేస్తారు. అవకాశం ఉందనుకుంటే వారికి సోలార్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ప్యానెల్, ఇన్వెర్టర్, నెట్ మీటర్‌తో కలిపి ఇన్‌స్టాల్ చేస్తున్నారు. మిగిలిన కంపెనీలు ఒకసారి ఇన్‌స్టాల్ చేసి వెళ్లిపోతే దానిగురించి పట్టించుకోరు. రెడ్ సోలార్ మాత్రం ప్రత్యేకంగా టెక్నికల్ టీమ్‌ను ఏర్పాటు చేసుకుని ఐదేళ్లపాటు ఉచిత సర్వీసింగ్‌ను కూడా అందిస్తున్నారు. ప్రతి నెల సిబ్బంది సదరు ఇంటికి వెళ్లి ఇన్‌స్టాల్ చేసిన సిస్టమ్ పనితీరును పరిశీలిస్తారు.

రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలు పెరగనున్న నేపథ్యంలో సోలార్ వినియోగం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని వారు చెబుతున్నారు. ఇప్పటి వరకు 15 మందికి ఉపాధి కల్పించిన ఈ యువకులు మరికొన్ని రోజుల్లో మరింత మందికి ఉపాధి కల్పిస్తా మంటున్నారు.

మూడు విభాగాల్లో..

సోలార్ సిస్టమ్‌ను మూడు విభాగాల్లో రెడ్‌సోలార్ అందిస్తోంది. రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ అవసరాలకు అనుగుణంగా సోలార్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయి. సోలార్ సిస్టమ్‌లో ప్యానెల్స్, ఇన్వెర్టర్, నెట్ మీటర్ ఉంటుంది. గృహాలు, స్వచ్ఛంద సంస్థల్లో సోలార్ సిస్టమ్స్‌ను ఇన్‌స్టాల్ చేయించుకుంటే వారికి ప్రభుత్వం నుంచి 30 శాతం సబ్సిడీని కూడా అందిస్తున్నారు. రెడ్ సోలార్ కంపెనీ మినిస్ట్రీ న్యూ అండ్ రెన్యుబుల్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌తో చానెల్ పార్టనర్‌గా వ్యవహరిస్తుండడంతోపాటు ఏపీఈపీడీసీ ఎల్‌తో ఒప్పందం కూడా కుదర్చుకుని వినియోగదారులకు సబ్సిడీ అందేలా చేస్తున్నారు. రెండు కిలో వాట్ సామర్థ్యం గల సోలార్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా 250 యూనిట్ల వరకు విద్యుత్ వస్తుంది. 200 యూనిట్లు ఇంటి అవసరాలకు పోయినా మరో రూ.50 యూనిట్లు విక్రయించి కొంత మొత్తాన్ని ఆదా చేసుకోవచ్చు.



రెడ్ సోలార్ ఉద్యోగులు

నాణ్యతకు ప్రాధాన్యం..

యువకుల ఆధ్వర్యంలో నడుస్తున్న మొదటి సోలార్ స్టార్టప్ కంపెనీ రెడ్ సోలార్ అని చెప్పవచ్చు. ఇందులో పనిచేస్తున్న వారంతా సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు సంబంధించిన టెక్నికల్ వర్క్ తెలిసిన వారే కావడంతో పని కూడా చాలా సులభంగా, నాణ్యంగా చేస్తున్నారు. ఇన్‌స్టాల్ చేస్తున్న పరికరాలను ముంబై, కోల్‌కతా, గుజరాత్, పుణె వంటి ప్రాంతాల నుంచి తీసుకువస్తున్నారు. తక్కువ ధరలోనే కొన్ని ప్రాంతాల్లో సోలార్ సిస్టమ్ అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యతను పరిగణనలోకి తీసుకుని అక్కడ నుంచి తెస్తున్నట్టు వారు చెబుతున్నారు.

ఆర్థికంగా లాభదాయకం



సౌర విద్యుత్ వినియోగాన్ని సామాజిక బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు నాణ్యమైన సేవలను అందించాలన్న ఉద్దేశంతో రెడ్‌సోలార్ సంస్థను ప్రారంభించాం. సౌర విద్యుత్ వ్యవస్థను ఒకసారి ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల 20 ఏళ్లపాటు కరెంట్ బిల్లు కట్టాలన్న ఆలోచనను మర్చిపోవచ్చు. అదే సమయంలో కొంత మొత్తాన్ని సంపాధించేందుకు కూడా అవకాశముంది. మనకున్న సహజ వనరులను వీలైనంత వరకు వినియోగించుకోవాలి. అమెరికాలో ఉన్నత ఉద్యోగాలను కూడా వదిలి ఈ స్టార్టప్ పెట్టడానికి ప్రధాన కారణం కూడా ఇదే..

రాజేష్‌వర్మ భూపతిరాజు, రెడ్ సోలార్ ఫౌండర్

యువతకు ఉపాధి కల్పిస్తున్నాం



స్టార్టప్‌ను ప్రారంభించిన ఏడాదిలో పది మందికి ఉపాధి కల్పించాం. రెండు కోట్ల రూపాయల టర్నోవర్ స్థాయికి వ్యాపారాన్ని తీసుకెళ్లాం. కొద్దిరోజుల్లో మరో 15 మందికి ఉపాధి కల్పిస్తాం. నెలకు పది వరకు ఆర్డర్లు వస్తున్నాయి. లెండి, ఎన్ఎస్ ఆర్ఐటీ వంటి పెద్ద సంస్థలకు మేమే సోలార్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్నాం. పెద్ద సంస్థలకు, గృహ సముదాయాలకు సౌర విద్యుత్ సమకూర్చడమే లక్ష్యం.

వెంకటేష్ మజ్జి, రెడ్‌సోలార్ ఫౌండర్

లా వర్సిటీ వద్ద ఉద్రిక్తత

విద్యార్థులు, స్థానికుల మధ్య కొట్లాట

సబ్బవరం రూరల్: సబ్బవరం మండలం గొటివాడ సమీపంలోని దామోదారం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వద్ద బుధవారం రాత్రి ఉద్రికత్త చోటుచేసుకుంది. విద్యార్థులు, గొటివాడ యువకుల మధ్య కొట్లాట జరిగింది. స్థానికులు, సర్పంచ్ వడిశల రమేశ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సబ్బవరానికి చెందిన కర్రి శివ అనే యువకుడు గొటివాడ సమీపంలో జరుగుతున్న శుభకార్యానికి టాటా ఏస్ వాహనంలో బుధవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో షామియానా తీసుకెళ్లాడు. రోడ్డు పక్కన వాహనం నిలిపి తమ వారి కోసం నిరీక్షించాడు. అదే సమయంలో ఇద్దరు విద్యార్థులు బైక్‌పై వచ్చి టాటా ఏస్ వాహనాన్ని తాకుతూ వెళ్లి పడిపోయారు.

బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి శివకు సారీ చెప్పగా.. బైక్ నడుపుతున్న యువకుడు శివను తిడుతూ పిడిగుద్దులు కురిపించాడు. ఆ సమయంలో విద్యార్థులు మద్యం మత్తులో ఉన్నారని శివ తెలిపాడు.



వర్సిటీ గేటు వద్ద పోలీసులు

గొడవ జరుగుతున్న సమాచారం తెలుసుకున్న గొటివాడ ఎంపీటీసీ సభ్యుడు బొండా కల్యాణరాజ్ జోక్యం చేసుకోగా అతనిపై కూడా యువకులు దాడి చేశారు. అప్పటికే వర్సిటీలోని విద్యార్థుల కు సమాచారం అందించడంతో వారు కూడా వచ్చి శివను చితకబాది వర్సిటీలోకి పారిపోయారు. ఆ తర్వాత స్థానిక యువకులు పదిమంది వరకూ వర్సిటీ గేటు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో 50 మంది వరకు విద్యార్థులు గేటు వద్ద ఉండడంతో వారంతా స్థానిక యువకులను గేటు లోపలకి లాగి చితకబాది వర్సిటీలోకి పారిపోయారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో వచ్చి స్థానిక యువకులను చెదరగొట్టారు. ఈ విషయమై వీసీ కేశవరావును వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. కాగా.. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు గాయపడిన గ్రామస్థులు తెలిపారు.

19, 20 తేదీల్లో స్మార్ట్ సిటీ హ్యాకథాన్

విశాఖపట్నం : పాలనా సహకారం, మౌలిక వసతుల కల్పన, స్మార్ట్‌సిటీకి అనుకూలమైన వాతావరణం, మహిళా సాధికారత అంశాలపై ఈ నెల 19, 20 తేదీల్లో నగరంలో స్మార్ట్ సిటీ హ్యాకథాన్ జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం, యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ భాగస్వామ్యంతో, ఐబీఎం, వేవ్ ల్యాబ్స్ సహకారంతో గర్ల్స్ ఇన్ టెక్ ఫౌండేషన్ ఆంధ్రా యూనివర్సిటీలో రెండురోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తుందని గర్ల్స్ ఇన్‌టెక్ ప్రతినిధి శ్రీదివ్య ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 20 - 25 ఏళ్ల వయస్సున్న యువతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. ఇంజనీరింగ్, కంప్యూటర్ అప్లికేషన్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవారు మాత్రమే అర్హులు. స్మార్ట్ సిటీ, పబ్లిక్ పాలసీలపై చర్చతో పాటు యువత నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటారు. మరిన్ని వివరాలకు 99892 97208 నంబర్‌లో సంప్రదించాలన్నారు. రిజిష్టర్ కావాలనుకునే వారు www.shebuildstech.com వెబ్‌సైట్‌లో లాగిన్ కావచ్చు.

జీఎస్టీ అమలులో వ్యాపారులకు వేధింపులుండవు

రెండు రోజుల్లో తీరనున్న వే బిల్లుల సమస్య

పన్నుల విభాగం జాయింట్ కమిషనర్ నాగేంద్ర



మాట్లాడుతున్న కమిషనర్ నాగేంద్ర

విశాఖపట్నం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ అమలులో వ్యాపారులకు ఎటువంటి వేధింపులు ఉండవని రాష్ట్ర పన్నుల విభాగం జాయింట్ కమిషనర్ కె. నాగేంద్ర అన్నారు. జీఎస్టీపై ఆంధ్ర చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దసపల్లా హోటల్‌లో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వస్తుసేవల పన్ను అమలులోకి వచ్చి నెల రోజులు పూర్తయ్యిందని, ఈ సమయంలో వ్యాపారులకు చట్టంపై అవగాహన కోసం ప్రయత్నించామని అన్నారు. చట్టం అమలులో భాగంగా క్షేత్రస్థాయి నుంచి అన్ని వర్గాల నుంచి సమాచారం తెలుసుకుంటామన్నారు. దీని కోసం అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు తనిఖీలు చేస్తాయని అన్నారు. అంతే తప్ప వ్యాపారులపై వేధింపులు వుండవన్నారు. చట్టం సులువుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. గతంతో పోల్చితే ప్రస్తుతం ప్రతి బిల్లులో సీజీఎస్టీ, ఎజీఎస్టీ వేరుగా చూపాలని సూచించారు. వే బిల్లుల జనరేట్ విషయంలో ఇబ్బందులు తొలగనున్నాయని ఒకటి రెండు రోజుల్లో వ్యాపారులు బిల్లులు పొందవచ్చునని నాగేంద్ర వెల్లడించారు.

అనంతరం సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ మాధురి మాట్లాడుతూ జీఎస్టీకి సంబంధించి ఎటువంటి సందేహాలున్నా సంప్రదించవచ్చునని సూచించారు. చట్టం అమలుపై వ్యాపారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అవగాహనాసదస్సుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం రాఘవేంద్రరావు అధ్యక్షత వహించగా టాక్స్ ఆడిటర్ ప్రభాకరశాస్త్రి మాట్లాడారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై పెద్దఎత్తున ప్రచారం

జిల్లా క్షయ నివారణాధికారిణి వసుంధర

సిరిపురం : తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రచారం చేయాలని జిల్లా క్షయనివారణాధికారిణి ఎం.వసుంధర పిలుపునిచ్చారు. సిరిపురం వుడా భవన్ ఎదురుగా ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సాతి సంస్థ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు, పారా మెడికల్ సభ్యులతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్ వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే ప్రతీ ఒక్కరికి దీనిపై అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాల్లో ఈ టీకాలు వేస్తారని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవనరాణి, సాతి రాష్ట్ర డైరెక్టర్ ఆంథోనిరెడ్డి, ఎస్ఎంవో డాక్టర్ కిరణ్, యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జితేందర్, ఐఏపీ సెక్రటరీ రాంబాబు, సాతి కన్సల్టెంట్ కె.నర్సింహారావు, పీవో రామానాయుడు 66 ఆస్పత్రులకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ అధికారులతో భేటీ కానున్న ఏయూ వీసీ

విశాఖపట్నం : భారత వైమానిక దళ ఉన్నతాధికారులతో ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో భేటీ కానున్నారు. వైమానిక దళ అధికారులు, సిబ్బందికి పలు కోర్సులు నిర్వహిస్తున్న ఏయూ, మరిన్ని కోర్సులు అందించాలని నిర్ణయించింది. దీనిపై ఆయన ఎయిల్ చీఫ్ మార్షల్‌తో చర్చించనున్నారు. అనంతరం భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నారు. ఆయనను కలిసే అవకాశం లభిస్తే ఏయూ స్నాతకోత్సవానికి లేదా వచ్చే ఫిబ్రవరిలో ఏయూ జరిగే వరల్డ్ ఓషన్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతారు. ఈ నెల నాలుగో తేదీన ఏయూ పూర్వవిద్యార్థుల సంఘ ఢిల్లీ శాఖను ప్రారంభోత్సవం చేయనున్నారు.

మత్తులేని ఆదర్శ సమాజాన్ని నిర్మిద్దాం



మాట్లాడుతున్న డాక్టర్ సూర్యారావు

ఎంవీపీకాలనీ : మత్తులేని ఆదర్శ సమాజ నిర్మాణానికి యువత ముందుకు రావాలని డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అన్నారు. ఎంవీపీకాలనీలోని ఐఐఎం కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమం అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మాదక ద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల ఎదుగుదలలో వచ్చే మార్పులు, సమాజ స్థితిగతులపై, ఎవరితో స్నేహం చేస్తున్నారనే అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో ఐఐఏఎం డైరెక్టర్ విజయరుద్రరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

28న గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్

సాగర్‌నగర్: గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ - 2017ను ఆగస్టు 28వ తేదీన నిర్వహిస్తున్నామని అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే ఈ పరీక్షకు సంబంధించి ఆగస్టు 14 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలలో సైన్స్ సబ్జెక్టులతో 45 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు పరీక్షకు అర్హులు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ నర్సింగ్ బ్రిడ్జ్ కోర్సులో 45 శాతం మార్కులు సాధించిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వర్సిటీ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవలెను. ప్రవేశపరీక్షలో మొదటి పది స్థానాల్లో నిలిచిన వారికి ఉచిత విద్య అందిస్తారు. అలాగే 11 నుంచి 20 ర్యాంకు వారికి ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తారు.

డయల్ యువర్ ఏయూ రేపు

ఎంవీపీకాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతినెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం ఈనెల 4వ తేదీన జరుగుతుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జే ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి నేరుగా వర్సిటీ అధికారులతో మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

బస్సు ఆగితేనే ఉపాధి

ప్రయాణికులకు చిరుతిళ్ల విక్రయం
50 కుటుంబాలకు ఆసరా..

తగరపువవలస: స్థానిక బైపాస్ రోడ్డులో ఆగే బస్సుల మీదే చిరు వ్యాపారులు ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారు. దాదాపు 50 కుటుంబాలు దీని మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. చిరు వ్యాపారులు జాతీయ రహదారిపై వచ్చీపోయే బస్సులు ఆగిన సమయంలో జీడిపప్పు, చిప్స్, జంతుకులు, పల్లీలు, అరడి పండ్లు, జామకాయలు విక్రయిస్తుంటారు. బస్సు ఐదు నిమిషాలు మాత్రమే ఆగుతుంది. ఆ సమయంలోనే వారు బస్సు కిటికీల వద్దకు పరుగున చేరుకుని చిరుతిళ్లు విక్రయిస్తుంటారు. సరకు ఇచ్చిన తరువాత సొమ్ముల కోసం బస్సు కదులుతుంటే వేగంగా పరుగెత్తుతూ అందుకుంటారు.



బైపాస్‌రోడ్డులో బస్సు వద్ద చిరు వ్యాపారులు

ఇది ప్రమాదం కదా.. అని ఎవరైనా ప్రశ్నిస్తే... ఏం చేయమంటారు...కుటుంబాలను పోషించుకో వడానికి ఆ మాత్రం రిస్క్ తీసుకోకుంటే గడిచేదెలా అని జవాబిస్తారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ఎప్పుడు ఏ వాహనం వస్తుందో తెలియని పరిస్థితిలో తరచూ ప్రమాదాలకు గురవుతుంటారు. అమ్మకాలు చేసే సమయంలోనే చిరువ్యాపారులు ఇతర వాహనాలు ఢీ కొని మృతి చెందిన సందర్భాలు అనేకం జరిగాయి. ముద్రా పథకంలో రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

అమ్మకానికి సిద్ధంగా గణపతి ప్రతిమలు

పద్మనాభం: సర్వ విఘ్నాలకు అధిపతి అయిన గణేశుడి నవరాత్రి ఉత్సవాలు ఈనెలలోనే ప్రారంభం కానుండడంతో వీటికి అవసరమైన వినాయకుడి విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. పద్మనాభం జంక్షన్‌లో ఆరేళ్లుగా విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. పాండ్రంగి గ్రామానికి చెందిన పి.రమణ పద్మనాభంలోని గ్రామీణబ్యాంకు పక్కన ఈవిగ్రహాలను తయారు చేస్తున్నారు. గణేష్ నవరాత్రులు చేసేవారు గతంలో విజయనగరం తదితర ప్రాంతాలకు వెళ్లి విగ్రహాలను తీసుకు వచ్చేవారు. దీనికోసం ఎన్నో వ్యయప్రయాసలకు గురయ్యేవారు. ఇటువంటి తరుణంలో చుట్టుపక్కల గ్రామాల వారికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో రమణ నిపుణులైన కళాకారులతో స్థానికుల అభిరుచికి అనుగుణంగా వివిధ ఆకారాలలో రంగు రంగుల వినాయక ప్రతిమలను అందంగా తీర్చిదిద్ది అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. సుమారు నాలుగు, అయిదు అడుగుల పరిమాణంలో వివిధ రూపాలలో ఉన్న గణనాయకుడి ప్రతిమలు విక్రయానికి సిద్ధం చేశారు. ఇప్పటికే గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందడి ప్రారంభమైంది.



ఉత్సవాలకు సిద్ధమవుతున్న గణపతి ప్రతిమలు

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ పక్వాడా ప్రారంభం

భీమునిపట్నం: స్వచ్ఛభారత్ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయతమైన భాగస్వాములు కావాలని భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గ్లోరిదయాకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం ఆ కళాశాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం 15 రోజుల పాటు జరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి.హరిప్రసాదరావు, కె.వాసుదేవరావు స్వచ్ఛభారత్ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషిచేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వై.కుసుమబచ్చన్, ఎన్‌సీసీ ఆఫీసరు సీహెచ్ నాయుడు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోండి

భీమునిపట్నం: చంద్ర న్న బీమాను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులు బాధ్యత వహించాలని భీమిలి మండల పరిషత్ అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి కోరారు. బుధవారం మండల మహిళా సమాఖ్య భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలను కష్టాల్లో ఆదుకోడానికి ఈ బీమాను అమలుచేశారన్నారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేలా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా, వివిధ సంఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు చెందిన ఐదుగురికి రూ.10.90 లక్షలు నష్టపరిహారం బ్యాంకు చెక్‌లను ఎంపీపీ కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.అప్పారావు అందించారు. అలాగే, ఇరువురు రైతులకు పశుగ్రాసపెంపకానికి ఏడు ఎకరాలకు రూ.1.32లక్షలు లీజు సొమ్ముగా అందించారు. కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్ట్ డీపీఎం వెంకటరమణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హరిప్రసాదరావు, మండల వెలుగు ఏపీఎం గొర్లె నాగభూషణం, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు సత్యవతి, కొండమ్మ, సభ్యులు పాల్గొన్నారు.



బ్యాంకు చెక్‌లను బాధిత కుటుంబాలకు అందిస్తున్న ఎంపీపీ యరబాల కృష్ణవేణి

జంగిల్ క్లియరెన్స్ చేపట్టరూ..



తారకరామానగర్‌లో రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కొన్నిచోట్ల రోడ్లపైకి చెట్లకొమ్మలు చొచ్చుకురావడంతో ఎదురుగా వచ్చే వాహనం కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో పాములు, విషపురుగులు రోడ్డుపైకి వచ్చేస్తున్నాయని పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5వ వార్డు పరిధిలోని బింద్రానగర్, తారకరామానగర్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి ఇబ్బందులు ఎక్కువుగా ఉన్నాయి. గతంలో జీవీఎంసీ మినీ యత్రాలుతో పిచ్చిమొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టేది. రెండేళ్లుగా ఈ పనులకు మంగళం పాడడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా కాలనీల వాసులు తెలిపారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పీవీజీ రాజు విగ్రహం ఏర్పాటు చేయాలి

సింహాచలం: ఉత్తరాంధ్ర జిల్లాలోని 104 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా వ్యవహరించి దేవాలయాల మనుగడకు వేలాది ఎకారాల భూములను దారాధత్తం చేసిన దివంగత పీవీజీ రాజు విగ్రహాన్ని సింహగిరిపై ఏర్పాటు చేయాలని అప్పన్న ఆలయ విశ్రాంత పర్యవేక్షణాధికారి పాశర్ల సూర్యనారాయణ ఓ ప్రకటనలో కోరారు.

వైసీపీ ప్రధాన కార్యదర్శుల నియామకం

కొమ్మాది: వైసీపీ నాలుగో వార్డుకు చెందిన నలుగురు ప్రధాన కార్యదర్శులను ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు గాదె రోసిరెడ్డి ప్రకటించారు. గుంటబోయిన శ్రీనివాస్ (కొమ్మాది), పోతిన సూరిబాబు (పీఎంపాలెం), గుమ్మడి మధు (సాయిరాం కాలనీ) బోయి సూర్రెడ్డి(బోరవాని పాలెం)ను ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. పార్టీ ప్రారంభం నుంచి వీరు సేవలను అందస్తున్నారని, వారి సేవలకు గుర్తింపుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

'మద్యం దుకాణం తొలగించాలి'

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి గ్రామంలో బడి, గుడికి సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండు చేస్తూ పోరాటం చేస్తున్న మహిళలకు ఆంధ్ర చైతన్య పార్టీ సంఘీభావం ప్రకటించింది. ఈమేరకు దుకాణం వద్ద్కఉ బుధవారం వచ్చిన ఆపార్టీ నాయకులు షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆపార్టీ అధికార ప్రతినిధి కె.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కె.సునీత, విజయ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యానికి ప్రత్యేక ప్రణాళిక

తగరపువవలస: తగరపువలసలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేశామని జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ అధికారులు తెలిపారు.రోడ్డుపై చెత్తాచెదారాలు వేసేవారి నుంచి జరిమానా వసూలు చేసే కార్యక్రమాన్ని తగరపువలసలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఇక్కడున్న 680 దుకాణాలకు ఒక ప్రత్యేక చెత్త వాహనాన్ని కేటాయించామని చెప్పారు. పారిశుధ్య పనులు చేపట్టడానికి 40మంది శాశ్వత పారిశుధ్యపనివారు, 100 మంది ఔటుసోర్సింగ్ పనివారు ఉన్నారని తెలిపారు.

దీర్ఘ రోగికి ఆర్థిక సాయం

తగరపువలస: గ్రామానికి చెందిన మాదాబత్తుల శివరాం చాలా సంవత్సరాలుగా దీర్ఘవ్యాధితో బాధపడుతున్నందున అతడి వైద్య ఖర్చుల నిమిత్తం పద్మశాలి సేవా సంఘం సభ్యులు బుధవారం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్, గౌరవాధ్యక్షుడు ఎం.గురునాథరావు, కార్యదర్శి కోసూరి మురళి తదితరులు పాల్గొన్నారు

వైన్ షాపులు సీజ్

షీలానగర్: ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం తగరపువలసలోని ఎస్ఆర్ వైన్స్, మధురవాడలోని అశోకా వైన్స్ దుకాణాలపై దాడి చేశారు. సమీపంలోని బెల్ట్ షాపులకు ఈ షాపుల నుంచి మద్యం సరఫరా అవుతుందన్న సమాచారం మేరకు దాడి చేసి వైన్ షాపులను సీజ్ చేశారు.

రాయితీపై జింకు సల్ఫేట్

భీమునిపట్నం(రూరల్): భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పరిధిలోని రైతులకు శతశాతం రాయితీపై జింకు సల్ఫేట్ పంపిణీకి చర్యలు చేపడుతున్నట్టు వ్యవసాయశాఖ ఏడీ సి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

భీమిలి మండలం దాకమర్రి గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ జింకు సల్ఫేట్ కావల్సిన రైతులు ఆధార్‌కార్డు, భూసార పరీక్షాకేంద్ర కార్డులను తీసుకుని వ్యవసాయశాఖ అధికారులను సంప్రతించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సి.సంధ్యారత్నప్రభ, సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, వ్యవసాయవిస్తరణాధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: గౌతమ్ నంద

అప్పన్న ఆలయ ఎస్డీసీగా జయరాం



సింహాచలం: వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం భూపరిరక్షణ విభాగం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా హెచ్‌వీ జయరామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం తొలుత సింహాద్రి అప్పన్నను దర్శించుకుని పూజలు చేసి, కొండదిగువ ఈవో కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆయన ప్రస్తుతం జిల్లా అటవీశాఖ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.

'ఆంగ్లభాష నైపుణ్యం పెంపొందించుకోవాలి'

ఆనందపురం: ఆంగ్లభాషలో ప్రతి ఒక్కరూ నైపుణ్యం పెంపొందించుకోవాలని రవీంద్రభారతి ఇంగ్లిషు మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న రవీంద్రభారతి స్కూల్‌లో ఇంగ్లిషు భాషా పరిజ్ఞానం పెంపొందించేందుకు ఇంగ్లిషు క్లబ్ నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లలందరికీ వక్తృత్వ పోటీలు నిర్వహించి అందరితో అనర్గలంగా ఆంగ్లంలో మాట్లాడే పిల్లలను విజేతలుగా ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ డీన్ వసంత, ఏజీఎం రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి కృషి



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిస్తున్న మురళీకృష్ణ

మధురవాడ : భారత కంప్యూటర్స్ టెక్నాలజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల సంక్షేమానికి కృషిచేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు మళ్ల మురళీకృష్ణ పేర్కొన్నారు. జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ వాంబేకాలనీ సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యలో ప్రతిభ చూపిన 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మళ్ల సంధ్యారాణి, డి.చంద్రశేఖరరెడ్డి, వై.అరుణ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం పాఠశాలకు అదనపు ప్రధానోపాధ్యాయిని

మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు అదనపు ప్రధానోపాధ్యాయినిగా ఎ.జయప్రద నియమితులయ్యారు. ఈమె పద్మనాభం మండలం ఆర్.వెంకటాపురం జడ్పీ పాఠశాల నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

తల్లిపాల ప్రాముఖ్యంపై అవగాహన

భీమునిపట్నం: ముర్రుపాలతో బిడ్డకు ఎంతో మేలు జరుగుతుందని భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ ఆర్.నాగేశ్వరి అన్నారు. బుధవారం స్థానిక మహాత్మాగాంధీ జీవీఎంసీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ ఇంగ్లిష్ మీడియం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగేశ్వరి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలన్నారు. ఈ పాలలో రోగ నిరోధకశక్తి అత్యధికంగా వుండడంతో బాటు పోషక విలువలు వుంటాయన్నారు. బిడ్డ వ్యాధుల బారిన పడకుండా ఎంతగానో ఉపయోగపడతాయని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఎగువపేట-1, ఎగువపేట-2, బోయవీధి-మంగళవీధి టీచర్లు కె.సుస్మిత, బి.శాంతకుమారి, కె.కామేశ్వరి, పిల్లల తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

విస్తరణకు నోచుకోని రోడ్లు

వాహనచోదకుల ఇక్కట్లు

ఎండాడ: జాతీయ రహదారి నుంచి బీచ్ రోడ్డుకు కనెక్టివిటీ పెంచుతాం.. నగరంలో వచ్చే వాహనాల ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తామంటూ అధికారులు చెబుతున్న మాటలు ఆచరణలోకి రావడం లేదు. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండడంతో జాతీయ రహదారిపై ప్రమాదాలు అధికమవుతున్నాయి. దానికనుగుణంగా బీచ్ రోడ్డుకు అవకాశం వున్న చోట కనెక్టివిటీ పెంచాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పలుమార్లు అధికారులకు సూచించినా ఆచరణ సాధ్యం కావడం లేదు.

ఎండాడ జాతీయ రహదారి నుంచి పెట్రోల్ బంకు పక్కన వున్న మార్గంలో వివేకానందనగర్, దసపల్లా లేఅవుట్‌ను కలుపుకుంటూ సాగర్‌నగర్ మీదుగా బీచ్‌రోడ్డుకు కనెక్టివిటీ రోడ్డు ఉంది. ప్రస్తుతం ఈ రహదారి సుమారు 20 అడుగుల రోడ్డుగా ఉంది. విశాఖనగరాభివృద్ధి సంస్థ (వుడా) మాస్టర్ ప్లాన్ ప్రకారం 40 అడుగుల రోడ్డుగా విస్తరించాల్సి వుంది. వివేకానందనగర్ నుంచి తాటిచెట్లపాలెంకు వచ్చే అరకిలోమీటర్ వ్యవధిలో ఆరు ప్రమాకర మలుపులు ఉండడంతో ఈ మార్గం నుంచి వచ్చే వారు నానా అవస్థలు పడుతున్నారు. 30 ఏళ్ల కిందట 15 అడుగుల మట్టి రోడ్డు వేశారని, 2000 సంవత్సరంలో దీనిని తారు రోడ్డుగా మలిచారని స్థానికులు చెప్పారు. అప్పటి నుంచి రోడ్డుకు మరమ్మతులు చేయడం తప్ప విస్తరణకు నోచుకోవడం లేదని తెలిపారు. ఎండాడ పరిసరాలు బాగా అభివృద్ధి జరగడంతో జనసాంద్రత బాగా పెరిగింది. ఈ మార్గంలో రోజుకు సుమారు నాలుగు వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అదేవిధంగా జాతీయ రహదారి నుంచి బీచ్ రోడ్డుకు వెళ్లేవారు అధికంగా ఈ మార్గానే వినియోగిస్తున్నారు. బీచ్‌రోడ్డు నుంచి జాతీయ రహదారికి పోవాలన్నా ఈ మార్గానే అధికంగా వినియోగిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో నగరానికి చేరుకోవాలంటే ట్రాఫిక్ ఇబ్బందులు దృష్ట్యా ఈ మార్గానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో పాటు అపార్టుమెంట్లకు వచ్చే వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో ఇరుకు మలుపులు ప్రమాదకరంగా మారాయి. జనసాంద్రతకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలంటే చిన్న రోడ్డు కావడంతో వీలుపడడం లేదు.



మలుపు వద్ద వాహనాలు

సమస్యల మార్గం ..

ప్రమాదకర మలుపులు వున్న ప్రాంతం కావడంతో మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. అసలే ఇరుకు రోడ్డు ఆ పై ముళ్ల పొదలు పెరగడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనబడే పరిస్థితి లేదు. భారీ వాహనాలు వంటివి వస్తే ద్విచక్ర వాహనాల వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. సుభాష్‌నగర్ మలుపు దగ్గర రక్షణ గోడ శిథిలం కావడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో పాటు రహదారికి ఆనుకుని డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చేస్తోంది. వర్షపు నీరు రోడ్లపైకి వచ్చేస్తుడటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

కొమ్మాది: జీవీఎంసీ 4వవార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి గంటాశ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపనలు చేశారు. పీఎంపాలెంలో రూ.49 లక్షల నిధులతో బాబా కాలేజీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం సాయిరాం కాలనీలో రూ.80లక్షలతో నిర్మించే రోడ్డు కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. అలాగే బోరవానిపాలెంలో రూ.56 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, జోనల్ కమిషనర్ సత్యవేణి, టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్,పార్టీ నాలుగో వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు, బోయిశ్రీను, నాలుగో వార్డు టీడీపీ మహిళా అధ్యక్షురాలు బోయ రమాదేవి, టీడీపీ సీనియర్ నాయకుడు గొల్లంగి ఆనందబాబు, షేక్‌జహనార, 5వవార్డు నాయకులు పిళ్లావెంకటరావు,మొల్లి లక్ష్మణరావు, పోతినవెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం వద్ద మంత్రి గంటా

వినాయక ఉత్సవాల నిర్వహణకు పందిరి రాట

ఆనందపురం: మండలంలోని వేములవలస గ్రామంలో భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలకు బుధవారం పందిరి రాట వేశారు. పురోహితుడు రాంబాబు శర్మ పూజా తంతు నిర్వహించగా కోరాడ నాగభూణరావు, స్థానికులు దొంతల రమేష్, కోరాడ సూర్యారావు, పతివాడ అప్పలరాజు తదితరులు ప్రత్యేక పూజలు చేసి ముహూర్తపు రాటను వేశారు. కార్యక్రమంలో బోద అప్పలరాజు, బోద రాజు, షిణగం సత్యనారాయణ పాల్గొన్నారు.



పందిరి రాట వేస్తున్న దృశ్యం

వుడా మాస్టర్ ప్లాన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

భీమునిపట్నం: రాష్ట్రంలో మెట్రోపాలిటెన్ సిటీగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖను దృష్టిలో పెట్టుకుని వుడా మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లను తయారుచేసే ప్రక్రియలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోంది. దీనిలో భాగంగా 4 జిల్లాలలో విస్తరించిన వుడా పరిధిలో ఎంపిక చేసుకున్న 50 మండలాల్లో ఈ సేకరణ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భీమిలి మండలం కాపులుప్పాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు.

ప్రిపరేషన్ ఆఫ్ మాస్టర్ ప్లాన్ అండ్ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ వీఎంఆర్‌డీఏ-2036 పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపులుప్పాడ ఉపసర్పంచ్ బోర బంగారురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వుడా తరఫున డిప్యూటీ సిటీ ప్లానింగ్ అసోషియేట్స్ రాజ్యలక్ష్మి, పృథ్వీ, స్మృతి, మండల ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి కరుణాకరరావు పాల్గొన్నారు.

నేడు మన గ్రామం, మన విశాఖ

భీమునిపట్నం: మండలంలోని రేఖవానిపాలెం గ్రామంలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం నిర్వహించనున్నామని భీమిలి ఎంపీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు ఈ కార్యక్రమం ఆ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. మండల స్థాయి అధికారులందరూ పాల్గొనాలని కోరారు.

పశువుల మేత కోసమే పశుగ్రాస క్షేత్రాలు

పద్మనాభం: గ్రామాలలోని పశువులకు మేతను అందించడానికే పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ జిల్లా ఉపసంచాలకుడు డాక్టర్ పి.శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన పశుగ్రాస క్షేత్రాల రైతులకు అందించిన కౌలు నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ క్షేత్రాల ద్వారా పశుగ్రాసం కొరతను తీర్చడంతో పాటు పలువురు రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఈపథకం ద్వారా రైతుకు రూ.20వేలు కౌలు శిస్తు చెల్లించడంతో పాటు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా క్షేత్రాల నిర్వహణకు రూ.35వేలు చెల్లిస్తామన్నారు. రానున్న రెండేళ్లలో 80వేల కిలోల గడ్డి ఉత్పత్తి అవుతుందన్నారు. దీనిని కిలో రూపాయికి విక్రయించి వాటి లాభాలను కూడా రైతులు పొందవచ్చన్నారు. ఈసందర్భంగా 34మంది రైతులకు మొదటి విడతగా రూ.10వేల కౌలు శిస్తును చెల్లించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో సీహెచ్ నిర్మలాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, పశువైద్యశాఖ ఏడీ ఆర్.నీలయ్య, వెలుగు ఏపీఎం సాయిరమేష్, పశువైద్యాధికారులు భానుపూర్ణిమ, సురేష్, దినేష్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని ఎండాడ చెరువు అభివృద్ధి పనులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ బుధవారం పరిశీలించారు. పనుల తీరును వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకున్నారు. చెరువు అభివృద్ధి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ఆరా తీశారు.

పనుల్లో నాణ్యత పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట వర్క్స్ ఏఈ భరణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిట్ అదుపులో మాజీ కార్పొరేటర్?

ఇంట్లో తనిఖీలు...పత్రాలు స్వాధీనం

పీఎం పాలెం/కొమ్మాది: భూ ఆక్రమణదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి సిట్ అధికారులు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు తొలగించారనే అభియోగంపై వారం క్రితం నాల్గవ వార్డు టీడీపీ అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావును పీఎంపాలెం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఇప్పుడు ఇదే వార్డుకు చెందిన మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు ఇంటిపై బుధవారం ఉదయం సిట్ అధికారులు ఆకస్మికంగా దాడి చేశారు. ఇంట్లో కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ తతంగం జరుగుతున్నంతసేపు ఎవరినీ లోపలకు అనుమతించలేదు. కనీసం మీడియాతో మాట్లాడడానికి కూడా సిట్ అధికారులు ఇష్టపడలేదు.

గ్రామ కరణాల ఇంటిపై కూడా...

ఇదిలావుండగా కొమ్మాది, పరదేశిపాలెం గ్రామాలకు చెందిన గ్రామ కరణాల ఇంటిపై కూడా సిట్ అధికారులు దాడి చేసినట్టు తెలిసింది. గ్రామాలకు కరణాలు ఇప్పుడు లేకపోయినా ఆయా గ్రామాలకు చెందిన అడంగల్, ఫసలీ, 1బి రిజిస్ట్రీ తదితర రెవెన్యూ దస్త్రాలు వారి ఇళ్లలో వున్నాయని వాటిని భూకబ్జాదారులకు గ్రామ కరణాల వారసులు అందజేస్తున్నారనే ఆరోపణలు రావడంతో సిట్ అధికారులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

ఈ మూడు దాడులు ఏక కాలంలోనే జరిగాయి. దర్యాప్తు వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

రెవెన్యూ మాజీ ఉద్యోగుల ఇళ్లలో సోదాలు

- ఎఫ్ఎంబీలు, అడంగల్ రెవెన్యూ రికార్డుల స్వాధీనం
- పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న అధికారులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖ భూకుంభకోణంలో సిట్ విచారణలో స్పీడ్ పెంచింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్.. ఫిర్యాదులపై లోతుగా అధ్యయనం చేస్తూ భూ కుంభకోణం, రెవెన్యూ రికార్డుల తారుమారు అక్రమాలకు మూలాలపై దృష్టి నిలిపారు. ముఖ్యంగా రెవెన్యూ సిబ్బంది ప్రమేయంపై సిట్ విచారణలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. భూ కుంభకోణంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధాలున్నవారిపై ఆరా తీస్తోంది. ఇప్పటికే సస్పెన్షన్‌లో వున్న ఇద్దరు తహసీల్దార్లను విచారణ జరిపి కేసులు నమోదు చేయించిన సిట్.. రికార్డుల గల్లంతుపై ఆరా తీస్తోంది. గ్రామీణ మండల తహసీల్దారుగా పనిచేసిన మజ్జి శంకర్రావు, భీమిలి తహసీల్దారుగా పనిచేసిన బీటీవీ రామారావును ఇటీవలే విచారించిన సిట్.. రెవెన్యూ అక్రమ వ్యవహారాల్లో తమకు సహకరించినవారి పూర్తి వివరాలు రాబట్టినట్టు తెలిసింది. రెవెన్యూ రికార్డుల తారుమారు, తహసీల్దారు కార్యాలయాల్లో రికార్డుల గల్లంతులో భాగస్వామ్యం ఉన్న వ్యక్తుల జాబితా సిట్ సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇందులో భాగంగా బుధవారం విశాఖ గ్రామీణ మండలం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, గాజువాక మండలాల తహసీల్దారు కార్యాలయాల పరిధిలోని గతంలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఇళ్లల్లో ఆకస్మిక సోదాలు నిర్వహించినట్టు తెలిసింది.

కొమ్మాదిలో మాజీ రెవెన్యూ ఉద్యోగి ఇంట్లో రెవెన్యూ కార్యాలయంలో ఉండాల్సిన ఎఫ్ఎమ్‌బీ, అడంగల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. మారికవలసలో ఓ ప్రైవేటు వ్యక్తి ఇంట్లో సోదా చేసి పలు రెవెన్యూ రికార్డులతోపాటు రెవెన్యూ గ్రామ పటాలు స్వాధీనం చేసుకున్నట్టు భోగట్టా. పక్కా సమాచారంతోనే అధికారులు ఈ తనిఖీలు నిర్వహించారు.

డీఎస్పీలు, స్థానిక సీఐలు, రెవెన్యూ సిబ్బందితో కలిసి మొత్తం ఆరు బృందాలుగా అధికారులు విడిపోయి బుధవారం ఉదయం ఆరు గంటల నుంచే కొమ్మాది, మారికవలసల్లో పలువురి ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఇళ్లల్లో స్వాధీనం చేసుకున్న రికార్డులకు సిట్ అధికారులు రశీదులు కూడా ఇచ్చినట్టు తెలిసింది. గతంలో రెవెన్యూ శాఖలో మున్సబ్‌లు, కర్ణికం బాధ్యతలు నిర్వహించి మృతిచెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల ఇళ్లల్లో అధికారులు తనిఖీలు నిర్వహించడంతోపాటు మరికొందరు రిటైర్డ్, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల ఇళ్లల్లో సిట్ తనిఖీలు నిర్వహించే అవకాశం ఉండడంతో రెవెన్యూ ఉద్యోగ వర్గాల్లో కలవరం మొదలైంది.

బస్సుల నిర్వహణకు అధిక ప్రాధాన్యం

ఆర్టీసీ విజయనగరం జోన్ ఈడీ రామకృష్ణ

విశాఖపట్నం: ఆర్టీసీ బస్సుల నిర్వాహణకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎ.రామకృష్ణ ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రయాణికులు శుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నారని, అందుకు తగ్గట్టుగానే బస్సులు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. గాజువాక డిపోలో ఏర్పాటు చేసిన బస్సుల వాషింగ్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల నిర్వాహణ బాగుండదు అనే విషయం ప్రయాణికుల మదిలో ఉన్నదని, దాన్ని తుడిచిపెట్టే విధంగా ప్రతి ఆర్టీసీ బస్సు పరిశుభ్రంగా తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రతకు భరోసా



బస్సుల వాషింగ్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ

ఇస్తున్న ఆర్టీసీ పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యమివ్వాలన్నారు. అద్దె బస్సులు కూడా శుభ్రంగా ఉండే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి. సుధేశ్‌కుమార్, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సుధాబిందు, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్లు సీహెచ్ అప్పలనారాయణ, ఎ.అప్పలరాజు, గాజువాక డిపో మేనేజర్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనీస చార్జీల తగ్గింపుతో

ఆర్టీసీకి పెరిగిన ఆదాయం

ద్వారకాబస్‌స్టేషన్: ఆర్టీసీ కనీస చార్జీ తగ్గింపు ప్రయాణికులను ప్రభావితం చేసింది. రెండు కిలోమీటర్ల వరకు వరకూ రాకపోకలు సాగించే వారంతా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించారని ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. రూ.ఐదుకే ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించేందుకు అవకాశం రావడంతో ప్రయాణికులు దీన్ని కూడా వినియోగించుకున్నారు. అగనంపూడి నుంచి మధురవాడ వరకూ జాతీయ రహదారిలో తిరిగే మెట్రో, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఒక్క స్టాపు ప్రయాణికులు గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంటున్నారని ఆర్టీసీ అధికారులు లెక్కలు కట్టారు. సిటీ పరిధిలో కూడా కనీస చార్జీ ప్రభావం కనిపించింది. నగరంలో సోమవారం సగటు ఆక్యుపెన్సీ రేషియో 64శాతం ఉండగా మంగళవారం అంటే కనీస చార్జీ ఐదు రూపాయలకు తగ్గించిన మొదటి రోజున 65.5 శాతంగా నమోదయ్యింది. క్రమేపీ ఇది పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రోజువారీ ఆదాయం కూడా అదే స్థాయిలో పెరిగింది. సోమవారం విశాఖ రీజియన్‌కు రూ.89 లక్షలు ఆదాయం రాగా మంగళవారం రూ.92.4 లక్షల ఆదాయం వచ్చింది.

క్రిమినల్ కోణం ఉంటే.. కేసులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శకంగా జరుగుతోందన్నారు. బుధవారం ఆయన ఏలేరు అతిథిగృహంలో 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో సిట్ విచారణ జరుగుతున్న తీరును వెల్లడించారు.

చిన్న విషయాన్ని పరిగణనలోకి....

సిట్‌కు 2,085 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులో ప్రతి చిన్న అంశంపై క్షేత్రస్థాయిలో, ఫిర్యాదుదారులతో పూర్తిస్థాయి విచారణ జరిపిన తరువాతే కేసుల నమోదుకు, షోకాజ్ నోటీసుల జారీ వంటి చర్యలకు సూచిస్తున్నాం. ఇప్పటివరకు 350 ఫిర్యాదులను సిట్ పరిశీలించింది. వీటిలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, భూ ఆక్రమణలపై ఎక్కువగా వున్నాయి. ముందుగా వాటినే విచారణలోకి తీసుకున్నాం.

80 ఫిర్యాదులపై విచారణ పూర్తి...

ఇప్పటివరకు 80 వరకు ఫిర్యాదులపై విచారణ పూర్తిచేశాం. ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి 54 మందిపై కేసులు నమోదు చేయాలని సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులకు ఆదేశించాం. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు పంపాం. రెవెన్యూ రికార్డుల మార్పుచేర్పులపై క్రిమినల్ కోణం వున్నందున ఇద్దరు రెవెన్యూ అధికారులను అరెస్టు చేశాం.

రెవెన్యూ శాఖలో మరో 13 మంది

వివిధ హోదాల్లో వున్న మరో 13 మంది రెవెన్యూ సిబ్బంది చర్యల్లో క్రిమినల్ కోణం వున్నట్టు విచారణలో తేలింది. ఇందులో ముగ్గురు రిటైర్ట్ రెవెన్యూ ఉద్యోగులు వున్నారు. అందరికీ కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసులు జారీచేశాం. రిటైర్ అయిన నాలుగేళ్ల తరువాత రిటైర్డ్ ఉద్యోగుల విషయంలో విచారణ చేపట్టాలన్నా, చర్యలు చేపట్టాలన్నా కొన్ని నిబంధనలు, పరిధులు వున్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ సూచనల మేరకు విచారించేందుకు సిద్ధంగా ఉన్నాం.

ఎన్‌వోసీల జారీ వెనుక పాత్రధారులపై...

మాజీ సైనికుల పేరుతో ఎన్‌వోసీలు జారీచేయడంపైనా దృష్టిపెట్టాం. 69 ఎన్‌వోసీల జారీ వెనుక వాస్తవిక పరిస్థితులపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోంది. ప్రస్తుతానికి ఐదు ఎన్‌వోసీల విషయంలో క్రిమినల్ కోణం వున్నట్టు గుర్తించాం. దీని వెనుక పాత్రధారులు ఎవరనేది తేలాల్సి వుంది. ఆయా వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నాం. ఎన్ఓసీలు జారీ వెనుక వున్న వ్యక్తులు, అధికారులను విచారించి వివరాలు సేకరించాక ఆయా ఎన్‌వోసీల జారీలో ప్రమేయమున్న అందరిపై క్రిమినల్ కేసులకు ఆదేశిస్తాం.

సిట్ ఎవరిపై కేసులు పెట్టదు..

సిట్ ప్రభుత్వం నియమించిన విచారణ బృందం. అంశాల వారీగా ప్రతి ఫిర్యాదుపై విచారణ మాత్రమే చేపడుతుంది. ఇందులో నాతోపాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఒక ఐఏఎస్ అధికారి, రెవెన్యూ, పోలీసు, ల్యాండ్స్, సర్వే శాఖల అధికారులు పనిచేస్తున్నారు. ఎవరిపైనా సిట్ కేసులు పెట్టదు. అభియోగాలపై ఆ పరిధిలోని పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నారు. ఫిర్యాదుల పరిశీలన సందర్భంలో అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తి క్రిమినల్ చర్యలకు పాల్పడినట్టు రుజువైతేనే కేసులు, అరెస్టులు వుంటాయి.

ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు ప్రాధాన్యం

జిల్లా మంత్రి ఒకరు, బీజేపీ ఎమ్మెల్యే ఒకరు సిట్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతోపాటు వైకాపా నాయకుడు, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, తదితర పార్టీల నాయకులు అనేక అంశాలపై ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదులకు సిట్ అధిక ప్రాధాన్యం ఇస్తుంది. అంశాలవారీగా విచారణ బాధ్యత బృందాలకు అప్పగించాం. అన్ని ఫిర్యాదులపై విచారణ జరుగుతుంది. మాన్సాస్, దేవాదాయ, వక్ఫ్ భూములు, రైల్యే, మెడ్‌టెక్ పార్కు, ముదపాక భూములపై విచారణ జరుగుతోంది. ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. కొన్ని కోర్టు కేసులతో ముడిపడి వున్నాయి. వాటి విషయంలో న్యాయ సలహాలు, సూచనలు తీసుకొని విచారణ సాగించాల్సి వుంటుంది.

ఆఖరి రోజు వరకు ప్రయత్నిస్తాం...

సిట్‌కు రెండు నెలల్లో సుమారు రెండు వేలకుపైగా ఫిర్యాదులను విచారించే బాధ్యత ప్రభుత్వం అప్పగించింది. తక్కువ కాలంలో ఇది చాలా పెద్దపని. విచారణ జరుపుతున్న అంశం ప్రధానంగా రెవెన్యూ శాఖతో ముడిపడి వున్నదే. పోలీసు, రెవెన్యూ, సర్వే శాఖల సహకారంతో మొత్తం ఆరు బృందాలు సిట్ పరిధిలో పనిచేస్తున్నాయి. అంశాలవారీగా ఆయా బృందాలకు కొన్ని ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ బాధ్యతలు అప్పగించాం. ఇప్పటికే ఒక నెల రోజుల సమయం పూర్తయింది. 80 ఫిర్యాదులపై విచారణ ఒక కొలిక్కి వచ్చినా..ఇంకా చాలా చేయాల్సి వుంది. ఆదివారం కూడా సెలవు తీసుకోకుండా విచారణ కొనసాగిస్తున్నాం. మరో మూడు బృందాలు అవసరమని ప్రభుత్వానికి రాశాం. మాకిచ్చిన గడువులో ఆఖరిరోజు వరకు సాధ్యమైనంత వరకు విచారణ పూర్తిచేయాలని ప్రయత్నిస్తాం.

రికార్డుల గల్లంతుపై ప్రత్యేక దృష్టి

అసలు ఎన్ని రికార్డులు కనిపించడం లేదనే దానిపై ఎవరికీ స్పష్టత లేదు. రెవెన్యూ శాఖలో 1600 ఎఫ్ఎంబీలు కనిపించడం లేదని ఫిర్యాదులు అందాయి. ఈ విషయాన్ని ఆ శాఖ అధికారులు వేర్వేరు కారణాలు చూపుతూ వివరణ ఇస్తున్నారు. కలెక్టరేట్, సీసీఎల్ఏ, ల్యాండ్స్ అండ్ సర్వే విభాగాల్లో పాత రికార్డులను పరిశీలిస్తున్నాం. ఆయా శాఖల వద్ద అందుబాటులో వున్న రికార్డుల వివరాలు రాబడుతున్నాం.

రాజకీయ నాయకుల ఒత్తిడి లేదు

సిట్‌పై రాజకీయ నాయకుల ఒత్తిడి లేదు. విచారణ అంతా స్వతంత్రంగా, పారదర్శకంగా సాగుతోంది. ఎవరిపై అనవసరంగా కేసులు పెట్టాల్సిన అవసరం వుండదు. పోలీసు, రెవెన్యూ, సర్వే శాఖలు సిట్‌తో కలిసి పనిచేస్తున్నాయి. అంతేకానీ సిట్ కంట్రోల్‌లో ఏ శాఖ పనిచేయడం లేదని గుర్తించాలి. ఫిర్యాదులపై అంశాలవారీగా విచారణ జరిపి సంబంధిత శాఖలు చర్యలకు ఉపక్రమిస్తాయి. రెవెన్యూ శాఖ నివేదిక ఆధారంగానే ఒక ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ కొనసాగుతోంది.


దేవమాత తేరు ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా దేవమాత తేరు ఊరేగింపు

జ్ఞానాపురం: ఈనెల15న జరగనున్న మోక్షారోపణ ఉత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జ్ఞానాపురం నికోలస్, దయాస్, రాస వీధుల్లో దేవమాత తేరును ఊరేగించారు. దేవమాతను స్మరిస్తూ నినాదాలు చేసారు. భక్తి గీతాలు ఆలపించారు. తొలుత చర్చిలో జపమాల నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు నిర్ణయంపై ధర్నా

ఆశీల్‌మెట్ట: మున్సిపల్ పట్టణాల్లో అంగన్‌వాడీ సెంటర్ల ను కుదించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకో వాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి కె.వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి 400 నుంచి 800 మంది జనాభా ఉన్న ప్రాంతాల్లో ప్రధాన అంగన్‌వాడీ సెంటర్, 150 నుంచి 400 జనాభా పరిధిలో మినీ అంగన్ వాడీ సెంటర్లను ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ పట్టణా ల్లో 2100 సెంటర్లను కుదించడం వల్ల గర్భిణులు, బాలిం తలు చిన్నపిల్లలకు సేవలు దూరమవుతాయన్నారు. కార్యక్ర



మంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుమారి, తులసి, జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ, సూర్యకుమారి, శోభ, సుజాత, దేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆడి కొత్త కారు విడుదల


మార్కెట్‌లో విడుదలైన ఆడి కొత్త కారు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం మార్కెట్‌లోకి ఆడి కొత్త మోడల్ ఎ4 35 కారును విడుదల చేస్తున్నట్టు ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ తెలిపారు. ఆడి షోరూమ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోటి రూపాయల విలువైన కార్లలో కల్పిస్తున్న సౌకర్యా లను తాము రూ.38లక్షల(పెట్రోల్ వెర్షన్) కారులో అందిస్తున్నామన్నారు. గుగూల్‌తో చేసుకున్న ఒప్పందం వల్ల ప్రత్యేకమైన నేవిగేషన్ సిస్టమ్‌తో కారు నడుస్తుందని, 200 మీటర్ల దూరాన వున్న మలుపులు, వంతెనలు, ప్రమాద స్థలాల గురించి ముందే హెచ్చరిస్తుందన్నారు. 3 జోన్ ఏసీ, డాష్‌బోర్డుతోపాటు 8.5 ఇంచీల డిస్‌ప్లే స్క్రీన్, వైర్‌లెస్ చార్జర్, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్, సన్‌రూఫ్, అడ్వాన్స్‌డ్ లైటింగ్, 8 ఎయిర్‌బ్యా గులు ఇందులో వస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఒడిశాకు తిరుగు పయనమైన లక్ష్మీకాంత్ నాయకో దాసుడు


దాసుడి బృందం

సింహాచలం: ప్రముఖ ఒడిశా ఆధ్యాత్మికవేత్త లక్ష్మీకాంత్ నాయకో దాసుడు తన బంధుమిత్ర, శిష్య బృందంతో కలిసి బుధవారం తమ స్వగ్రామ మైన పట్టుపురానికి తిరుగు పయనం అయ్యారు. మధ్యాహ్నం పవళింపు సేవ అనంతరం గంగధార స్నానం ఆచరించి అంతరాలయంలో అప్పన్నస్వా మిని దర్శించుకుని పూజలు చేశారు. సింహగిరిపై నుంచి కాలినడకన మెట్లమార్గంలో కొండదిగువకు చేరుకుని దేవస్థానం ఈవో రామచంద్రమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన వస్త్రా లతో సత్కరించారు.






ప్రధాన రహదారిపై ఫ్లెక్సీలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఎమ్మెల్యే బండారు కనిపించడం లేదు

ఫ్లెక్సీలతో ప్రహ్లాదపురం మహిళల ఆందోళన

వేపగుంట: ప్రహ్లాదపురంలో మహి ళలు ఎమ్మెల్యే బండారు తీరుపై నిర సన వ్యక్తం చేశారు. బుధవారం ఇక్కడి కూడలిలో తమ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ కనిపించడం లేదంటూ భారీ ఫ్లెక్సీలను తయారు చేసి కాలనీ ఇరువైపుల ఏర్పాటు చేసి నిరసన తెలి యజేశారు. ఎన్నికల ముందు తమ కాలనీకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారని నేటికి పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రహ్లాదపురం లో ఇళ్లులేని వారికి ఇళ్లు ఏర్పాటుచేస్తా మన్నా హామీ అమలు కాలేదన్నారు. ఎమ్మెల్యే బండారు తమ ప్రాంతానికి రావడం మానేశారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బండారు స్పందించి తమ ప్రాంతంలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.







లబ్..డబ్..పదిలం

గుండె మార్పిడితో పెరుగుతున్న జీవితకాలం

అందుబాటులోకి ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్ర చికిత్సలు

ఖరీదైనా ఎంతోమందికి ప్రాణదానం

బాధితులున్నా దాతలే కరువు

అవగాహన లేక మట్టిలో కలిసిపోతున్న అవయవాలు

అవయవదాన్‌పై ఇంకా పెరగని చైతన్యం

తగిన ప్రచారం కల్పిస్తే ఎంతో ప్రయోజనం

నేడు జాతీయ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ డే

లబ్...డబ్...మన ప్రాణ మంత్రమిది. గుండె కొట్టుకునే వేగం మన జీవన కాలాన్ని నిర్దేశిస్తుంది. వేగం పెరిగినా, తరిగినా ప్రమాదమే. గుండె పనితీరుపైనే మన జీవన గమనం సాఫీగా సాగుతుంది. అందుకే శరీరంలో గుండె కేంద్ర స్థానం. అవయవాలన్నింటిలో దేని ప్రాధాన్యం దానిదే అయినా గుండె పనితీరు అన్నింటికీ కీలకం. శరీర అంగాలు అన్నివేళలో చైతన్యవంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే గుండె అందించే మంచి రక్తం ముఖ్యం. గుండె పనితీరు మందగించిందా మన పనితీరు మందగిస్తుంది. మన జీవన రేఖ కాంతి విహీనం అవుతుంది. ఒకప్పుడు గుండె పనితీరు దెబ్బతింటే ప్రాణాలు పోగొట్టుకోవడమే. కానీ ఇప్పుడు గుండె మార్పిడి కూడా అందుబాటులోకి రావడంతో మనిషి ప్రాణాలను మరికొంతకాలం కాపాడుగలుగుతున్నారు.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఏ వ్యవస్థ పనితీరుకైనా 'ఇంజిన్' కీలకం. మిగిలిన భాగాల పనితీరు అంతా ఇంజన్‌పైనే ఆధారపడి ఉంటుంది. మానవ శరీరం కూడా అంతే. మన శరీరంలో మనల్ని నడిపించే ఇంజన్ గుండె. జీవక్రియలో ముఖ్యభాగమైన రక్తప్రసరణ సాఫీగా సాగేందుకు ఉపయోగపడే పంపింగ్ మిషన్ గుండె. అందువల్లే గుండె పంపింగ్ విషయంలో తేడా వస్తే జీవన క్రియలో సమస్యలు ప్రారంభమవుతాయి. ఒకప్పుడు గుండె సమస్యలు వస్తే మందులతో కొద్దికాలం నడిపించేవారు. తర్వాత కాలంలో ఇతరత్రా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చివరిగా జరుగుతున్న ప్రక్రియ గుండె మార్పిడి (హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్). మనిషి గుండె స్థానంలో పంది గుండెను అమర్చడంతో ఈ రంగంలో విప్లవాత్మక మార్పుకు తెరతీశారు. తొలి ప్రయత్నం విఫలమైనా ఈ దిశగా ఒక అడుగు పడడానికి ఈచర్య దోహదపడింది. అనంతర కాలంలో పలువురు వైద్య నిపుణుల నిర్విరామ కృషి ఫలితంగా గుండె మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి పునర్జన్మను ప్రసాదిస్తున్నారు. నేడు హార్ట్‌ట్లాన్స్‌ప్లాంటేషన్ డే సందర్భంగా నిపుణులతో మాట్లాడి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఐదు దశాబ్దాల క్రితం..

మనిషిని బతికించే క్రమంలో ముఖ్యమైన గుండె మార్పిడి ప్రయత్నం ఇప్పటిది కాదు. ఐదు దశాబ్దాల క్రితమే ఈ ప్రయత్నం ప్రారంభమైంది. అయితే చాలావరకు వ్యతిరేక ఫలితాలే వచ్చాయి. 1967లో దక్షిణాఫ్రికాకు చెందిన క్రిస్టియన్ బర్నార్డ్ తొలిసారి హార్ట్‌ట్రాన్స్‌ఫ్లాంటేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. కాకుంటే ఆపరేషన్ జరిగిన కొద్దికాలానికే పేషెంట్ మరణించాడు. 1968లో అమెరికాలోని ట్రాన్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన నార్మన్ సమ్‌వే గుండె మార్పిడి విజయవంతంగా నిర్వహించారు. ఈయన రెండు సందర్భాల్లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై వైద్యుల్లో సరికొత్త ఆశలు కల్పించారు. ఈయన ప్రయత్నం ఫలించడంతో ఈయన్నే ఫాదర్ ఆఫ్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌గా పేరుగాంచారు. 1994లో అవయవదానానికి సంబంధించిన బిల్లును మన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. అదే ఏడాది ఆగస్టు 3న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తొలిసారి గుండె మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ వేణుగోపాల్ దీన్ని విజయవంతంగా నిర్వహించారు. దీంతో ఏటా ఆగస్టు 3వ తేదీన జాతీయ గుండె మార్పిడి దినోత్సవం నిర్వహిస్తున్నారు.

మూడు సందర్భాల్లో తప్పనిసరి

గుండె మార్పిడి శస్త్ర చికిత్సను ప్రధానంగా మూడు సందర్భాల్లో చేస్తారు. గుండెలోని రక్తనాళాలు మూసుకుపోయి బైపాస్ చేసినా ఉపయోగం లేకపోయినప్పుడు, కార్డియోమయోపతి(గుండె కండరం) వల్ల గుండె పనితీరు బలహీన పడినప్పుడు, చిన్నపిల్లల్లో వచ్చే కంజనెంటల్ (పుట్టుకతో వచ్చే కొన్ని రకాల లోపాలు) సమస్యల వల్ల గుండె మార్పిడి శస్త్ర చికిత్సను చేస్తారు. గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కార్డియో మయోపతి వల్లే ప్రస్తుతం అధికంగా జరుగుతున్నట్టు వైద్య నిపుణులు చెబుతున్నారు.



సదుపాయాల్లేక కేజీహెచ్ దూరం


ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా, పేదోడి కార్పొరేట్ వైద్యశాలగా పేరుగాంచిన కింగ్‌జార్జి ఆసుపత్రి వైద్యులు హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు దూరంగా ఉండడానికి కారణం అవసరమైన సదుపాయాలు లేకపోవడమే. కేజీహెచ్‌లో గుండె శస్త్ర చికిత్సల విభాగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం రూ.2 నుంచి రూ.3 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ విభాగాన్ని అభివృద్ధిచేస్తే కేజీహెచ్‌లో కూడా గుండెమార్పిడి చేయొచ్చన్నది వీరి అభిప్రాయం. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటంటే...

- కేజీహెచ్‌లో హార్వెస్టింగ్ (గుండె సేకరణ)కు సంబంధించిన సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. కానీ, ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసేందుకు కావాల్సిన ఆపరేషన్ థియేటర్ లేదు.
- డోనర్‌కు, గ్రహీతకు చేయాల్సిన మ్యాచింగ్ టెస్ట్‌ల సౌకర్యం ఇక్కడ లేదు. ఇప్పటికీ శాంపిల్స్ హైదరాబాద్‌కే పంపిస్తుంటారు. మ్యాచింగ్ టెస్ట్‌లు చాలా పక్కాగా ఉండాలి. ఏ మాత్రం తేడా వచ్చిన గ్రహీత ప్రాణానికే ప్రమాదం.

ఏర్పాటు చేయాల్సినవి ఇవీ

- స్టెరాయిల్ వెల్ ఎక్యుప్డ్ ఆపరేషన్ థియేటర్
- సర్జన్స్, ఇతర సిబ్బంది అందుబాటులో ఉన్నా శిక్షణ కలిగిన నర్సులు అవసరం.
- ఐసోలేషన్ రూం (గుండెను ఏర్పాటుచేసే రోగిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల వారికి ప్రత్యేక గది) ఏర్పాటు చేయాలి.

జీవన్‌దాన్ గొప్ప కార్యక్రమం



గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి జీవన్‌దాన్‌తో మంచి అవకాశం కల్పిస్తున్నారు. దీనివల్ల చాలామంది రోగులకు మేలు జరుగుతోంది. ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతోపాటు ఎన్టీఆర్ వైద్యసేవలో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను చేర్చాలి. నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్ చేయాలి. నార్త్ కోస్తాలో ఇప్పటి వరకు ఐదు వేల మంది జీవన్‌దాన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ ఆ స్థాయిలో దాతలు మాత్రం లేరు.

-డాక్టర్ పి.వి.సత్యనారాయణ,
కార్డియోథొరాసిక్ విభాగాధిపతి, కేర్

సదుపాయాలు కల్పిస్తే సిద్ధం



కేజీహెచ్‌లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసేందుకు అవసరమైన పరికరాలు, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్స్, ఐసోలేషన్ గది, ఎండోమయోకార్డియల్ బయాప్సీ వంటి సదుపాయాలను కల్పించాలి. ఇవన్నీ ఉంటే జీవన్‌ధాన్ నుంచి అనుమతులు వస్తాయి. ఈ సదుపాయాలను కల్పించినట్టయితే హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. జీజీహెచ్ తరహా పీపీపీ మోడల్ అప్పగించినా మంచిదే. దీనివల్ల ఎంతోమంది నిరుపేదలకు మేలు జరుగుతుంది.


- డాక్టర్ సాగర్‌బాబు,
కార్డియోథొరాసిక్ సర్జన్, కేజీహెచ్

భవిష్యత్తులో సాధిస్తాం



గుండెమార్పిడికి అవసరమైన సదుపాయాలు కేజీహెచ్‌లో కల్పిస్తే విజయవంతంగా సర్జరీలను చేయగలం. కొద్దిరోజుల్లోనే రిట్రీవల్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అవసరమైన రెండు ఆపరేషన్ థియేటర్‌లు అందుబాటులో ఉన్నాయి. జీజీహెచ్ తరహాలో కేజీహెచ్‌లో కూడా హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని ప్రభుత్వం భావిస్తే అందుకు సిద్ధంగా ఉన్నాం. భవిష్యత్తులో ఆ దిశగా విభాగాన్ని అభివృద్ధి చేయగలమని భావిస్తున్నాను.

-డాక్టర్ టి.నారాయణరావు,
కార్డియోథొరాసిక్ విభాగాధిపతి, కేజీహెచ్



ట్రాన్స్‌ప్లాంటేషన్ ఎలా చేస్తారంటే..

గుండె మార్పిడి శస్త్రచికిత్సకు రెండు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. గుండెను డోనర్ నుంచి తొలగించి పేషెంట్‌కు అమరుస్తారు. డోనర్ నుంచి తీయడాన్ని హార్వెస్టింగ్ అని, దాన్ని రోగికి అమర్చడాన్ని ట్రాన్స్‌ప్లాంటేషన్ అని అంటారు. డోనర్ నుంచి గుండెను తొలగించేముందు గుండెకు కార్డియో ప్లీజా ద్రావకాన్ని ఇచ్చి తొలగిస్తారు. దీనివల్ల గుండె రెండు నుంచి నాలుగు గంటలపాటు లైవ్ (పనిచేస్తూ) ఉండేందుకు అవకాశం ఉంటుంది. గుండెను బయటకు తీసిన తరువాత దాన్ని ఐస్ బాక్స్‌లో మూడు పొరల ప్యాకింగ్‌గా చేసి భద్రపరుస్తారు. ఇలాతీసిన గుండెను ఆలుగు గంటల్లోగా రోగికి అమర్చాలి. కనీసం పది మంది వైద్యుల బృందం శస్త్రచికిత్సలో పాల్గొంటుంది. ముఖ్యంగా ఇద్దరు కార్డియాక్ సర్జన్‌లు, ఒక సపోర్టింగ్ ఫర్ఫ్యూజనిస్ట్, కార్డియాక్ అనస్థీషియన్, ఫెథాలజిస్ట్, మైక్రోబయాలజిస్ట్, శిక్షణ కలిగిన నర్సులు ఆపరేషన్ ప్రక్రియలో భాగస్వాములవుతారు.

- ఆపరేషన్ తరువాత చేసే ఎండోమయో కార్డియల్ బయాప్సీ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలి.
- గుండె మార్పిడికి రోగి సెలక్షన్ అత్యంత అవసరం. అవయవదాత, గ్రహీత కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించే నిపుణులైన కౌన్సిలర్లు ఉండాలి.
- ఇవన్నీ ఉన్నట్టయితే జీవన్‌దాన్ నుంచి అనుమతులు లభించి హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కేజీహెచ్‌కు కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌కు మాత్రమే జీవన్‌ధాన్ నుంచి అనుమతి లభించింది.

ఆపరేషన్ తర్వాత..

- ఆపరేషన్ తరువాత కూడా ఐదేళ్లపాటు రోగి వైద్యుల పర్యవేక్షణలోనే ఉండి మందులు వాడాలి. ఐదేళ్లలో మొదట్లో వారానికి ఒకసారి, తరువాత నెలకోసారి, తరువాత మూడు నెలలకోసారి వైద్యుల వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకుంటుండాలి.
- వైద్యుని పర్యవేక్షణ లేకపోతే క్రమంగా ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంది.

మరిన్ని అంశాలు..

- ప్రతీ నాలుగు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారు. వారిలో 50 శాతం మంది గుండె 'మార్పిడి' చికిత్సకు ఉపయోపడుతుంది. కానీ చాలామంది అవగాహన లేక, సమాచారం లోపం వల్ల సేకరించలేకపోతున్నారు.
- హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీకి రూ.10 లక్షల వరకు ఖర్చవుతుంది. మందులకు మరికొంత వెచ్చించాలి. ఇంతమొత్తాన్ని సాధారణ, మధ్య తరగతి కుటుంబీకులు భరించడం కష్టంగా ఉంది.
- చాలామంది ఆపరేషన్ చేయించుకోలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోవడానికి ఇదీ ఒక కారణం.
- ఇటువంటి వారికి ఉపయోగం కలిగేలా హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను కూడా ఎన్టీఆర్ వైద్యసేవలో చేరిస్తే బాగుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.
- గుండెను ఎవరు ఇవ్వాలి? ఎవరికి ఇవ్వాలి? వంటి అంశాలపై అవగాహన లేక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ముందు అవయవదానంపై ప్రజల్లో పూర్తి అవగాహన తీసుకురావాలి.



గుండె మార్పిడి అంటే..

గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండెను అమర్చి పునర్జన్మ ప్రసాదిస్తారు. దీన్నే హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు. అయితే బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి గుండె ఆరోగ్యవంతమైనదైనప్పుడే వాడుతారు. పాత గుండెను తొలగించి కొత్త గుండెను అమర్చడాన్ని వైద్య పరిభాషలో 'ఆర్థో టాపిక్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (అదే ప్లేస్‌లో అమర్చడం) అంటారు. దీన్నే గుండె మార్పిడి శస్త్రచికిత్సగా చెబుతారు.

కోస్తాంధ్రలో ఐదు వేల మంది..

కోస్తాంధ్ర రీజియన్ పరిధిలో దాదాపు ఐదువేల మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలను కోస్తా రీజియన్‌గా చెబుతారు. వీరంతా ఇప్పటికే జీవన్‌దాన్‌లో పేర్లు నమోదు చేసుకుని డోనర్స్ కోసం ఎదురు చూస్తున్నారు ఈ రీజియన్ పరిధిలో పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (గుండెమార్పిడి)కు జీవన్‌దాన్ నుంచి అనుమతులు వచ్చినప్పటికీ కేర్, అపోలో ఆసుపత్రుల్లో మాత్రమే ఇప్పటి వరకు విజయవంతంగా నాలుగు హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లను నిర్వహించారు.





బాల్యానికి భరోసా

'గుజరాత్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు పిల్లలు ఇంట్లో చెప్పకుండా రైలెక్కి విశాఖ వచ్చేశారు. అధికారులు గుర్తించి ఆరాతీస్తే ఇంట్లో ఉండలేక వచ్చేశామన్నారు. ఓడిశాకు చెందిన ఓ బాలుడు ఏడేళ్ల వయసులో రైలెక్కి విశాఖ వచ్చేశాడు. మూడేళ్లు ఇక్కడే గడిపాక అధికారులకు చిక్కాడు. వీరిని వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చితే వారి ఆనందానికి అవధిలేదు. పిల్లల మనసెరిగి నడుచుకోకుంటే వాళ్లు ఒక్కోసారి తీవ్ర నిర్ణయాలు తీసుకుంటారు. అంతమాత్రాన అందరి తల్లిదండ్రుల మనసు కఠినంగా ఉంటుందనుకోలేం. ఏవేవో కారణాల వల్ల పిల్లల పట్ల కఠినంగా వ్యవహరిస్తారు. పిల్లలు దూరమైతే కుమిలిపోతుంటారు. అందువల్ల వీధి బాలలను గుర్తించి వీలైనంత వరకు వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం, వీలుకాని వారికి ఆశ్రయమిచ్చి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి ఉద్దేశించిందే 'ఆపరేషన్ ముస్కాన్'.

ఇంటి నుంచి బయటకు వచ్చిన పిల్లలకు ఆసరా

తప్పిపోయిన పిల్లలకు అండ

యాచన చేసే వారికీ విముక్తి

వీలైన వారిని తల్లిదండ్రుల వద్దకు చేరుస్తారు

మిగిలిన వారికి ఆశ్రయమిచ్చి విద్యాబుద్ధులు నేర్పిస్తారు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పిల్లల మనసు సున్నితంగా ఉంటుంది. దూరదృష్టి తక్కువ. ఇంట్లో ఉంటే నాన్న కొడుతుండడం, పనికి వెళ్లమని పోరు పెడుతుండడం, అమ్మానాన్న నిత్యం ఘర్షణ పడుతుంటే మధ్యలో వేగలేక కొందరు చిన్నారుల హృదయం గాయపడుతుంది. ఇంటికంటే బయటకు వెళ్లిపోతే హాయిగా ఉంటుందని తలుస్తారు. తిరనాళ్లు, పుణ్యక్షేత్రాలకు వెళ్లి కొందరు తప్పిపోతుంటారు. మరికొందరు యాచన చేస్తూ కనిపిస్తారు. చిన్నవయసులోనే అన్నీ కోల్పోయి భవిష్యత్తుకు దూరమవుతున్న ఇటువంటి వారిని ఆదుకుని వారికి విద్యాబుద్ధులు నేర్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకమే 'ఆపరేషన్ ముస్కాన్'. ఇందుకు సంబంధించి 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఆపరేషన్ ముస్కాన్ ఏమిటి?

దేశంలో అనేక మంది చిన్నారులు తమ తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నారు. బాల్యంలో ఇంట్లో అలిగి, సమస్యల వల్ల బయటకు వచ్చేసిన వారు, తప్పిపోయిన చిన్నారులు తల్లిదండ్రులకు దూరంగా భారంగా జీవితాన్ని నెట్టుకు వస్తుంటారు. అటువంటి వారికి ఆసరా ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్‌కు శ్రీకారం చుట్టింది. తల్లిదండ్రులకు దూరమైన వారిని వారివద్దకు చేర్చడం, మిగిలిన వారికి ఆసరా కల్పించడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వీధుల్లో భిక్షమెత్తుకునే వారికీ ఆశ్రయం కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఆపరేషన్ ముస్కాన్ పేరుతో అధికారులు ఇటువంటి చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడమో, బాలల వసతి గృహాలకు చేర్పించడమో చేస్తుంటారు.

శాఖల సమన్వయంతో..

ఆపరేషన్ ముస్కాన్‌ను అన్ని శాఖల సమన్వయంతో అధికారులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలకార్మిక శాఖ, పోలీస్ శాఖ, రైల్వేపోలీస్‌తోపాటు చైల్డ్‌లైన్, స్రవంతి, సాతి, జనరేషన్ యువ, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నారు. ఇలాగుర్తించిన చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారు. ఎవరూ లేని 0-6 ఏళ్ల వరకు వయసున్న చిన్నారులు దొరికితే వారిని విశాఖలోని శిశు గృహానికి తరలిస్తారు. 7-18 ఏళ్ల మధ్య వయసు వారిలో బాలికలను పాత డెయిరీ ఫారం వద్దగల గర్ల్స్ హోంకు, బాలురను దయాల్ పురంలోని బాలుర వసతి గృహానికి తరలించనున్నారు. ఇలా చేయడం వల్ల చిన్నారులకు బంగారు భవిష్యత్తు అందుతోంది. ఇటువంటి చిన్నారులు కనిపించినప్పుడు 8332980567 నంబర్‌కు సమాచారం అందించవచ్చు.

సమాచారం అందిస్తే చాలు



చిన్నారులు ఎవరైనా అనుమానాస్పద కదలికలతో కనిపిస్తే మాకు సమాచారం అందించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులతో ఘర్షణపడి బయటకు వచ్చిన వారిని గుర్తించేందుకు పలు శాఖల అధికారులతో కలిసి 'ఆపరేషన్ ముస్కాన్'ను నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు మూడు ఫేజ్‌ల్లో పదుల సంఖ్యలో పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించాం. ముఖ్యంగా వీధి బాలలను, బాల కార్మికులను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నాం.

-అల్లు సత్యనారాయణ, జిల్లా బాలల సంరక్షణాధికారి

బాలల సంరక్షణే ధ్యేయం



చిన్నారులకు న్యాయం చేయడమే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ఉద్దేశం. బాల్యంలో తల్లిదండ్రుల వద్దే ఉండేలా చేయడం, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం, చదువుకోవాలనుకునే పిల్లలకు ఉచితంగా విద్యను అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివిధ శాఖల అధికారులను భాగస్వాములను చేసుకుంటూ వారి సహకారంతో వీధుల్లో సంచరించే బాలబాలికలను గుర్తించి వారికి ఆసరా కల్పిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంక్షేమ సమితి ఇలా గుర్తించిన చిన్నారులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి సమాచారం రాబడుతుంది. తల్లిదండ్రులు ఉన్నవారైతే వారిని కూడా రప్పించి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. పిల్లలు, తల్లిదండ్రుల సమాచారాన్ని బేరీజువేసుకుని నిర్ణయం తీసుకుంటారు. ఈ విషయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పలు విషయాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీచేస్తుంది. అవసరమైన వారిని వసతిగృహాలకు తరలిస్తారు. వారికి విద్య, ఇతర సదుపాయాలు అందేలా చూస్తారు.



మూడో ఫేజ్‌లో ఆపరేషన్ ముస్కాన్

ఆపరేషన్ ముస్కాన్ మూడో ఫేజ్‌కు చేరుకుంది. ఇప్పటికే రెండు ఫేజ్‌లు ముగిసిపోగా, జూలై ఒకటో తేదీ నుంచి మూడో ఫేజ్‌ను నిర్వహిస్తున్నారు. ఫేజ్-1లో ఒడిశాకు చెందిన 8 మంది తప్పిపోయిన చిన్నారులను గుర్తించి అక్కడి అధికారులకు అప్పగించారు. ఫేజ్-2లో భాగంగా 96 మంది చిన్నారులను రెస్క్యూచేసి పట్టుకున్నారు. వీరిలో 66 మంది అనుమానాస్పదంగా కనిపించడంతో వీరిని జిల్లా అధికారులు వారి ప్రాంతమైన హుబ్లీకి తరలించారు. అదేవిధంగా మిగిలిన కొంతమంది చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈనెల ఒకటో తేదీన ప్రారంభమైన ఫేజ్-3లో భాగంగా గుజరాత్‌కు చెందిన ముగ్గురు చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు అధికారులు తీసుకువెళ్లారు.

సినిమా గైడ్



- **గౌతమ్‌నంద :** మెలోడి, శ్రీకన్య, కామేశ్వరి, శారద, జోతి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), శంకర, నరసింహ, (గోపాలపట్నం)
- **వాసుకి :** విమ్యాక్స్-1, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** శరత్, జగదాంబ, కిన్నెర, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం)
- **మాయామాల్ :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **ఏజెంట్ భైరవ:** గోకుల్
- **శమంతకమణి :** శ్రీ వెంకటేశ్వర, సంగం
- **నిన్ను కోరి :** శ్రీ లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం)
- **డిజె దువ్వాడ జగన్నాథమ్:** విమ్యాక్స్-3, సత్యం (గోపాలపట్నం)
- **బాహుబలి :** వెంకటేశ్వర


రైతు బజార్‌లో ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	22
ఆగాకర	120	చేమదుంపలు	30
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	34
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	32
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	18	బంగాళాదుంపలు	11
బెండకాయలు	28	ఉల్లిపాయలు	17
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	17
బీన్స్	56	టమాటా	46
బీన్స్ పిక్కలు	55	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	24	మునగకాయలు (కిలో)	44
వంకాయలు (తెలుపు)	36	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	34	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	22	దేవుడు చిక్కుడు	80
క్యాబేజీ	13	పచ్చబఠాని	64
క్యాబేజీ (అరకు)	14	వెల్లుల్లి	55
కాప్సికమ్	46	కాలీఫ్లవర్	30
దొండకాయలు	30	మిర్చి (నలుపు)	44
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	40
కీరదోస	22	మిర్చి (బజ్జీ)	28
		ముల్లంగి	20

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	70.00	70.00
విత్ స్కిన్	98.00	110.00
స్కిన్ లెస్	116.00	120.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	318
విజయనగరం	322
శ్రీకాకుళం	322

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

ఎల్‌ఐసీలో చోరీ

ప్రధాన కార్యాలయంలోని సిటీ బ్రాంచిలో రూ.1.7 లక్షలు అపహరణ

విశాఖపట్నం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కేప్ మోరీస్ గ్యాంగ్ నగరంలో మరో చోరీకి పాల్పడింది. గతంలో మాదిరిగా రోడ్లపై కాకుండా ఈసారి ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయంలోని సిటీబ్రాంచ్‌ను లక్ష్యంగా చేసుకుంది. క్యాష్ కౌంటర్‌లోని మహిళా ఉద్యోగిని దృష్టిమరల్చి కౌంటర్‌లోని రూ.1.7 లక్షల నగదును అపహరించుకుపోయింది. రెండు గంటల తర్వాత చోరీ జరిగిన విషయాన్ని గమనించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చోరీ విషయం బయటపడింది. దీనికి సంబంధించి సీసీఎస్ ఏసీపీ గోవిందరావు తెలిపిన వివరాలిలా వున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా వున్న ఎల్‌ఐసీ ప్రధాన కార్యాలయం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎల్‌ఐసీ సిటీ బ్రాంచి కార్యాలయం వుంది. కార్యాలయం క్యాష్ కౌంటర్‌లో లలితతోపాటు అకౌంటెంట్ చింతామణి విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 12.56 గంటల సమయంలో అంతా భోజనానికి వెళ్లే హడావిడిలో వున్నారు. ఈలోగా ఆరుగురు వ్యక్తులు సిటీ బ్రాంచి కార్యాలయం లోపలకు ప్రవేశించారు. కొద్దిసేపు అటుఇటూ తిరిగిన తర్వాత నలుగురు ఒకరి తర్వాత ఒకరుగా కౌంటర్లు వున్న ఛాంబర్ల లోపలికి వెళ్లిపోయారు. ఒక వ్యక్తి లలిత వద్దకు వెళ్లి తన తల్లి పాలసీ డబ్బులు ఎక్కడ చెల్లించాలని అడిగాడు. ఆమె సమాధానం చెప్పేలోపలే మరో వ్యక్తి అక్కడికి వచ్చి తన బ్యాగు ఇక్కడే పెట్టానని...ఏది? అంటూ హడావిడి చేశాడు. దీంతో మహిళా ఉద్యోగి అతని వైపు తన దృష్టిని మరల్చింది. ఈలోగా మొదటి వ్యక్తి కౌంటర్‌లో వుంచిన రెండు వేల రూపాయల నోట్ల కట్టను అపహరించేసి గుట్టు చప్పుడు కాకుండా అక్కడి నుంచి తప్పుకున్నాడు. ఇలా ఆరుగురు ఒకరి తర్వాత ఒకరు 1.06 గంటలకల్లా తిరిగి బయటకు వెళ్లిపోయారు. అయితే మధ్యాహ్నం మూడున్నర సమయంలో డబ్బులు లెక్కచూసుకోగా రూ.1.7 లక్షలు తేడా రావడంతో లలిత ఖంగుతిన్నారు. డబ్బు ఏమైందని ఆలోచించగా మధ్యాహ్నం భోజనం సమయంలో జరిగిన ఘటన గుర్తుకువచ్చింది. వాళ్లే అపహరించి వుంటారనే అనుమానంతో పోలీసులకు ఫిర్యాదుచేయగా సీసీఎస్ ఏసీపీ గోవిందరావు, ద్వారకా సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ షణ్ముఖరావు ఇతర సిబ్బంది అక్కడకు చేరుకుని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారే చోరీకి పాల్పడి వుంటారని భావిస్తున్నారు. ఆరుగురికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా ఫొటోలు తీసి నగరంలోని పోలీసులందరికీ పంపించారు. 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌తోపాటు లాడ్జిల్లో తనిఖీలు చేపట్టారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. అయితే ఆరుగురు నల్లగా వున్నారని, అంతా హిందీలోనే మాట్లాడారని, 35-40 సంవత్సరాల మధ్య వయస్సు వుంటుందని బాధితురాలితో పాటు అక్కడి సెక్యూరిటీ గార్డులు పోలీసులకు వివరించారు. దీంతో బిహార్‌కు చెందిన కేప్‌మోరిస్ గ్యాంగ్ పనే అయివుంటుందని అనుమానిస్తున్నట్టు ఏసీపీ గోవిందరావు తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.



సీసీ పుటేజీల్లో లభ్యమైన చిత్రాల్లో అనుమానితులుగా భావిస్తున్న వ్యక్తులు

రైల్వే స్టేషన్‌లో నాకా బందీ

- జీఆర్పీ, ఆర్పీఎఫ్ విస్తృత తనిఖీలు



సిబ్బందికి సూచలిస్తున్న రైల్వే డీఎస్పీ మధుసూదనరావు

విశాఖపట్నం : స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో విశాఖ రైల్వేస్టేషన్‌లో భద్రత చర్యలు పటిష్టం చేశారు. రైల్వే డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు మధుసూదనరావు ఆధ్వర్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది బుధవారం రైల్వే స్టేషన్‌లో నాకా బందీ నిర్వహించారు. జీఆర్పీ, ఆర్పీఎస్ సిబ్బంది బృందాలుగా విడిపోయి స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫాంలతో పాటు ప్రయాణికుల నిరీక్షణ గదులు, సామాన్లు భద్రపరుచు గది, ఫుడ్‌ప్లాజాలు, జనరల్ టికెట్ కేంద్రం, పార్శిల్ కార్యాలయం, పార్కింగ్ స్థలం తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. అలాగే ప్లాట్‌ఫాంపై వున్న పార్శిల్స్‌తో పాటు ప్రయాణికుల లగేజీ బ్యాగ్‌లను డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్‌తో సోదాలు చేశారు. ప్రవేశ ద్వారం వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి లోపల నుంచి వెలుపలకు వెళ్లే ప్రతి ప్రయాణికుని వద్ద టికెట్ తనిఖీలు చేపట్టారు. ప్లాట్‌ఫాంపై తిరుగాడుతున్న 12 మంది అనుమానితులతో పాటు టికెట్ లేకుండా స్టేషన్‌లో నిరీక్షిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. స్టేషన్‌లోని పాదచారుల వంతెనలపై ఉన్న భిక్షాటకులను బయటకు పంపించారు.

ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు

- రైల్వే డీఎస్పీ మధుసూదనరావు



స్వాంతంత్ర్య దినోత్సవ నేపథ్యంలోనే కాకుండా ప్రయాణికులకు భద్రత కల్పించడంలో భాగంగా బందోబస్తును పటిష్టం చేస్తున్నాం. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టి సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు నేరస్థులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నాం. భారతీయ రైల్వేలో ప్రధాన స్టేషన్లలో ఒకటైన విశాఖ స్టేషన్‌కు ఉగ్రవాదుల ముప్పు ఉందని హెచ్చరికలు వున్న నేపథ్యంలో రైల్వే ఎస్పీ ఆదేశాల మేరకు మరింత అప్రమత్తంగా వ్యవహరించడంతో భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

గేట్-18 ద్వారా 'ఉక్కు' జేటీ

నియామకాలంటూ వదంతి

- సోషల్ మీడియాలో నకిలీ ఆర్డర్ ప్రత్యక్షం
- అంతా వట్టిదేనని స్పష్టం చేసిన ఉక్కు అధికారులు

ఉక్కుటౌన్‌షిప్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పేరిట విడుదలైన ఓ ఆర్డర్ కాపీ నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆందోళన రేకెత్తించింది. చివరకు ఇది నకిలీ ఆర్డర్ అని తేలడంతో నిరుద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం జూన్ నెల 25న మేనేజ్‌మెంట్ ట్రైనీ పరీక్ష నిర్వహించింది. పరీక్ష పేపర్‌లో కొన్ని తప్పులు ఉండడంతో యాజమాన్యం ఆ పరీక్షను రద్దు చేయడమే కాకుండా తరువాత పరీక్ష నిర్వహిస్తామని, తేదీలు త్వరలో వెల్లడిస్తామని ప్రకటించింది.

ఈ నేపథ్యంలో బుధవారం ఓ నకిలీ ఆర్డర్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులను గేట్-2018 ఆధారంగా భర్తీ చేస్తామని, అభ్యర్థులు చెల్లించిన ఫీజును చెక్కు రూపంలో చెల్లిస్తామని ఈ నకిలీ ఆర్డర్‌లో పేర్కొన్నారు. తొలుత ఇది నిజం అని నమ్మిన నిరుద్యోగ అభ్యర్థులు కొంత ఆందోళన చెందారు. ఈ విషయమై ఉక్కు అధికార వెబ్‌సైట్‌లో సంప్రదించగా ఎటువంటి ప్రకటన కనిపించ లేదు. కొందరు అభ్యర్థులు అధికారులు సంప్రదించగా ఇది నకిలీ ఆర్డర్ అని తేల్చి చెప్పారు. యాజమాన్యం ఎటువంటి ప్రకటన చేసినా అధికారిక వెబ్‌సైట్ ద్వారా వెలువరిస్తుందని స్పష్టం చేశారు.

స్వచ్ఛ విశాఖ లక్ష్యం కావాలి : కలెక్టర్

ఆశీల్‌మెట్ట : స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా అందరూ పని చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో జీవీఎంసీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ; దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర వ్యాధుల నియంత్రణకు అవసరమైన పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇందుకోసం రూ.3 లక్షలతో కొనుగోలు చేసిన 10 బ్యాక్‌ప్యాక్ మిస్ట్ స్ప్రేయర్లు, రూ.2.5 లక్షలతో కొన్న మ్యానువల్ స్వీపర్లు, రూ.20.7 లక్షలతో కొనుగోలు చేసిన కార్డ్‌లెస్ బ్రష్ కట్టర్లు, రూ.8.2 లక్షల రెండు బ్యాటరీ ఆపరేటెడ్ స్వీపర్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఆధునిక పరికరాలు ఉపయోగించడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ జీవీఎంసీలో చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు.



ఫాగింగ్ యంత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, ఏడీసీ మూర్తి తదితరులు

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జీవీవీఎస్ మూర్తి, సీఎంవోహెచ్ హేమంత్ కుమార్, బయాలజిస్ట్ వై.మణి, ఏఎంవోహెచ్‌లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఆరిలోవ : స్థానిక టీఐసీ పాయింట్ సమీపంలో గల ఓ ఇంట్లో బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. ఆరిలోవ టీఐసీ పాయింట్ సమీపంలో గల బి.ఈశ్వరరావు కుమారుడు వెంకటదివాకర్ (20), ఇతర కుటుంబ సభ్యులతో మంగళవారం బంధువుల ఇంట్లో జరిగిన వేడుకకు వెళ్లారు. మిగతా వారు అక్కడే మంగళవారం రాత్రి ఉండిపోగా, వెంకటదివాకర్ మాత్రం అదే రోజు అర్ధరాత్రి సమయంలో ఇంటికి చేరుకున్నాడు. బుధవారం కుటుంబ సభ్యులంతా చేరుకునేసరికి ఇంట్లో వెంకటదివాకర్ ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే అతడి తండ్రి ఈశ్వరరావు ఆరిలోవ పోలీసలకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు తన కుమారుడు అనేక దుర్వ్యసనాలకు లోనయ్యాడని, ఆ క్రమంలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఈశ్వరరావు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పై నుంచి పడి పెయింటర్ మృతి

ఆరిలోవ : నగర పరిధి మూడో వార్డులో గల రవీంద్రనగర్‌లో బుధవారం భవనాలకు పెయింటింగ్ వేస్తూ ప్రమాదవశాత్తూ కింద పడడంతో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఆరిలోవ పోలీసులు తెలిపారు.

వరలక్ష్మీ నమోస్తుతే..

సిరుల తల్లికి ప్రత్యేక పూజలు

వ్రతాలు ఆచరించనున్న మహిళలు

రేపు వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక కథనం



ప్రార్థన

'నమోస్తేస్తు మహామాయే, శ్రీపీఠే సురపూజితే,
శంఖ చక్ర గధా హస్తే, మహాలక్ష్మీ నమోస్తుతే'.
యాదేవీ సర్వభూతేషు 'లక్ష్మీ' రూపేణ సంస్థితా
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః.

శ్రావణమాసం సర్వశుభ కార్యాలకు శుభప్రదం. మహిళలకు అత్యంత పవిత్రమైన మాసం. సర్వసంపదలకు లక్ష్మీదేవి నిలయం. అష్టలక్ష్ముల్లో వరలక్ష్మికి ప్రత్యేకత ఉంది. అన్ని పూజలకంటే వరలక్ష్మి పూజ సర్వశుభాలను, అష్ట ఐశ్వర్యాలు, సౌభాగ్యం కలుగజేస్తుందని ప్రతీతి. విష్టువు జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రంలో వచ్చే ఈ శ్రావణ మాసంలో పూజలు, వ్రతాలు ఆచరిస్తే విశేష ఫలితాలు లభిస్తాయన్నది భక్తుల నమ్మకం. శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజించడం, వ్రతం ఆచరించడం వల్ల ఆ తల్లి కరుణించడంతో పాటు సుఖ, సంతోషాలు, సకల సంపదలతో తులతూగుతారు. శ్రావణమాసం శుక్లపక్షం పౌర్ణమికి ముందే వచ్చే రెండో శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా హిందువులు జరుపుకుంటారు. ఈ పూజలను ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో కూడా మహిళలు భక్తిశ్రద్ధలతో చేస్తారు. 4వతేదీన జరుపుకోనున్న వరలక్ష్మీ వ్రతం గురించి 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

సింహాచలం: దేవా...భూలోకంలో మహిళలు ఏ వ్రతం ఆచరిస్తే సకల ఐశ్వర్యాలు, పుత్రపౌత్రాదులు పొందుతారో ఆనతి ఇవ్వమని పార్వతీదేవి పరమేశ్వరుడిని కోరినట్టు స్కంధ పురాణంలో ఉంది. దానికి పరమేశ్వరుడి ఓ కాత్యాయిని.. మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే సకల సౌభాగ్యాలు, పుత్రపౌత్రాభివృద్ధి చెందుతారని ఆ కథ విధానాన్ని వివరిస్తాడు...పూర్వం మగధ దేశంలోని కుండినం పట్టణంలో చారుమతి అనే ఇల్లాలు భర్తపట్ల ఆదరణ, అత్తమామల పట్ల గౌరవభావంతో మెలుగుతూ ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగి ఉండేది. అమ్మవారిని త్రికరణ శుద్ధిగా అనునిత్యం పూజిస్తుండేంది. ఆ మహాపతివ్రత పట్ల వరలక్ష్మీదేవికి అనుగ్రహం కలిగి స్వప్నంలో దర్శనమిస్తుంది. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం తనను ఆరాధిస్తే కోరిన వరాలన్నీ ఇస్తానని చారుమతికి వరలక్ష్మీ అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరి సంపదలను అందుకుందని ఈశ్వరుడు తెలిపాడని పురాణంలో ఉంది.

వరలక్ష్మీ వ్రతం విశిష్టత



అష్ట లక్ష్మీదేవీల్లో వరలక్ష్మీకి ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్ఠమని శాస్త్రవచనం. శ్రీహరికి ప్రీతికరమైంది మాత్రమే కాక విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని ఆచరిస్తే శుభ ఫలితాలు పొందుతారు. సర్వ మంగళ సంప్రాప్తి కోసం, సకలాభిష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వత్రాన్ని ఆచరిస్తారు. సకల శుభకరమైన, సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదానందకరమైందని భక్తులం ప్రగాఢ విశ్వాసం.



అష్ట లక్ష్మిదేవిల గురించి...

1.ధనాన్ని ప్రసాదించే ధనలక్ష్మి 2.లౌకిక ఆధ్యాత్మిక విద్య, జ్ఞానాన్ని ప్రసాదించే 'విద్యాలక్ష్మి' 3.పాడిపంటలను ప్రసాదించే 'ధాన్యలక్ష్మి' 4. సహనం, ఓర్పు, సాహసం, కార్యదీక్ష, ధీరత్వాన్ని ప్రసాదించే 'ధైర్యలక్ష్మి' 5. సకలకార్య, విద్యా విజయాలను ప్రసాదించే 'విజయలక్ష్మి', 6.సత్సంతానాన్ని ప్రసాదించే 'సంతాన లక్ష్మి' 7. పాలకులకు శౌర్యాన్ని, పరాక్రమాన్ని ప్రసాదించే 'వీరలక్ష్మి' 8.రాజయోగం, అధికారం, రాచరిక వైభవాలను ప్రసాదించే 'గజలక్ష్మి'

వ్రత విధానం: వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు వేకువజాము నిద్రలేచి ఇళ్లు, వాకిళ్లు కడిగి ముగ్గులు పెట్టుకోవాలి. గుమ్మాలను మంగళ తోరణాలతో అలంకరించుకోవాలి. గడపలకు పసుపురాసి కుంకుమ బొట్లు పెట్టుకోవాలి. ఇంట్లో తూర్పుదిక్కున మండపం ఏర్పరచుకోవాలి. మండపంలో వెనుకవైపుగా లక్ష్మీదేవి అమ్మవారి చిత్రపటాన్ని లేదా యథాశక్తి స్వర్ణ, రజిత, మరేదేని లోహాలతో చేసిన విగ్రహాన్ని ఉంచాలి. తొలుత పసుపుతో చేసిన గణపతిని పూజించి, కలశంలోనికి దేవిని ఆవాహనం చేసి షోడశోపచారాలు సమర్పించాలి. తరువాత అధాంగపూజ చేయాలి. దాని తర్వాత లక్ష్మీ అష్టోత్తర శతనామ పూజతో నామాలు చదివి, ధూప, దీప, నైవేద్యాలు, తాంబులం సమర్పించి, కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇవ్వాలి. తోరగ్రంధి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. పిండివంటలూ, పండ్లు మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి చివరిగా వాయినదాన మంత్రం పఠిస్తూ ముత్తైదువులకు తాంబూలాలు అందివ్వాలి.

వరలక్ష్మి వ్రతం వెనుక వైద్య రహస్యాలు

శ్రావణమాసంలో ఆచరించే నోముల్లో అనేక అర్థాలు, పరమార్థాలతో పాటు వైద్య పరమైన రహస్యాలు కూడా దాగిఉన్నాయి. వ్రతంలో ప్రధానంగా వాడే పసుపు, కుంకుమలు శుభప్రదాలే కాకుండా ఆరోగ్యదాయకాలు కూడా. పసుపు పవిత్రతకూ, శుభానికి చిహ్నం. పసుపు అందాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందింపజేస్తుంది. పసుపులో క్రిమిసంహారక లక్షణాలు, ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. శ్రావణమాసంలో నోములు నోచుకునే వారు నానబెట్టిన శనగలను తోటివారికి వాయినాలుగా ఇస్తారు. మొలకెత్తిన శనగల్లో పోషక విలువలు పుష్కలంగా వుంటాయి. వీటిలో విటమిన్-ఎ, విటమిన్-బి కాంప్లెక్స్, విటమిన్-సి, విటమిన్-ఈ ఉంటాయి.

14 మంది మిలీషియా సభ్యులు లొంగుబాటు



నర్సీపట్నం ఎఎస్పీ ఎదుట లొంగిపోయిన మిలిషియా సభ్యులు

నర్సీపట్నం/ముంచంగిపుట్టు : విశాఖ ఏజెన్సీలో మావోయిస్టులకు అన్నివిధాలుగా సహకరిస్తున్న 14 మంది మిలీషియా సభ్యులు బుధవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఎనిమిది మంది నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి ఎదుట లొంగిపోయారు. కొయ్యూరు మండలం మఠం భీమవరం పంచాయతీ పెద్దలంక కొత్తూరు గ్రామానికి చెందిన నడియా సుబ్బారావు (28), వంతల సుబ్బారావు (22), కాకూరి జోగిరాజు (32), నరియా సొన్ను (35), పుట్టకోట గ్రామానికి చెందిన తెల్లనయ్య (30), పొటూరి రవితేజ (25), మట్టం దొన్ను (35), మైనకోట గ్రామానికి చెందిన మట్టం నీలకంఠం (35) లొంగిపోయిన వారిలో వున్నారు. మావోయిస్టు నాయకులైన కుడుముల వెంకటరావు అలియాస్ రవి, వీఆర్ఎల్ గోపాల్ అలియాస్ ఆజాద్‌తో పాటు జాంబ్రి అనే వ్యక్తులు మూడేళ్ల క్రితం వీరిని భయపెట్టి బలవంతంగా మిలీషియా సభ్యులుగా చేర్చుకున్నారని ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి తెలిపారు. మావోయిస్టుల సమావేశాలకు ఈ ఎనిమిది మంది మిలీషియా సభ్యులు జన సమీకరణ చేయడంతోపాటు రూట్‌గైడ్‌లుగా వ్యవహరించారన్నారు. అయితే వీరిని ఉద్యమంలో చేర్పించిన మావోయిస్టు నాయకులు వివిధ ఎన్‌కౌంటర్‌లలో మృతిచెందడంతో పాటు ఏజెన్సీలో మావోయిస్టులు అనుసరిస్తున్న అభివృద్ధి వ్యతిరేక విధానాలకు విసుగు చెంది స్వచ్ఛందంగా లొంగిపోయారని ఏఎస్పీ తెలిపారు. విలేఖరుల సమావేశంలో కొయ్యూరు సీఐ పి.వి.వి.ఉదయ్‌కుమార్, మంప ఎస్ఐ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో ఆరుగురు లొంగుబాటు



మిలిషియా సభ్యులతో ఎస్ఐ అరుణ్ కిరణ్

ముంచంగిపుట్టు ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఎదుట మరో ఆరుగురు మిలీషియా సభ్యులు లొంగిపోయారు. విలేఖరులతో ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని రంగబయలు పంచాయతీ బుడపనస గ్రామానికి చెందిన ఎం.సునీల్, పూజారి సుబ్బారావు, మండి లొబ్బొ, సీసా పంతులు, మండి అప్పారావు, సీసీ చిరంజీవి కొంతకాలంగా మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మావోయిస్టులు నిర్వహించే సభలకు జన సమీకరణ, బ్యానర్లు కట్టడం, భోజన సదుపాయం, పోలీసుల కదలికలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయడం తదితర విషయాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనేవారన్నారు. మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, సానుభూతిపరులు స్వచ్ఛందంగా లొంగిపోతే వారిపై ఎటువంటి కేసులు ఉండవని, జన జీవన స్రవంతిలోకి వచ్చి స్వేచ్ఛగా బతకడానికి తమవంతు సహకారం అందిస్తామని పోలీసు శాఖ పిలువునివ్వడంతో వారు స్వచ్ఛందంగా లొంగిపోయారని తెలిపారు. వారిపై ఎటువంటి కేసులు లేకుండా విడిచిపెడతామని చెప్పారు. విలేఖరుల సమావేశంలో ఎస్ఐ అరుణ్‌కిరణ్‌తోపాటు సీఆర్‌పీఎఫ్ 198జీ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రోషన్‌లాల్, ఏఎస్ఐ ఎన్.భాస్కరరావు వున్నారు.

బస్సులో బాంబు పేలుడుపై దర్యాప్తు



అవశేషాలు సేకరించిన స్క్వాడ్

ఒక ప్రయాణికుడిని విచారిస్తున్న పోలీసులు

బాంబ్ స్క్వాడ్ సేకరించిన అవశేషాలు

అనంతగిరి రూరల్, ఆగస్టు 2: విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన ఆర్టీసీ బస్సులో బాంబు పేలిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాడేరు డీఎస్పీ మహేంద్ర నేతృత్వంలో బుధవారం ఉదయం బాంబ్ స్క్వాడ్, క్లూస్‌టీమ్, సీఐటీ ప్రతినిధులు సంఘటనా స్థలంతో పాటు అనంతగిరి పోలీస్ స్టేషన్ వద్ద నిలిపివుంచిన బస్సులో బాంబు అవశేషాలను సేకరించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా బాంబు పెట్టారా, లేక రాళ్లు పేల్చే పేలుడు పదార్థాలు బస్సులో తరలిస్తుండగా ప్రమాదవశాత్తూ పేలుడు సంభవించిందా అన్న దానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అయితే బాంబ్ స్క్వాడ్ సేకరించిన వాటిలో బైండింగు వైరు, చిన్నపాటి బ్యాటరీ లభించడంతో పేలింది నాటుబాంబేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అసలు బాంబును బస్సులో తీసుకువెళుతున్నది ఎవరు?, అనుకోకుండా పేలిందా లేక ఉద్దేశపూర్వకంగానే పేల్చారా, పేలిస్తే ఏ లక్ష్యంతో...అనే వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. ఇందుకు కాస్త సమయం పడుతుందని డీఎస్పీ మహేంద్ర అన్నారు. అయితే బస్సులో బాంబు పేలుడు ఘటన మండల వాసుల్లో ఆందోళన రేకెత్తించింది. సంఘటనపై పోలీసులను తహశీల్దార్ జయప్రకాశ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తులో డీఎస్పీతో పాటు అరకులోయ సీఐ వెంకునాయుడు, అనంతగిరి పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్ హెచ్‌సీ కేఎస్ఎస్ కుమార్, పీసీ సత్యనారాయణ, క్లూస్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. కాగా ఈ పేలుడుకు సంబంధించి బస్సులో ప్రయాణిస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తిని విచారిస్తున్నట్టు తెలిసింది.

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటొ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ

టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్

వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే

ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)

అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు

ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న

దరఖాస్తు ఫీజు: రూ.500

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8

చిరునామా: Medical Director, GTB Hospital, Delhi

వెబ్‌సైట్: http://www.delhi.gov.in

రాజ్యసభ సెక్రటేరియెట్

రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 115

పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)

అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.

వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ప్రొబెషన్: రెండేళ్లు

ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా

ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం

దరఖాస్తు ఫీజు: రూ.300


ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18


వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile		Laptop
+ 25%		– 15%
	+5%	
[5–(–15)] = 20%		[25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a - 14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a - 12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a + 27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 \quad = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

వేలంలోనూ మాన్సాస్‌కు అన్యాయం?

... మొదటి పేజీ తరువాయి

నష్టం వాటిల్లిందనే ప్రచారం జరిగింది. అలాగే విజయనగరంలోని రామారాయుడు రోడ్డు మార్గంలో 1400 గజాల స్థలాన్ని విక్రయించారని, అందులోనూ సుమారు రూ.మూడు కోట్ల మేరకు తక్కువకే భూమిని కట్టబెట్టారనే విమర్శలున్నాయి. కమర్షియల్‌గా విలువైన ఆ భూమి మరింత ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం వున్నా రూ.4.2 కోట్లకు విక్రయించారు.

చిప్పాడ ప్లాట్ వన్‌లో 29.5 ఎకరాలకు ఎకరా రూ.40.30 లక్షలకు విక్రయించగా రూ.11.88 కోట్ల ఆదాయం లభించింది. ప్లాట్ నంబర్ 2లో 14 ఎకరాలు..40.40 లక్షలు చొప్పున విక్రయించగా రూ.5.65 కోట్ల ఆదాయం లభించింది. అలాగే ప్లాట్ నంబర్‌ల 3లో 13.76 ఎకరాలకు.. ఎకరా రూ.40.50 లక్షలు చొప్పున రూ.5.57 కోట్లు ఆదాయం వచ్చింది. ప్లాట్ నంబర్ 4లో 14 ఎకరాలకు ఎకరా రూ.40.50 లక్షలు చొప్పున విక్రయించగా, రూ.5.67 కోట్లు లభించాయి. ప్లాట్ నంబర్ 5లో 11.59 ఎకరాలు..రూ.కోటి లక్ష చొప్పున అమ్ముడైంది చిప్పాడలో అత్యధికంగా ఆ ప్లాట్‌లోని భూమికే ధర పలికింది. రూ.11.70 కోట్ల ఆదాయం ఈ భూమి నుంచే లభించింది. ఇక ఆనందపురం మండలం బాకూరుపాలెంలోని ప్లాట్ నంబర్ 1, 2లలో 18.54, 12.59 ఎకరాలను విక్రయించగా ఎకరం రూ.42.10 లక్షలు చొప్పున ధర పలికింది.

బహిరంగ వేలం ద్వారా విక్రయించి వుంటే..

ఈ భూములను రియల్ బూమ్ వున్న సమయంలో విక్రయించినందు వల్ల ఇంకా ఎక్కువ ఆదాయం లభించాలన్నది ఈ రంగంలో నిపుణుల వాదన. బహిరంగ వేలం ద్వారా విక్రయించి వుంటే కోట్ల రూపాయల అదనపు ఆదాయం దక్కేదని పేర్కొంటున్నారు. ఈ వేలం నిర్వహించడం వల్ల, తగినంత ప్రచారం లేక మార్కెట్ విలువ కన్నా తక్కువ వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. నోట్ల రద్దు తర్వాత మాత్రమే రియల్ రంగం కుదేలైందని, అంతకుముందు ఆయా భూములకు మంచి విలువే వుండేదని చెబుతున్నారు.

చేతులు మారిన భూములు..

ఆయా భూముల్లో కొందరు అధికార పార్టీ నేతలు చక్రం తిప్పారు. ఇతర ప్రాంతాలకు చెందిన పెట్టుబడిదారులతో భూములను పోటీ లేకుండా సొంతం చేసుకుని, తర్వాత కొన్ని భూములు ఇతరులకు విక్రయించేశారు. ఇలా కొన్ని భూములు ఇప్పటికే చేతులు మారిపోయినట్టు సమాచారం. తక్కువ ధరకు దక్కడంతో భారీగానే లాభాలు ఆర్జించినట్టు తెలుస్తోంది.

మంచి ఆదాయమే..

ఆయా భూముల ద్వారా లభించిన ఆదాయంలో అంత వ్యత్యాసం లేదని కొందరు దేవాదాయ శాఖ సిబ్బంది అభిప్రాయపడుతుండగా, మరికొందరు పూర్తిగా విభేదిస్తున్నారు. చిన్న ప్లాట్లుగా ఆయా భూములను విభజించి విక్రయిస్తే..భారీగా ఆదాయం సమకూరుతుందని, ఎకరాల్లో విక్రయించినప్పుడు ఆ స్థాయిలో ఆదాయం రాకపోవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ వ్యవహారంలో భారీగా చేతులు మారినందునే ప్రక్రియను గుట్టుచప్పుడు కాకుండా పూర్తి చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మార్కెట్ ధరకన్నా..ఎకరాపై ఎలా లేదన్నా రూ.10 నుంచి రూ.15 లక్షలు తక్కువకే ఆయా భూములు దక్కించుకున్నారని మెజారిటీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆనందపురం బాకూరుపాలెంలో మాన్సాస్‌కు చెందిన భూములను ఆనుకుని ఏడాదిన్నర క్రితం ఎకరా రూ.72 లక్షలు పలికిందని చెబుతున్నారు. ఈ లెక్కన ఒక్కో ఎకరాకు రూ.30 లక్షలు తగ్గినట్టు అవుతోంది. ఇప్పుడు అవే భూములు చదును చేశాక రూ.1.10 కోట్లకు అడుగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఏదిఏమైనా ఈ వ్యవహారంలో మాన్సాస్ ట్రస్ట్‌కు రూ.కోట్లలో నష్టం మాత్రం వాటిల్లిందని మాత్రం పక్కాగా చెబుతున్నారు.

ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా

ఒకరి మృతి, పది మందికి తీవ్ర గాయాలు



లోయలోకి బోల్తా కొట్టిన వ్యాన్

అనంతగిరి : మండలంలోని కాశీపట్నం-ఎన్‌ఆర్‌పురం ఘాట్ రోడ్డులో బుధవారం వ్యాన్ లోయలోకి బోల్తా కొట్టడంతో ఒకరు మృతి చెందగా పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...కాశీపట్నంలో ప్రతి బుధవారం వారపు సంత జరుగుతోంది. ఈ సంతకు ఎన్‌ఆర్‌పురం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల గిరిజనులు అటవీ ఫలసాయాలు తీసుకు వచ్చి విక్రయిస్తుంటారు. మధ్యాహ్నం వారానికి సరిపడా నిత్యావసరసరుకులు కొనుగోలుచేసి, తిరిగి ప్రయాణమవుతారు. ఈ మేరకు కాశీపట్నం నుంచి ఎన్‌ఆర్‌పురం పంచాయతీకి 12మంది గిరిజనులు బొలేరో మినీ వ్యాన్‌లో సంత నుంచి వస్తుండగా మైకా టర్నింగ్ సమీపంలో వ్యాన్ అదుపు తప్పి లోయలోకి బోల్తా కొట్టింది. దీంతో గుత్తావు గుడ్డి గ్రామానికి చెందిన కోటపర్తి చొప్పమ్మ (45) అక్కడికక్కడే మృతి చెందగాకొత్తవలస గ్రామానికి చెందిన సోమెల రంగయ్య, కోటపర్తి గ్రామానికి చెందిన కోటపర్తి చిట్టయ్య, డెంజాని వలసకు చెందిన జన్నిరవి,పెదకోటపర్తికి చెందిన సోమెల పోలమ్మ, పెద్దూరుకి చెందిన సీతమ్మ, జన్ని పిచ్చయ్య, జన్ని పెంటయ్య, రాజీక్యాంపునకు చెందిన శిరగం సోములమ్మ, మద్ది లచ్చమ్మ, గొడుడుమామిడికి చెందిన రాజమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని 108 వాహనంలో శృంగవరపుకోట కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీ సులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రమాదం జరిగే సమయం లో ఎన్‌ఆర్‌పురం పంచాయతీలోచిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు భీమవరం పీహెచ్‌సీ సిబ్బంది అక్కడే ఉండడంతో తక్షణమే క్షతగాత్రులకు వైద్యం చేయగలిగారు. కాగా మరో అర గంటలో స్వగ్రామానికి చేరుకొనేలోపు మృత్యువు ఇలా కబలించిందని కోటపర్తి చొప్పమ్మ బంధువులుకన్నీటి పర్యాంతమవుతున్నారు.

సిటీ డైరీ

- ఉదయం 10:30 గంటలకు ద్వారకానగర్‌లో ఐ ఫ్లాయి అకాడమీ నో డ్రగ్స్ క్యాంపెయిన్
- సాయంత్రం 6.30 గంటలకు ప్రేమ సమాజంలో విశాఖ నాటక పరిషత్ ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ జయంతి సభ
- సాయంత్రం 6 గంటలకు లలిత పీఠంలో విశాఖ సాహితి సెమినర్
- ఉదయం 10:30 గంటలకు రైల్వే డీఆర్‌ఎం కార్యాలయం వద్ద సీఐటీయూ ధర్నా
- ఉదయం 9:30 గంటలకు జీవీఎంసీ మెయిన్ గేట్ వద్ద కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ధర్నా
- ఉదయం 9:30 గంటలకు పూర్ణామార్కెట్ వద్ద ఏఐటీయూసీ ధర్నా
- ఉదయం 10 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీ ఉపాధ్యాయుల సంఘం ధర్నా

హైదరాబాద్ టూ విశాఖ రూ. 16,821

... మొదటి పేజీ తరువాయి

ధర పెట్టాల్సి వస్తుంది. అలాంటి సమయాల్లోను విశాఖ-హైదరాబాద్‌లకు రూ.7 వేలు నుంచి రూ.8 వేలకు టిక్కెట్ లభించేది. కానీ గత వారం రోజుల పరిస్థితిని గమనిస్తే టిక్కెట్ల ధరలు దారుణంగా పెరిగిపోయాయి. రూ.10 వేలు పైనే పలికాయి. జూలై 27వ తేదీన హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రావడానికి ఇండిగో 11.20 గంటల విమానానికి టిక్కెట్ రూ.10,382 పలికింది. సాయంత్రం 5.25 గంటల విమానానికి రూ.16,821కి పెరిగిపోయింది. అదేరోజు స్పైస్ జెట్ విమానంలో రాత్రి 7.20 గంటల టిక్కెట్ రూ.11,200 పలికింది. 28వ తేదీన విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లడానికి యత్నిస్తే...రాత్రి 7.05 గంటల ఇండిగో విమానానికి రూ.16,473 తీసుకున్నారు. రాత్రి 8.40 గంటల విమానానికి రూ.9,655 ధర పలికింది. ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ నుంచి విశాఖపట్నం రావడానికి సాయంత్రం 4.50 గంటల ఇండిగో విమానానికి రూ.16,821 చొప్పున టిక్కెట్ విక్రయించారు. అదేరోజు రాత్రి 7.20 గంటల స్పైస్‌జెట్ విమానానికి రూ.10,005కు టిక్కెట్లు ఇచ్చారు. ఈ నెల 4వ తేదీన విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి బుధవారం సాయంత్రం రూ.11,253 టిక్కెట్ ధర పలుకుతోంది. అదే 5వ తేదీకి అయితే రూ.13,757గా చెబుతున్నారు. రెండు రోజుల ముందు ప్రయాణం నిర్ణయించుకున్నా ఇంత రేట్లు ఏమిటని ప్రయాణికులు కళ్లు తేలేస్తున్నారు. కేవలం గంట ప్రయాణానికి రూ.10 వేలకు పైగా వసూలు చేయడాన్ని ప్రయాణికులు వ్యతిరేకిస్తున్నారు. ఈ ధరలతో పోల్చుకుంటే విశాఖపట్నం నుంచి సింగపూర్, శ్రీలంక దేశాలకు వెళ్లడానికి రూ.6 వేలకే టిక్కెట్ లభిస్తోంది. విదేశీయానం కంటే దేశీయ ప్రయాణమే ప్రియంగా వుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డిమాండ్ వున్న మార్గాల్లో విమానాలు నడపాలి



ఇండిగో విమాన సంస్థ ఇటీవల కొన్ని సర్వీసులను నిలిపేసింది. విశాఖపట్నం నుంచి రోజూ సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్‌కు వెళ్లే సర్వీసును రద్దు చేసింది. దాంతో అటు నుంచి వచ్చే సర్వీసు కూడా రద్దయింది. దాంతో ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయి టిక్కెట్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అలాగే ఢిల్లీ నుంచి విశాఖకు సాయంత్రం 6.30 గంటలకు నడిపే సర్వీసును కూడా ఇండిగో రద్దు చేసింది. దీంతో ఢిల్లీ వెళ్లిన వారు రాత్రికి అక్కడే వుండి మరుసటి రోజు మరొక విమానంలో విశాఖపట్నం రావలసి వస్తోంది. డిమాండ్ వున్న మార్గాల్లో అదనపు విమాన సర్వీసులు ఏర్పాటుచేస్తే ఇలా అధిక ధరలు పెట్టి టిక్కెట్లు కొనుక్కునే బాధలు వుండవని, కేంద్ర పౌర విమానయాన శాఖ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నరేష్‌కుమార్ కోరారు.

ఓ.నరేష్‌కుమార్,
ఏపీ విమాన ప్రయాణికుల సంఘం, ఉపాధ్యక్షులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?




ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తు న్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత
మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)
తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్
సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




జాతీయత
ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1




విద్య
కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ
(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం
స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా అనంత ఆహారం ఉన్నవాళ్లు - 30
అనారోగ్యకర ఆహారం తీసుకునేవాళ్లు - 50
స్వల్ప సమయంలో ఆహారం దొరకనివాళ్లు - 20
పోషకాహార లోపంతో ఉన్న వాళ్లు / ఆకలి అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ
స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత
అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్
విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24

నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమను కున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గభాభూ ....
2. లఅస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 2 నుంచి నవంబర్ 19 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఉన్నాయి.
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : ఖాళీలు లేవు.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 2, 4, 5, 7, 8, 10, 14, 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	33.0	25.0
విమానాశ్రయం	35.4	24.8

గురువారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ బుధవారం ఉదయం 7.30 గంటలకు 71, ఎయిర్ పోర్టులో 67, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 66, ఎయిర్‌పోర్టులో 74 శాతంగా నమోదైంది.

ముగ్ధమనోహరంగా ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

- 'శ్రీమతి విశాఖ' టాప్ 15 మంది మహిళలకు సన్మానం
- క్యాట్‌వాక్, నృత్యాలు, ఆటపాటలు, ఫ్యాషన్ డ్రెస్‌లతో అలరించిన మహిళామణులు



వేదికపై అలరించిన మహిళలు



క్యాట్‌వాక్‌లో పాల్గొన్న అతివలు

జగదాంబ సెంటర్ : నగరంలోని ఓ హోటల్‌లో కార్యేషు ఈవెంట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఫ్రెండ్‌షిప్ డే విశిష్టతను తెలిపేలా ప్రదర్శనలు ఇచ్చారు. తమ కట్టుబొటు, హావభావాలతో ఆకట్టుకున్నారు. యువతులు క్యాట్‌వాక్ నిర్వహించి హోయలొలికించారు. నృత్యాలు, ఆటపాటలు, ఫ్యాషన్ డ్రెస్ పోటీల్లో పాల్గొని సరదాగా గడిపారు. ఈ సందర్భంగా 'శ్రీమతి విశాఖ' టాప్‌లో నిలిచిన 15 మందిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు ఒకరితో ఒకరు స్నేహంగా మెలగడం వల్ల వారిలో ఆత్మస్థైర్యం, పరిణితి పెరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో వీటీమ్ ప్రతినిధి వీరూమామ, మాజీ కార్పొరేటర్ పి.సుహాసిని, కారుణ్య సంస్థ ప్రతినిధులు ఇందిరాప్రియదర్శిని, హెతల్, మల్లీశ్వరి, చిన్ను, మను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా హేమంత్‌కుమార్

సీతమ్మధార: భారతీయ జనతా పార్టీ సిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా వి.హేమంత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర చేతుల మీదుగా అందుకున్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హేమంత్ పేర్కొన్నారు.

ఐదు వందల అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



జగదాంబ సెంటర్‌లో ఐదొందల అడుగుల జాతీయ జెండా ప్రదర్శిస్తున్న దృశ్యం

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

జగదాంబ సెంటర్ : జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని టీడీపీ నేత, డాక్టర్ జహీర్ అహ్మద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పింగళి వెంకయ్య జయంతి పురస్కరించుకుని జగదాంబ సెంటర్‌లో మంగళవారం ఐదొందల అడుగుల భారీ జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించారు. శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీర్ అహ్మద్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య సేవలు కొనియాడారు. అమరావతిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసిన నాడే ఆ మహనీయునికి సరైన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీను, డీఎస్ అగర్వాల్, పోతరాజు, ఎంఎస్ హక్కు, ఎంవీ రాజశేఖర్, జానకిరావు, సూరాడ అప్పారావు, దూడరాజు, అధిక సంఖ్యలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్యకు నివాళి అర్పిస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్ తదితరులు

బొజ్జ గణపయ్య విగ్రహాలు సిద్ధం

- రంగుల హంగులతో ఆకట్టుకుంటున్న పెద్ద బొమ్మలు
- వీధి ఉత్సవాలకు అనుకూలంగా సిద్ధం చేస్తున్న కళాకారులు

ఆరిలోవ: ఓ వైపు పర్యావరణ హితం కోసం మట్టి వినాయకులనే వాడండని పలు సంస్థలు నినదిస్తున్నా రంగుల హంగులున్న విగ్రహాలపై ఇంకా భక్తులకు నమ్మకం పోలేదు. ముఖ్యంగా ఇళ్లలో చేసే పూజ కోసం ఎక్కువ మంది మట్టి విగ్రహాలనే వాడుతున్నా ఊరు, వీధి ఉత్సవాలకు మాత్రం ఎక్కువ మంది రంగుల విగ్రహాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనేందుకు తయారవుతున్న విగ్రహాలే నిదర్శనం. వినాయక చవితికి ఇంకా మూడు వారాలకు పైగా సమయం ఉన్నా అప్పుడే బొజ్జగణపయ్యలు పూజలకు సిద్ధమైపోయారు. గ్రామాలు, నగర వీధుల్లో భారీస్థాయిలో నిర్వహించే ఉత్సవాల కోసం తయారీదారులు వివిధ రకాల విగ్రహాలను సిద్ధం చేసి రంగులద్దుతున్నారు. వినాయక విగ్రహాల తయారీలో రాజస్థాన్ కళాకారులది ప్రత్యేక శైలి. గత కొన్నేళ్లుగా వీరు నగరంలో విగ్రహాల తయారీ చేపడుతున్నారు. పండగకు మూడు నెలల ముందే వీరు నగరానికి చేరుకుని వివిధ మోడళ్లలో విగ్రహాలు తయారు చేస్తారు. కొందరు ఉత్సవ నిర్వాహకులు ముందుగా వచ్చి తమకు కావాల్సిన మోడల్ విగ్రహం నమూనా ఇచ్చి అడ్వాన్స్ ఇచ్చి వెళుతుంటారు. కొన్ని డిమాండ్ మేరకు కళాకారులే రూపొందించి సిద్ధం చేస్తారు. గత ఏడాది వరకు నగరంలోని మద్దిలపాలెం, గురుద్వారా తదితర ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ మిగుల స్థలంలో భారీ విగ్రహాలు తయారయ్యేవి. పచ్చదనం పెంపులో భాగంగా జీవీఎంసీ సిబ్బంది ఈ స్థలాల చుట్టూ ఇనుప కంచె వేసి మొక్కలు నాటించడంతో ప్రస్తుతం తయారీదారులు నగర శివారులకు వెళ్లిపోయారు. రాజస్థాన్ కళాకారుల్లోని కొందరు పాతడెయిరీఫారం వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బొమ్మల తయారీలో తలమునకలై ఉన్నారు. అచ్చులతో ముందు విగ్రహ నమూనాలు తయారుచేసి ఎండాక రంగులు అద్దుతున్నారు. వీరి వద్ద రూ.100 నుంచి రూ.10 వేల విలువ చేసే విగ్రహాలు కూడా ఉండడం గమనార్హం. ప్రస్తుతానికి కొద్దిమంది ఆర్డర్ ఇచ్చిన వారే తప్ప పెద్దగా డిమాండ్ లేకున్నా పండుగ దగ్గరవుతున్న కొద్దీ డిమాండ్ పెరుగుతుందని కళాకారులు తెలిపారు. వినాయక చవితికి రెండు రోజులు ముందు కొనుగోళ్లు జోరుగా సాగుతాయని చెప్పారు. రాత్రిపగలు విగ్రహాలు తరలిస్తారని తెలిపారు.


రంగులద్దుకుని సిద్ధంగా ఉన్న విగ్రహాలు


తయారీలో ఉన్న విగ్రహాలు

- అసంపూర్తి పనులతో ఇబ్బందులు



ఆరిలోవ కాలనీ సెక్టార్-4 దుర్గాబజార్ దగ్గర డ్రైనేజీ ఏర్పాటుకు జీవీఎంసీ అధికారులు పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. డ్రైనేజీ ఏర్పాటుకుగాను పాత డ్రైనేజీకి ఇరువైపులా విస్తరించి సిమెంట్ కాంక్రీటు గట్లు వేసేందుకు రోడ్డు పొడవునా కాలువ తవ్వారు. నెలరోజులైనా పనులు ప్రారంభం చలేదు. ఈ కాలువ వల్ల రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. రోడ్డుమీదకు వెళ్లాలన్నా, రోడ్డునుంచి బజారుకు రావాలన్నా ఈ గోయిలో దిగి తరువాత పైకెక్కి వెళ్లాల్సి వస్తున్నది. పిల్లలు, వృద్ధులు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. తొందరగా పనులు పూర్తిచేయాలని జీవీఎంసీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.

- పాలకొండ తిరుపతిరావు, దుర్గాబజార్

ప్చ్...ఆ మాత్రం బాధ్యత లేకుంటే ఎలా?


రోడ్డుపై వంట చేస్తున్న దృశ్యం

ఆరిలోవ: ప్రజల రాకపోకల సౌకర్యార్థం ప్రభుత్వం లక్షలు ఖర్చుచేసి రోడ్లు వేయిస్తుంది. వాటిని పది కాలాలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే, కానీ కొందరుస్వార్థపరులు తమ సొంత అవసరాల కోసం చేస్తున్న చర్యల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయి. ఉదాహరణకు ఇంట్లో ఏదైనా శుభకార్యక్రమం అయితే రోడ్డుపైనే కొందరు వంటలు చేస్తున్నారు. పైగా కట్టెల పొయ్యలతో వంట చేయడం వల్ల రోడ్డు దెబ్బతింటోంది. బిటుమిన్ (తారు) రోడ్డుపై కట్టెల పొయ్యతో వంట చేస్తే తారు కరిగి రోడ్డు పెచ్చులూడుతుంది. అది క్రమేపీ మిగిలిన రోడ్డు పాడయ్యేందుకు దారితీస్తుంది. ఈ విషయాన్ని కూడా గుర్తించకుండా కొందరు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై చూసిన వారు విమర్శలు కురిపిస్తున్నారు.

శరీర సౌష్టవ పోటీల చాంపియన్ ట్రోఫీ ఆవిష్కరణ

విశాఖపట్నం: వైశాఖి స్పోర్ట్స్ పార్కులో ఈ నెల 13న నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్ ఆఫ్ ది చాంపియన్ కప్‌కు సంబంధించి ట్రోఫీని ఆవిష్కరణను బుధవారం వైశాఖి స్పోర్ట్స్ పార్కు వేములవల్లి కళాక్షేత్రంలో ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మనుబాడీ కేర్ జిమ్ అధినేత మను మాట్లాడుతూ ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మంది బాడీ బిల్డర్లు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ పోటీలకు ఆర్థిక సహాయం అందించిన హెల్త్‌కేర్ అధినేత రామకిషోర్, కె.రామకృష్ణంరాజు, చాగంటి శ్రీనివా సరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్రమణ్యం, వైశాఖీస్పోర్ట్సు పార్కు అధ్యక్ష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ట్రోఫీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

ఆవు దూడను ఢీకొట్టిన ఆటో

ఆరిలోవ: విమ్స్ వైద్యశాల గేటుకు సమీపంలో జాతీయ రహదారిపై ఆవుదూడను ఓ ఆటో ఢీకొట్టడంతో మూగజీవి తీవ్రంగా గాయపడింది. రోడ్డుపై సంచరిస్తున్న దూడను నగరం నుంచి తగరపువలస వైపు వెళ్తున్న ఆటో అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో రోడ్డుపై తుళ్లిపడి గాయపడింది. వెంటనే పోలీసులు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాతడెయిరీఫారం వైద్యుడు డాక్టర్ గణేష్ వెంటనే వచ్చి ఆవు దూడకు చికిత్స అందజేశారు

తెలుగు మాధ్యమం అవసరం

విశాఖపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని, ఈ అయోమయ పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుకు ఎస్ఎఫ్‌పీటీవో, జేఏసీటీవో ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా ఎత్తివేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఎస్ఎంసీహెచ్ విద్యార్థులు సమస్యను మంగళవారం తన దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడానన్నారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణతో ఈ విషయమై చర్చించి విద్యార్థులకున్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

వుడా మాస్టర్ ప్లాన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

భీమునిపట్నం: రాష్ట్రంలో మెట్రోపాలిటన్ సిటీగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖను దృష్టిలో పెట్టుకుని వుడా మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లను తయారుచేసే ప్రక్రియలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోంది. దీనిలో భాగంగా 4 జిల్లాలలో విస్తరించిన వుడా పరిధిలో ఎంపిక చేసుకున్న 50 మండలాల్లో ఈ సేకరణ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా భీమిలి మండలం కాపులుప్పాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. ప్రిపరేషన్ ఆఫ్ మాస్టర్ ప్లాన్ అండ్ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ వీఎంఆర్‌డీఏ-2036 పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపులుప్పాడ ఉపసర్పంచ్ బోర బంగారురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వుడా తరపున డిప్యూటీ సిటీ ప్లానింగ్ అసోసియేట్స్ రాజ్యలక్ష్మి, పృథ్వీ, స్మృతి, తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తికి నిర్వచనం పింగళి వెంకయ్య

విశాఖపట్నం: దేశభక్తికి నిర్వచనం పింగళి వెంకయ్య అని ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జాతీయ జెండా రూపకర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ పింగళి వెంకయ్య 141వ జయంతి సందర్భంగా బుధవారం ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణా విద్యామందిర్‌లో శ్రీశారద కళానికేతన్ ఆధ్వర్యంలో పలువురు పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవ్ మాట్లాడుతూ దేశం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు పింగళి అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ ప్రోద్బలంతో పింగళి జాతీయ జెండాకు రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీవీ సూర్యారావు, శ్రీ శారదా కళానికేతన్ ప్రతినిధులు ఎ.శ్రీనివాసరావు, శంకర్‌నీలు, రమేష్, నాగేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవీజీ రాజు విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

సింహాచలం: ఉత్తరాంధ్ర జిల్లాలోని 104 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా వ్యవహరించి దేవాలయాల మనుగడకు వేలాది ఎకరాల భూములను దారాదత్తం చేసిన దివంగత పీవీజీ రాజు విగ్రహాన్ని సింహగిరిపై ఏర్పాటు చేయాలని అప్పన్న ఆలయ విశ్రాంత పర్యవేక్షణాధికారి పొశర్ల సూర్యనారాయణ ఓ ప్రకటనలో కోరారు.

ఆంధ్రజ్యోతి
విశాఖ దక్షిణం
విశాఖ సిటీ। గురువారం 3 ఆగస్టు 2017



అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 2: దక్షిణ నియోజకవర్గం భివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 15, 31వ వార్డుల్లో రూ.50 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ వార్డు అశోక్‌నగర్‌లో ఏడొందల మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.30లక్షల ప్రత్యేక నిధులు మంజూరైనట్లు చెప్పారు. దొండపర్తి నుంచి డీఆర్‌ఎం కార్యాయం జంక్షన్ వరకు రూ.ఇరవై లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యేకు వచ్చిన వినతుల్లో రోడ్ల సమస్యలు కూడా ఉన్నాయన్నారు. రహదారి పనుల్లో ఎటువంటి నాణ్యత లోపం ఉన్నా సహించేది లేదని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ 15, 31వ వార్డుల నాయకులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, గంట్యాడ శంకరరావు, జి.శాంతకుమారి, గొలగాని వీరారావు, ముక్కి రామకృష్ణ, దువ్వి కాళీప్రసాద్, ఎంఎల్‌ఎన్ రావు, ఎం.రమేష్, డీజీ ప్రసాద్, బీజేపీ నాయకుడు గురుగోవింద్ సింగ్, జోన్-4 కమిషనర్ రమణమూర్తి, ఏఈలు శ్రీరామ్మూర్తి, శిరీష పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

డాబాగార్డెన్స్: డాబాగార్డెన్స్‌లోని మహాత్మాగాంధీ ఉన్నత పాఠశాలలో బుధవారం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జీవీఎంసీ నిధుల నుంచి ఇన్‌స్ట్రుమెంట్‌బాక్సు, గ్రాఫ్, మేప్‌డ్రాయింగ్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటలక్ష్మణరావు విద్యార్థులు వీటిని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేయడం వల్ల వారు ఉత్సాహంగా చదువుకునే వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఈటీ రవికుమార్, గణిత ఉపాధ్యాయులు శివజ్యోతి, రాజేష్, కామేశ్వరి పాల్గొన్నారు.



ఆర్టీసీ ఆర్‌ఎంకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

భీమిలి, తగరపువలస రూట్లలో బస్సుల సంఖ్య పెంచాలి: ఏబీవీపీ

విశాఖపట్నం: భీమిలి, తగరపువలస రూట్లలో బస్సుల సంఖ్య పెంచాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కోరారు. బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖనగరంలోని వివిధ కళాశాలల్లో భీమిలీ, తగరపువలసకు చెందిన అనేక మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వీరు ప్రతి రోజు బస్సుల్లో రాకపోకలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రూట్లలో సిటీ బస్సులు తక్కువగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాయంత్రం సమయంలో కళాశాలలన్నీ ఒకేసారి విడిచిపెడుతున్న కారణంగా బస్సులు నిండిపోతున్నాయన్నారు. ఇంటికి ముందుగా వెళ్లాలన్న ఆతృతతో ఫుట్ బోర్డుపై వేలాడుతూ ప్రయాణం చేస్తుండడంతో ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. గతంలో ఆర్డినరీ బస్సులు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య పెంచడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. అందుకోసం విద్యార్థుల కోసం సాయంత్రం అయిదు నుంచి ఏడు గంటల వరకు అదనంగా బస్సులు నడపాలని కోరారు. ఆర్టీసీ ఆర్‌ఎంను కలిసిన వారిలో ఏబీవీపీ నాయకులు వై.సాయి, లోహిత్, టీఎన్ రాజు, నాయుడు, మూర్తి, పూర్ణ ఉన్నారు.

మానవ జీవితంలో పరిశుభ్రత అవసరం

ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ

పూర్ణామార్కెట్: మానవ జీవితంలో పరిశుభ్రత, స్వచ్ఛత ఎంతో అవసరమని ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ అన్నపూర్ణ అన్నారు. బుధవారం ఏవీఎన్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు స్వచ్ఛతపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు స్వచ్ఛత పక్వాడా అనే కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో 15 రోజులపాటు చేయాలని నిర్దేశించారన్నారు. కార్యక్రమాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయని, ఆగష్టు 15వ తేదీతో ముగుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లంతా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమె బాహ్య, మానసిక స్వచ్ఛతలపై ప్రసగించారు. ఏవీఎన్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ ప్రకాష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఈనెల 2 నుంచి 5 వరకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో కాలేజీ క్యాంపస్‌లోని ల్యాబరేటరీ, లైబ్రరీ, టాయిలెట్స్, ఆడిటోరియం మొదలైనవి శుభ్రం చేయనున్నట్టు చెప్పారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ అన్నపూర్ణ

కళాశాలలో స్వచ్ఛ భారత్

ఏవీఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సీహెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 140 ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొని కళాశాలలోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌ను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలతో విజేతలైన విద్యార్థులు

'ఆంగ్ల భాష నైపుణ్యం పెంచుకోవాలి'

డాబాగార్డెన్స్: అస్సాంగార్డెన్స్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం 'ఇంగ్లీష్ క్లబ్ ఏక్టివిటీ' పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు ఆంగ్లంలో తప్పులు సరిదిద్దుకునే అవకాశం, సభా ప్రాంగణం మర్యాదలు తెలుసుకోనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీశాంతి అన్నారు. విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రతీ తరగతి నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారి తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించామన్నారు. అనంతరం వారి సమక్షంలో విజేతలైన వారికి ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. విద్యార్థులను ఆంగ్లం భాషపై మక్కువ కలిగేలా నిరంతరం కృషి చేస్తున్న ఆంశంపై పాఠశాల, ఉపాధ్యాయులపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోనల్ డీన్ వసంత, డివిజనల్ డీన్ రవిప్రసాద్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేశభక్తికి నిర్వచనం పింగళి

సీతంపేట : దేశభక్తికి నిర్వచనం పింగళి వెంకయ్య అని ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జాతీయ జెండా రూపకర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ పింగళి వెంకయ్య 141వ జయంతి సందర్భంగా బుధవారం ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణా విద్యా మందిర్‌లో శ్రీశారద కళానికేతన్ ఆధ్వర్యంలో పలువురు పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవ్ మాట్లాడుతూ దేశం కోసం సర్వం ధారపోసిన మహానీయుడు పింగళి అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ ప్రోద్బలంతో పింగళి జాతీయ జెండాకు రూపకల్పన చేశారని గుర్తు చేశారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో డీవీ సూర్యారావు, శారదా కళానికేతన్ ప్రతినిధులు ఎ.శ్రీనివాసరావు, శంకర్‌నీలు, రమేష్, నాగేశ్వరీదేవి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సుధాకర్

'ర్యాగింగ్‌ను సహించేదిలేదు'

మహారాణిపేట: ర్యాగింగ్‌కు పాల్పడడం ఎట్టి పరిస్థితిల్లోనూ సహించేది లేదని ఆంధ్రవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ. సుధాకర్ అన్నారు. బుధవారం ఆంధ్రవైద్య కళాశాల్లో న్యాయాధికారులు, పోలీసుఅధికారులతో యాంటీ ర్యాగింగ్ మీటింగ్‌లు నిర్వహించారు. సీనియర్ వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ వంటివాటిని సహించేదిలేదని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ పాపారావు, డిస్ట్రిక్ లీగల్ సెల్ సభ్యుడు కె మురళీధర్, సివిల్ జడ్జి దామోదర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ రాయితీ ఎత్తివేత దుర్మార్గపు ఆలోచన

- సీపీఎం, సిటు నేతల ఆగ్రహం



నిరసన తెలుపుతున్న సీపీఎం, సిటు నేతలు

కంచరపాలెం : పేదలకు అందించే వంట గ్యాస్‌పై రాయితీ ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచన దుర్మార్గమని కంచర పాలెం జోన్ సీపీఎం, సిటు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ ఎత్తివేత నిర్ణయంపై బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక బీఎన్‌ఆర్ భవనం నుంచి ర్యాలీ ప్రారంభించి ఊర్వశి జంక్షన్ మీదుగా కంచరపాలెం మెట్టు వద్దకు చేరింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ అధికారం చేపట్టాక అన్ని వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలు బతకలేని పరిస్థితి ల్లో ఉన్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు గ్యాస్ ధరను పెంచి పేదల నడ్డి విరిచిందన్నారు. వంట గ్యాస్‌పై ప్రభుత్వం భరించాల్సిన రాయితీని ఎత్తివేసి కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం కొమ్ము కాస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, బి.పద్మ, ఒమ్మి అప్పారావు, సింహాచలం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తెరిస్తే ఉద్యమం ఉధృతం



కంచరపాలెం : నిరసన చేపట్టిన రవీంద్రనగర్ వాసులు



తాటిచెట్లపాలెం : నిరసన తెలుపుతున్న మహిళలు

కంచరపాలెం : స్థానిక ఊర్వశి జంక్షన్ వద్ద రవీంద్ర నగర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలంతా ఏకమై ఎంతటి దీక్షకైనా సిద్ధంగా ఉన్నామని స్థానికులు హెచ్చరించారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటామన్నారు. దాదాపు నెల రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దుకాణాన్ని తెరిస్తే సహించబోమని మహిళలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

అలాగే 35వ వార్డులోని కొత్త రెడ్డికంచరపాలెంలో ముత్యమాంబ గుడికి ఎదురుగా ఏర్పాటు చేస్తున్న మోనార్క్ వైన్స్‌ను వ్యతిరేకిస్తూ స్థానిక మహిళలు బుధవారం ఆందోళనను ఉధృతం చేశారు. తక్షణమే దుకాణాన్ని వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. గుడికి ఎదురుగా ఇరుకు సందులో దుకాణాన్ని ఏర్పాటు చేయడం వల్ల నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : కైలాసపురంలోని సంతోషినగర్‌లో జనవాసాల మధ్య మద్యం షాపు అనుమతించవద్దని బుధవారం ఐద్వా ప్రతినిధులు, స్థానికులు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఐద్వా ప్రతినిధి ఆర్ఎన్ మాధవి మాట్లాడుతూ జనవాసాల మధ్య విచ్చలవిడిగా దుకాణాలకు అనుమతి ఇచ్చి మహిళలకు తీవ్ర ఇబ్బంది గురిచేయడం అన్యాయం అన్నారు.సాయంత్రం కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో సంతోష్‌నగర్ కాలనీ అధ్యక్షుడు అర్జునరావు, ధర్మారావు, కాళీస్, డి.పద్మ, నిషా, భవానీ, జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తికి నిర్వచనం పింగళి



విద్యార్థులతో ఎమ్మెల్సీ మాధవ్, ద్రోణంరాజు శ్రీనివాస్ తదితరులు

సీతంపేట : దేశభక్తికి నిర్వచనం పింగళి వెంకయ్య అని ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జాతీయ జెండా రూపకర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ పింగళి వెంకయ్య 141వ జయంతి సందర్భంగా బుధవారం ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణా విద్యా మందిర్‌లో శ్రీశారద కళానికేతన్ ఆధ్వర్యంలో పలువురు పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవ్ మాట్లాడుతూ దేశం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు పింగళి అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ ప్రోద్బలంతో పింగళి జాతీయ జెండాకు రూపకల్పన చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీవీ సూర్యారావు, శ్రీ శారదా కళానికేతన్ ప్రతినిధులు ఎ.శ్రీనివాసరావు, శంకర్‌నీలు, రమేష్, నాగేశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషలో ప్రావీణ్యం పొందాలి

సీతంపేట : విద్యార్థులు తెలుగుతో పాటు ఆంగ్లభాషలోనూ రాణించాలని, అప్పుడే అన్ని రంగాల్లో సులభంగా లక్ష్యం సాధించవచ్చని రవీంద్రభారతి పాఠశాల నార్త్ ఆంధ్రా జోన్ డీన్ జీఆర్ వసంత పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో ఆంగ్లభాషా మాసోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు ఇంగ్లీష్‌లో క్విజ్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఇంగ్లీష్ క్లబ్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, స్కూల్ ప్రధానాచార్యులు ఎన్వీ రమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాధవధార : జీవీఎంసీ 38వ వార్డు పరిధిలోని తెన్నేటినగర్, వర్మ కాంప్లెక్స్ ఏరియా, అయ్యప్ప నగర్, స్పెన్సర్స్ స్టోర్స్ పరిసర ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ జోన్-2 (ఆపరేషన్స్) డీఈ పిల్లా సీతారాంబాబు చెప్పారు. మురళీనగర్‌లోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఐడీపీఎస్ పనుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి 4 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

శరీర సౌష్టవ పోటీల చాంపియన్ ట్రోఫీ ఆవిష్కరణ



ట్రోఫీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్

మురళీనగర్ : వైశాఖి స్పోర్ట్స్ పార్కులో ఈ నెల 13న నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్ ఆఫ్ ది చాంపియన్ కప్‌కు సంబంధించి ట్రోఫీని ఆవిష్కరణను బుధవారం వైశాఖి స్పోర్ట్స్ పార్కు వేములపల్లి కళాక్షేత్రంలో ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మనుబాడీ కేర్ జిమ్ అధినేత మను మాట్లాడుతూ ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 200 మంది బాడీ బిల్డర్లు పాల్గొంటున్నట్టు తెలిపారు.

ఈ పోటీలకు ఆర్థిక సహాయం అందించిన హెల్త్‌కేర్ అధినేత రామకిషోర్, కె.రామకృష్ణరాజు, చాగంటి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్రమణ్యం, వైశాఖీస్పోర్ట్సు పార్కు అధ్యక్ష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

మురళీనగర్ : జీవీఎంసీ 38వ వార్డు మురళీనగర్ సెక్టర్-8లో కల్వర్టు నిర్మాణానికి బుధవారం బీజేపీ వార్డు అధ్యక్షుడు ఒమ్మి నారాయణరావు, జోన్-4 ఇంజనీరింగ్ ఏఈ గుప్తా శంకుస్థాపన చేశారు. సుమారు రూ.6 లక్షలతో ఈ కల్వర్టు నిర్మించనున్నట్టు జీవీఎంసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ గుప్తా, బీజేపీ నాయకులు పాండ్రంగి నాయుడు, పి.కృష్ణవేణి, అచ్చారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు వినతిపత్రం అందిస్తున్న ఎఫ్‌ఏపీటీవో సంఘాల ప్రతినిధులు

తెలుగు మాధ్యమం అవసరం


సీతమ్మధార : ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని, ఈ అయోమయ పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుకు ఎఫ్‌ఏపీటీవో, జేఏసీటీవో ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా ఎత్తివేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్ఎంసీహెచ్ విద్యార్థులు సమస్యను మంగళవారం తన దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడానన్నారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణతో ఈ విషయమై చర్చించి విద్యార్థులకున్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

మహిళ మృతదేహం



తాటిచెట్లపాలెం : జ్ఞానాపురం రైల్వే స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి వున్న మహిళను కేజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గత నెల 1న మృతి చెందింది. మృతురాలికి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే సంప్రదించాలని కంచరపాలెం ఎస్ఐ పి.సూర్యనారాయణ తెలిపారు. సదరు మహిళ అప స్మారక స్థితిలో ఉన్నపుడు వివరాలు ఆరా తీయగా తన పేరు మౌనిక (27), నెల్లూరు వాసి అని చెప్పిందని ఎస్ఐ తెలిపారు. ఆమెకు సంబంధించిన మరే వివరాలు తెలియరాలేదన్నారు. మృతురాలి కుడి చేతిపై 'అమ్మ', 'హెచ్‌ఆర్' అనే పదాల పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించామని, నెల రోజులనుంచి ఆమెకు సంబంధించిన వారి కోసం ఎదురు చూస్తున్నామని ఎస్ఐ చెప్పారు. ఎవరైనా బంధువులు ఉంటే వెంటనే తను సంప్రదించాలని కోరారు.

తాగునీరు వృథా



వాల్వ్ వద్ద లీకై వృథాగా పోతున్న తాగునీరు

సీతమ్మధార : టీపీటీ కాలనీలో అభయాంజనేయ స్వామి ఆలయం పక్కన గల మంచినీటి సరఫరా వాల్వులో మంచినీరు వృథాగా పోతున్నది. నాలుగు రోజుల క్రితం మంచినీటి వాల్వు వద్ద పైపులైన్ పగిలిపోవడంతో ఆలయం ఎదురుగా రోడ్డు పగిలిపోయి కుంగిపోయింది. దీంతో నీరు వృథా అవుతున్నది. రోడ్డు మీద మట్టిని తొలగించకపోవడం, పనులు చేపట్టకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

● అప్రకటిత విద్యుత్‌కోతలతో అవస్థ

జీవీఎంసీ 55వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో ఎప్పటి కప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా సరఫరా నిలిపివేస్తున్నారు. పగటి వేళల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం వల్ల విద్యుత్ ఆధారిత గృహోపకరణాలేవీ పనిచేయక గృహిణులు అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల ఏసీలు, కూలర్లు, ఫ్యాన్‌లు పని చేయక కాలనీవాసులు తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్నారు. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఈ విషయమై సంబంధిత ఏఈకి ఫిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- కేయూఎన్ మూర్తి, దేశపాత్రునిపాలెం

కొత్తకాలనీలో వసతుల లేమి

కానరాని కాలువలు, ఇళ్ల మధ్యే మురుగునీరు

అరకొర వీధి రోడ్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు


కొత్తకాలనీ వ్యూ

పరవాడ: మేజర్ పంచాయతీ పరవాడ పరిధిలోని కొత్త కాలనీ వాసులు అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి పదిహేనుళ్లు కావస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో మౌలిక వసతలు లేవు. సుమారు వెయ్యి మంది జనాభా ఉన్న ఈ కాలనీలో పూర్తిస్థాయిలో రోడ్లు, కాలువలు లేవు. వాడుక నీరంతా ఇళ్ల మధ్యే నిల్వ ఉండిపోతుంది. వీధి రోడ్లు రాళ్లు తేలి అధ్వానంగా మారడంతో కనీసం నడవ లేని పరిస్థితి దాపరించింది. వర్షాకాలంలో ఇళ్లు విడిచి బయటకు రాలేని పరిస్థితి. ఇక వీధి లైట్ల నిర్వహణ దారుణమని, లైట్లు ఎప్పుడు వెలుగుతాయో. ఎప్పుడు వెలగవో చెప్పలేమని స్థానికులు అంటున్నారు. వీధి కుక్కలు ఆగడాలు ఈ సమస్యలకు అదనమని పలువురు వాపోతున్నారు. ఆయా సమస్యలతో ఏళ్ల తరబడి సతమతమవుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామని హామీలిచ్చిన నాయకులు పత్తా లేకుండా పోయారని మండిపడుతున్నారు. స్థానికంగా వున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.


కాలనీలోని ఓ వీధిలోని రహదారి

ఇబ్బంది పడుతున్నాం



కాలనీలో కాలువల లేవు. ఇబ్బంది పడుతున్నాం. మురుగు నీరంతా ఇళ్ల మధ్యే ఉండిపోతుంది. ఈగలు, దోమలు వృద్ధి చెంది కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి

- అప్పికొండ నాగరాజు

రోడ్లు లేవు



కాలనీ ఏర్పడి 15 ఏళ్లు కావస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో రోడ్లు లేవు. వర్షాకాలంలో ఉన్న రోడ్లన్నీ బురదమయమవుతున్నాయి. కొండ ప్రాంతం కావడంతో రాళ్లపై నడవలేక పోతున్నాం.

- గెడ్డం ముత్యాలమ్మ

మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ కనెక్షన్లు


ఎంఈవో

సబ్బవరం : మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించి గ్యాస్ కనెక్షన్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలని సబ్బవరం ఎంఈవో ఆర్‌ఆర్‌కే నర్సింగరావు తెలిపారు. గృహేతర అవసరాల మినహాయింపు కేటగిరిలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు సంబంధించిన కోడ్, ఆధార్ నెంబర్‌తో హెచ్‌పీసీఎల్, ఐఓసీ, బీపీసీఎల్ వంటి ఏజన్సీలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుతో పాటు చెల్లించవలసిన దరావత్తు సొమ్ము దాతల నుంచి కానీ, లేదా పాఠశాల అవసరాల సొమ్మును కానీ కేటాయించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్డే మీల్స్ నిర్వహిస్తున్న వారంతా వినియోగించుకోవాలని కోరారు.

సబ్బవరంలో సొంతిల్లు లేని కుటుంబాలు 2548

హౌసింగ్ ఏఈ శేఖర్

సబ్బవరం,రూరల్ : సబ్బవరం మండలంలో సొంత ఇల్లు లేని కుటుంబాలు 2548 ఉన్నాయని స్మార్ట్ సర్వేలో తేలిందని హౌసింగ్ ఏఈ శేఖర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సర్వే నిర్ధారణకు గాను తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో/సీడీపీవో అధ్యక్షతన మూడు బృందాలు మండలంలో పర్యటించి గ్రామ సభలు నిర్వహిస్తాయని చెప్పారు. ఈ నివేదిక ఆధారంగా సొంత ఇళ్లు లేనివారికి ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్లు మంజూరు చేసే అవకాశముందన్నారు. ఇప్పటివరకు సబ్బవరం మండలంలో వివిధ పథకాలు కింద ప్రభుత్వం 9,160 గృహాలు మంజూరు చేసిందన్నారు. మండలంలో సుమారు 22 వేలు గృహాలు ఉన్నట్టు నివేదిక ఉందని హౌసింగ్ ఏఈ శేఖర్ తెలిపారు.

సర్వర్ సమస్యతో పింఛన్ల పంపిణీలో జాప్యం

వేపగుంట : సర్వర్ మొరాయింపు సమస్యతలో జోన్ 6 పరిధిలో పింఛన్ల పంపిణీలో జాప్యం నెలకొంటుంది. బుధవారం పంపిణీకి కొంత అంతరాయం ఏర్పడింది. జోన్ 6 పరిధిలోని 7 వార్డుల్లో చురుగ్గా పింఛన్ల పంపిణీ జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేసినప్పటికీ సర్వర్ సక్రమంగా పనిచేయక కొన్ని చోట్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మరికొన్ని చోట్ల ట్యాబ్‌లు కనెక్షన్ సక్రమంగా లేకపోవడం వల్ల కొంత అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఏపీడీ బొజ్జ ప్రసాదరావు సంబంధిత కేంద్రాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అదేవిధంగా సర్వర్ ఇబ్బందులపై ఆయన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం తరువాత కొంత సర్వర్లు అప్‌గ్రేడ్ చేయడంతో కొంతవరకు సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో పింఛను లబ్ధిదారులకు కొంత వేగంగా పింఛన్లు అందజేశారు.

రహదారి విస్తరణలో జాప్యంపై కోటనరవ ప్రజల ఆగ్రహం

● వాహన రాకపోకలను అడ్డుకుని నిరసన తెలిపిన గ్రామస్థులు



కోటనరవలో నిలిచిపోయిన వాహనాలు

నరవ : నరవ జిల్లా పరిషత్ హైస్కూల్ కూడలి నుంచి షీలానగర్ వెళ్లే ప్రధాన రహదారిలో సత్తివానిపాలెం వరకూ నాలుగేళ్ల క్రితం ప్రారంభించిన రహదారి విస్తరణ నేటికీ పూర్తికాలేదు. దీంతో గ్రామస్తులు బుధవారం నిరసనకు దిగారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఈ మార్గంలో వాహన రాకపోకలను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే నరవ నుంచి షీలానగర్ వెళ్లే దారిలో సత్తివానిపాలెం కూడలి వరకూ రహదారి విస్తరణకు 2013లో టెండర్లు ఖరారయ్యాయి. పలు కారణాల వల్ల జాప్యం ఏర్పడి 2014లో పనులు ప్రారంభమయ్యాయి. విస్తరణలో భాగంగా సత్తివానిపాలెం, కోటనరవలో పలు నిర్మాణాలు తొలగించాల్సి రావడంతో పనులు నిలిచిపోయాయి. అయితే ఏడాది క్రితం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. విస్తరణకు ఇబ్బంది లేకుండా నిర్మాణాలు పాక్షికంగా తొలగించి నిర్మాణదారులకు టీడీఆర్‌లు అందజేయడంతో పాటు నష్టపరిహారం చెల్లించాలని ప్రతిపాదించారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అయితే నేటికీ ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. రహదారి పూర్తి శిథిలం కావడం, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో ప్రజలు ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా నేతలు, అధికారులు దృష్టిసారించి రహదారి నిర్మాణం పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

దీపం గ్యాస్ కనెక్షన్ల పంపిణీ


కనెక్షన్ అందిస్తున్న దృశ్యం

నరవ : జీవీఎంసీ 57వ వార్డు పరిధి సత్తివానిపాలెంలో బుధవారం 13 మంది లబ్ధిదారులకు దీపం పథకం గ్యాస్ కనెక్షన్లను వార్డు టీడీపీ అధ్యక్షుడు ఒమ్మి సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నెక్కాల వెంకటరమణ, సతీష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఈసీఎస్ చైర్మన్ 'కొటాన' పదవీకాలం పొడిగింపు

కశింకోట: ఆర్‌ఈసీఎస్ చైర్మన్‌గా కొటాన అప్పారావు పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. 2016 నవంబరు 24న నామినేటెడ్ పద్ధతిపై చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ ఏడాది మే 24తో పదవీకాలం ముగిసింది. కాగా అప్పట్నుంచి నవంబరు 23 వరకు పదవీకాలాన్ని పొడిగించారు.

కమనీయం శ్రీనివాస కల్యాణం



పెందుర్తి : చినముషిడివాడ సప్తగిరినగర్‌లో ఉన్న అలివేలు మంగాదేవి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శ్రీనివాస కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. తొలుత సుప్రభాత సేవతో అమ్మవారు, స్వామి వారిని మేల్కొలిపి, పవిత్ర జలాలతో స్నానమాచరించారు. ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. ముత్యాలపల్లకిలో దేవేరులను ముమ్మార్లు ప్రదక్షిణ గావించారు. పరిణయ ఘట్టాలను వివరిస్తూ రుత్వికులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేసవిని తలపిస్తోన్న విద్యుత్ కోతలు

సబ్బవరం : మండలంలో విద్యుత్ కోతలు వేసవిని తలపిస్తున్నాయి. వేళాపాళా లేకుండా విధిస్తున్న విద్యుత్ కోతల పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో వర్షాలు కురవడం సహజమే. భారీ వర్షం కురిసనప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేయడం సాధారణమే. అయితే సబ్బవరంలో చినకుపడితే సరి సరఫరా నిలిపివేస్తున్నారు. ఇదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే తమ ప్రమేయం లేదని, సింహాచలం హెడ్‌క్వార్టర్లో తీసేస్తున్నారని చెబుతున్నారు. మరోపక్క నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంతుచిక్కని పరిస్థితి..

ఈవిషయమై ఆర్‌ఈసీఎస్ చైర్మన్ కొటాన అప్పారావును ఆంధ్రజ్యోతి వివరణ కోరగా జిల్లాలో సబ్బవరం మండలంలోనే విద్యుత్‌కోతలు అధికంగా ఉన్నాయని, సమస్యకు కారణం అంతుచిక్కడం లేదని అన్నారు. ఈఎల్ఆర్(ఎమర్జన్సీ లోడ్ రిలీఫ్) పేరిట సింహచలం, హైదాబ్రాద్ హెడ్ క్వార్టర్స్‌లో సరఫరా నిలిపివేస్తున్నారని సంబంధిత అధికారులు చెప్పారన్నారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : గౌతమ్‌నంద

-10.45; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఫిదా

- 10.45; 5.45, 1.45; 8.45

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9848212243 ikm.krishnamurty@gmail.com

• కాకానినగర్‌లో మురుగు ప్రవాహానికి ఆటంకం

ఎన్ఏడీ కొత్తరోడ్డు దరి కాకానినగర్ రోడ్డు నంబర్ 10లో డ్రైనేజీ జామ్ అయ్యింది. డ్రైనేజీ గట్లు శిథిలమై ఎక్కడికక్కడే విరిగిపోయి డ్రైనేజీలో పడిపోయాయి. దీంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు దిగువకు పోయేందుకు వీలులేకుండా నిలిచిపోతున్నది. నెలల తరబడి ఇలా మురుగు నిలిచిపోవడం వల్ల ఈ ప్రాంతం అంతా దుర్వాసనతో ఉంటుంది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులు దోమకాట్లకు గురవుతున్నారు. విషయాన్ని జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

– సుబ్రహ్మణ్యం, కాకానినగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 70136 42413

జీవీఎంసీ ఆస్పత్రుల్లో అరకొరగా వైద్యసేవలు


రెడ్‌క్రాస్ నిర్వహణలో ఉన్న జీవీఎంసీ ఆస్పత్రి

- సగానికి తగ్గిన ఔట్ పేషెంట్లు
- నిర్వహణ లోపాలపై స్థానికుల అసంతృప్తి

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో నివసించే పేద ప్రజల కోసం నాడు నిర్మించిన జీవీఎంసీ ఆస్పత్రిలో ఇప్పుడు వైద్యసేవలు కుంటుపడుతున్నాయి. మొన్నటి వరకు ఈ ఆస్పత్రిని జీవీఎంసీ నడిపేది. అయితే ఇటీవల ఈ ఆస్పత్రిని రెడ్‌క్రాస్‌కు అప్పగించారని, అప్పటి నుంచి వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. గతంలో ఈ ఆస్పత్రిలో ఓపీ రోజుకు వందకు పైగానే ఉండేది. ఇప్పుడు యాభై మంది కూడా రావడం ఎంతో కష్టం అవుతున్నది. ఈ ఆస్పత్రిలో ఏ మందులు కూడా సరిగ్గా దొరకడం లేదు. పేరుకు మాత్రం రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. కానీ సేవలు అంతంతమాత్రంగానే లభిస్తున్నాయి. అంతేకాకుండా రెడ్‌క్రాస్ పరిధిలోకి వెళ్లిన తరువాత ఆస్పత్రి కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సకాలంలో వైద్యసేవలు అందించలేకపోతున్నారు. జీతాలు ఇవ్వకపోవడం వలన తాము వైద్యసేవలు ఎందుకు అందించాలని వీరిలో కొంతమంది రోగుల పట్ల ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై అధికారులు కల్పించుకొని తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

మల్కాపురం: వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే వారు పోలీసుల సూచనలను పాటించాలని, అన్ని నిబంధనలను పొందిన తరువాతే వినాయక చవితిని చేపట్టాలని మల్కాపురం ట్రాఫిక్ సీఐ భాస్కరరావు పేర్కొన్నారు. పిలకవానిపాలెం జంక్షన్‌కు సమీపంలో ఉన్న వైష్టవి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉత్సవాన్ని 11 రోజులకు మించకుండా చేపట్టాలని పేర్కొన్నారు. అంతకుమించి చేపడితే పోలీసుల అనుమతులు ఉండవని తెలిపారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా ఉత్సవ పందిరాళ్లను ఏర్పాటు చేయవద్దని అన్నారు. ఒకవేళ ఆ విధంగా ఏర్పాటు చేసినట్టయితే చర్యలు తప్పవని తెలిపారు. ఉత్సవం పేరుతో శబ్ద కాలుష్యం చేసినా, అశ్లీల నృత్యాలు చేసినా ఆయా నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ఎస్ఐలు రాంబాబు, నెమరం బాబు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.



విద్యార్థులతో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

స్వచ్ఛభారత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

మల్కాపురం: స్వచ్ఛభారత్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలను నిర్వహించామని హెచ్‌పీసీఎల్ చీఫ్ మేనేజర్ శ్రీరాములు పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్కాపురం కేంద్రీయ విద్యాలయం, గాజువాక జిల్లా పరిషత్ పాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా సమాజం ఎంతో బాగుంటుందని తెలిపారు. తొలుత ఆయా పాఠశాలల్లో విద్యార్థులచే స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ అధికారులు యూఎస్ శర్మ, కోమకుల అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానించిన అతిథులు

అంకితభావంతో పనిచేస్తే తప్పనిగా గుర్తింపు

గోపాలపట్నం: అంకితభావంతో పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాడి వెంకటరమేష్ అన్నారు. స్థానిక కొత్తపాలెం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న అధ్యాపకులు సరస్వతి, జోజిబాబులకు పాఠశాల అధ్యాపకులు, స్కూల్ కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాడి వెంకటరమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. హెచ్ఎం కేఎల్ సత్యనారాయణ, శేఖర్, సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న వెంకటరమేష్

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

గోపాలపట్నం: పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని డీటీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాడి వెంకటరమేష్ అన్నారు. స్థానిక కొత్తపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరమేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని, భావితరాల మనుగడ ప్రశ్నార్థకం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పీఎం నాయుడు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం దుకాణం తెరిస్తే ఉద్యమం ఉధృతం


నిరసన చేపట్టిన రవీంద్రనగర్ వాసులు

కంచరపాలెం : స్థానిక ఊర్వశి జంక్షన్ వద్ద రవీంద్ర నగర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలంతా ఏకమై ఎంతటి దీక్షకైనా సిద్ధంగా ఉన్నామని స్థానికులు హెచ్చరించారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటామన్నారు. దాదాపు నెల రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దుకాణాన్ని తెరిస్తే సహించబోమని మహిళలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ పెద్దలుపాల్గొన్నారు. అలాగే 35వ వార్డులోని కొత్త రెడ్డికంచరపాలెంలో ముత్యమాంబ గుడికి ఎదురుగా ఏర్పాటు చేస్తున్న మోనార్క్ వైన్స్‌ను వ్యతిరేకిస్తూ స్థానిక మహిళలు బుధవారం ఆందోళనను ఉధృతం చేశారు. తక్షణమే దుకాణాన్ని వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు.గుడికి ఎదురుగా ఇరుకు సందులో దుకాణాన్ని ఏర్పాటు చేయడం వల్ల నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్ల అసోసియేషన్ కార్యవర్గం


విశాఖపట్నం : జీవీఎంసీ ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గం నూతన అధ్యక్షుడుగా పొట్నూరు నాగరాజు ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె.అప్పన్న, కార్యదర్శి మజ్జి చంటి, ఉపాధ్యక్షుడు అలమండ సింహాచలం, జాయింట్ సెక్రటరీ లక్ష్మణరావు, కోశాధికారి ఎం.శ్రీను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.రాంబాబు, కె.జోగయ్య, కామరాజు, సీహెచ్ రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంటి మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు.

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

విశాఖపట్నం: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఉభయదాతలు శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమపూజను చేశారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు.


కనకమహాలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహిళ మృతదేహం



విశాఖపట్నం : జ్ఞానాపురం రైల్వే స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి వున్న మహిళను కేజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గత నెల 1న మృతి చెందింది. మృతురాలికి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే సంప్రదించాలని కంచరపాలెం ఎస్ఐ పి.సూర్యనారాయణ తెలిపారు. సదరు మహిళ అపస్మారక స్థితిలో ఉన్నపుడు వివరాలు ఆరా తీయగా తన పేరు మౌనిక (27), నెల్లూరు వాసి అని చెప్పిందని ఎస్ఐ తెలిపారు. ఆమె వివరాలు తెలియరాలేదన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

పార్కింగ్ యార్డు ఏర్పాటు చేయాలి

గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో భారీ వాహనాల పార్కింగ్‌కు అనువుగా పార్కింగ్ యార్డును ఏర్పాటు చేయాలి. ఇక్కడి పరిశ్రమలకు లోడింగ్‌కు, అన్‌లోడింగ్‌కు వచ్చే భారీ వాహనాలు రోడ్లమీదే బారులు తీరి ఉంటున్నాయి. గాజువాక, పెదగంట్యాడ పారిశ్రామిక వాడలకు, ఈ ప్రాంతంలో నెలకొన్న భారీ పరిశ్రమలకు వచ్చిన వాహనాలు జాతీయ రహదారికి సమాంతరంగా ఉన్న సర్వీస్ రోడ్ల మీద, గాజువాక వంద అడుగుల రోడ్డులో, వుడా రోడ్డులో, పారిశ్రామిక వాడల రోడ్డులలో పార్కింగ్ చేసి ఉంటున్నాయి. దీనివల్ల ఆయా రోడ్లలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువల్ల ఈ పార్కింగ్‌కు ప్రత్యేకంగా యార్డు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నాం.

తాటికొండ జగదీశ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు

క్లిక్.. పోస్ట్

Click.. Post
మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

వృథాగా పోతున్న తాగునీరు



సీతానగరం రోడ్డులో తాగునీటి పైపులైన్ లీకై నీరు వృథాగా పోతున్నది. రాత్రి, పగలు ఇలా అధిక మొత్తంలో నీరు వెలికి వచ్చి డ్రైనేజీలో కలిసి పోతున్నది. రెండు నెలలుగా ఇదే పరిస్థితి. ఇక్కడ పైపులైన్ లీకు అవ్వడం వల్ల కొన్ని ప్రాంతాల్లోని కొళాయిల నుంచి నీరు అతి తక్కువగా వస్తున్నది. ఆయా ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తాగేందుకు ఉపయోగపడాల్సి నీరు ఇలా డ్రైనేజీలో కలిసిపోతుంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఉరుకూటి సింహాచలం, సీతానగరం

నిరుపయోగంగా ఆర్టీసీ ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే



కొత్తగాజువాక బస్టాప్‌లో ఉన్న ఆర్టీసీ ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే రెండు నెలలుగా పనిచేయడం లేదు. బస్టాపులో ఉన్న ప్రయాణికులు బస్సుల రాకపోకల సమయాలను తెలుసుకునేందుకు వీలుగా ఆర్టీసీ వారు ఈ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేశారు. ఏ రూట్ బస్సు ఎంత సమయం రాబోతుందో ప్రకటించేందుకు దీన్ని ఇక్కడ పెట్టారు. అయితే ఇది పాడవ్వడం వల్ల నిరుపయోగంగా మారింది. బస్టాపులోని ప్రయాణికుల బస్సుల రాకపోకల సమయాలు తెలియడం లేదు. దీనివల్ల వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని దీన్ని బాగు చేయించాలని కోరుతున్నాం.

సంకల్ప్ ఉజ్వల్, గాజువాక

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

అక్కిరెడ్డిపాలెం: తుంగ్లాంలో ఇటీవల మృతిచెందిన పావాడ ఎరుకులమ్మ కుటుంబానికి ప్రభుత్వం మంజూరుచేసిన చంద్రన్న బీమా పథకం నగదును బుధవారం టీడీపీ నాయకులు అందచేశారు. మృతురాలి భర్త పైడయ్యకు కాకి రామిరెడ్డి, గిడుతూరి అప్పారావు, పెట్లి కుంచారావు, వి నిర్మలా కుమారి తదితరులు నగదు అందచేశారు. త్వరలోనే మిగిలిన బీమా మొత్తాన్ని అందచేయనున్నట్టు వారు తెలిపారు.

టోల్‌గేట్-దువ్వాడ రహదారి అధ్వానం



రోడ్డు మొత్తం గోతులు
రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
పట్టించుకోని అధికారులు

అగనంపూడి: జాతీయ రహదారి అగనంపూడి టోల్‌గేట్ నుంచి రాజీవ్‌నగర్ మీదగా దువ్వాడ, రాజీవ్‌నగర్, ఎస్ఈజడ్‌కు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రహదారి మొత్తం గోతులు ఏర్పడడంతో ఇటువైపు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి వినియోగంలోకి వచ్చి సుమారు 20 ఏళ్లు పైబడడంతో దారిపొడవులనా రంధ్రాలు పడ్డాయి.

సెజ్‌లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు పరిసర ప్రాంత గ్రామాల వ్యాపారులు, విద్యార్థులు ఈ రహదారి మీదుగానే రాకపోకలు సాగించాల్సి వుంది. రహదారి ఘోరంగా ఉండడంతో రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఇదే విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చొరవ చూపించాలని కోరుతున్నారు.

ఎట్టకేలకు 53వ వార్డులో రైతుబజార్ ప్రారంభం



53వ వార్డులోని రైతుబజార్



రైతుబజార్‌ను పరిశీలిస్తున్న జడ్సీ

కూర్మన్నపాలెం: ఉక్కు నిర్వాసితుల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది. వడ్లపూడి రైతు బజార్ ప్రారంభోత్సవం బుధవారం జడ్సీ సోమన్నారాయణ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేయరాదని, ఆ విధంగా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేశ్వరరావు, డీఈ వెంకటరమణ, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొత్తం 36 షాపులు.. రైతుబజార్‌లో 36 షాపులు నిర్మించారు. ఇందులో కొంత భాగం చేపలు, మాంసం వ్యాపారులకు కేటాయించారు. మిగతా భాగంలో కూరగాయలు, నిత్యావసర సరకులు విక్రయించేవారికి అప్పగించారు. ఎన్నాళ్లగానో ఎదురుచూస్తున్న రైతుబజార్‌కు మోక్షం కలిగి ప్రారంభమైనందుకు 53వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డీవీఆర్ఈఎస్‌యూ కోశాధికారిగా ఆదిశేషారావు



ఆదిశేషారావును అభినందిస్తున్న నాయకులు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ డీవీఆర్ఈఎస్‌యూ కోశాధికారిగా అన్నపు ఆదిశేషారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ బుధవారం అభినందనలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆదిశేషారావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు టి.వి.డి.ప్రసాద్, ఎన్.ఈశ్వరరావు, ఉదయ్‌శంకర్, శివశంకర్, శంకర్రావు, నాగభూషణం, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలో సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యేకి వినితిపత్రం అందజేస్తున్న నిర్వాసితులు

అగనంపూడి: ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని సమస్యలపై నిర్వాసితులు బుధవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఫార్మాసిటీ నిర్మాణంలో సర్వం కోల్పోయిన తమను ఇక్కడకు తరలించారని చెప్పారు. గురువారం నుంచి నీటి సరఫరా, పారిశుధ్య పనుల నిర్వహణ, వీధి లైట్లు నిలిపివేస్తామని అధికారులు హెచ్చరించారని వివరించారు. ఫార్మాసిటీలో విలువైన భూములు, ఇళ్లు కోల్పోయిన తమకు పూర్తిస్థాయిలో ఉపాధి, ఉద్యోగాలు లభించకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందన్నారు. కొన్ని రోజులపాటు ఇంటి పన్నులు లేకుండా గడువు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, కర్రి దశేంద్ర, కర్రి అప్పలరాజు, గొల్లవిల్లి సన్యాసిరావు, జంపా చినఅప్పారావు, శివరామకృష్ణ, శ్రీను, సింగి డి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా;
స్క్రీన్-2: నిన్ను కోరి
శ్రీకన్య స్క్రీన్-3: ఫిదా;
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నిన్ను కోరి; **లక్ష్మీకాంత్:** గౌతమ్ నందా
మోహిని(70ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (35 ఎంఎం): గౌతమ్ నందా
మోహిని (మినీ): మాయామాల్
అరుణ(పెదగంట్యాడ): గౌతమ్ నందా
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): గౌతమ్ నందా
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): గౌతమ్ నందా
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: గౌతమ్ నందా (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్క్రీన్2:** ఫిదా; **స్క్రీన్3:** గౌతమ్ నందా(11.00, 6.30) నిన్నుకోరి (2.15, 9.45)

ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టు అసోసియేషన్ కార్యవర్గం

విశాఖపట్నం: జీవీఎంసీ ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గం నూతన అధ్యక్షుడుగా పొట్నూరు నాగరాజు ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె.అప్పన్న, కార్యదర్శి మజ్జి చంటి, ఉపాధ్యక్షుడు అలమండ సింహాచలం, జాయింట్ సెక్రటరీ లక్ష్మణరావు, కోశాధికారి ఎం.శ్రీను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.రాంబాబు, కె.జోగయ్య, కామరాజు, సీహెచ్ రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంటి మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు. కార్యవర్గం, సభ్యుల సహకారంలో సంఘ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
విశాఖ తూర్పు

విశాఖ సిటీ । గురువారం 3 ఆగస్టు 2017

ఎంవీపీ కాలనీ । ఆరిలోవ । ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్
మద్దిలపాలెం । పెదవాల్తేరు । చినవాల్తేరు । విశాలాక్షినగర్ । వెంకోజీపాలెం। రామ్‌నగర్। సిరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742	ఆరిలోవ	9247894287
వెంకోజీపాలెం	7794831614	విశాలాక్షినగర్	9246778829
బీచ్ రోడ్డు	9393394747	రామ్‌నగర్	8341632746
పెదవాల్తేరు	8341850044	ఆశీల్‌మెట్ట	9394123457
		సిరిపురం	9705295939
		మద్దిలపాలెం	9704995599

ఫ్యాకల్టీక్లబ్ అధ్యక్షునిగా ఆచార్య విశ్వనాథం



వీసీ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న కార్యవర్గం సభ్యులు

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షునిగా కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు పి.విశ్వనాథం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ఎల్.డి.సుధాకరబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం వర్సిటీ వీసీ జి.నాగేశ్వరరావు నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. కార్యదర్శిగా డాక్టర్ పేటేటి ప్రేమానందం, కోశాధికారిగా డి.అప్పలనాయుడు, ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధిగా ఎల్.ఎస్.వి.ప్రసాద్, సైన్స్, ఫార్మశీ ప్రతినిధిగా డాక్టర్ పి.వి.లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రతినిధిగా డాక్టర్ కె.రమేష్‌బాబు, ప్రత్యేక సభ్యునిగా ఆచార్య టి.తిమ్మారెడ్డిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు విశ్వనాథం మాట్లాడుతూ సభ్యుల సంఖ్య పెంపుదల చేయడం, ఆచార్యులను సభ్యులుగా చేర్చడం తొలుత చేస్తామని చెప్పారు. విశ్రాంత ఆచార్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)లను సభ్యులుగా చేర్చుకుంటున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఎంవీపీ కాలనీ: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పలువురు బాధితులకు మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు బుధవారం అందజేశారు. లబ్ధిదారుల్లో 3వ వార్డుకు చెందిన గౌరిపట్టాపు లక్ష్మి (రూ.75 వేలు), 9వ వార్డుకు చెందిన సంపంగి లక్ష్మి (రూ.50వేలు), శ్రీకాకుళానికి చెందిన మల్లా భానుమూర్తి (రూ.40వేలు), 10వ వార్డుకు చెందిన ఎలిగంటి సాయిమణికంఠ (రూ.60 వేలు), 7వ వార్డుకు చెందిన పి.రాంబాబు (రూ.1.2 లక్షలు) ఉన్నారు.

మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ మోహన్

ఆశీల్‌మెట్ట: మధుమేహాన్ని అన్నివేళలా అదుపులో ఉంచుకోవాలని, లేదంటే సమస్యలు కోరి తెచ్చుకున్నట్లేనని డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీ సెంటర్ అధినేత డాక్టర్ వి.మోహన్ సూచించారు. సెంటర్‌లో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.జి.చలం హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మధుమేహం వచ్చిన తరువాత జాగ్రత్తగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. చలం మాట్లాడుతూ రాష్ట్రంలో మధుమేహ బాధితుల సంఖ్య ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నారు. ప్రతి వ్యక్తీ ముందుగా పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సంరక్షణ చేసుకుంటే మంచిదని సూచించారు. మధుమేహం నివారణ కేంద్రాలను సందర్శించి వారి సూచనల మేరకు వైద్య సహాయం పొందుతుండాలన్నారు. మందులు తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించుకోవచ్చని చెప్పారు.

పూల ధరలకు రెక్కలు

అమాంతం పెరిగిన వైనం



పూల దుకాణాల వద్ద రద్దీ

ఎంవీపీ కాలనీ: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం ప్రభావంతో రైతుబజార్‌లో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో బుధవారం ఉదయం నుంచి పూల ధరలు భారీగా పెరిగాయి. గతవారం కిలో రూ.400 ఉన్న చామంతి ధర ఈ వారం రూ.600కు చేరింది. రైతు బజార్‌లో మిగతా పూల ధరలు కూడా బాగా పెరిగాయి. దేశవాళీ చామంతుల ధర రూ.800, బంతి కిలోరూ 160/200, చిన్న గులాబీల ధర రూ.400కు అమ్ముడయ్యాయి.

సింహాచలం ఎస్డీసీగా జయరాం



సింహాచలం: సింహాచలం దేవస్థానం భూపరిరక్షణ విభాగం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా హెచ్‌వీ జయరామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఉదయం తొలుత సింహాద్రి అప్పన్నను దర్శించుకుని పూజలు చేసి, కొండదిగువ ఈవో కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆయన ప్రస్తుతం జిల్లా అటవీశాఖ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.

కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుంది

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై సీపీఎం ఆందోళన...తక్షణం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్



సిలెండర్లు భుజంపై పెట్టుకుని నినాదాలు చేస్తున్న సీపీఎం శ్రేణులు

ఆరిలోవ: అధికారం అందింది కదా అని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి పట్టిన గతే భారతీయ జనతా పార్టీకి పడుతుందని సీపీఎం హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీకి మంగళం పాడాలని తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ సీపీఎం బుధవారం ఆందోళనకు దిగింది. తక్షణం ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులు ఉదయం ఆరిలోవలోని సీపీఎం కార్యాలయం జంక్షన్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సిలెండర్లు భుజానికి కెత్తుకుని కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్రం తన నిర్ణయాన్ని వాపసు తీసుకోకుంటే ప్రజాగ్రహాన్ని ఎదర్కోక తప్పదన్నారు. పేదలందరికీ వంట గ్యాస్‌పై సబ్సిడీ ఇస్తామని గొప్పలు చెప్పుకుని ఇప్పుడు పూర్తిగా ఎత్తేస్తామనడం దుర్మార్గమన్నారు. తమది పేదల ప్రభుత్వం అని చెప్పుకుంటూ ఇలాంటి చర్యలు దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకులకు మంగళం పాడితే, కేంద్రం గ్యాస్ సబ్సిడీ ఎత్తేస్తోందని, ఇలా అయితే పేదల మనుగడ ఎలా అని ప్రశ్నించారు. సీపీఎం ధర్నాతో ట్రాఫిక్‌కు కాసేపు అంతరాయం కలిగింది. ఈ ఆందోళనలో నగర కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, శంకరు, ఐద్వా నాయకురాలు బి.సూర్యామణి, రంగమ్మ, నరేంద్రకుమార్, ఐ.సి.నాయుడు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కళలకు ప్రాధాన్యం ఇవ్వాలి



శిక్షణ పొందుతున్న వారితో రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

ఎంవీపీ కాలనీ: కళలకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని, భారతీయ కళలకు పూర్తిస్థాయిలో ప్రాధాన్యం, ప్రాచుర్యం కల్పించే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేస్తోందని ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఏయూ టీఎల్ఎన్ సభాహాలులో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఢిల్లీ), నాట్యసుధ, ఏయూ సంయుక్తంగా నిర్వహిస్తున్న నట శిక్షణ కార్యక్రమానికి బుధవారం సాయంత్రం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా వాటిని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏపీ, తెలంగాణా, కర్ణాటక, ఢిల్లీ, హరిద్వార్ తదితర ప్రాంతాలకు చెందిన 25 మంది హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పైడా కృష్ణప్రసాద్, చలసాని జయప్రద, ఎన్ఎస్‌డీ ఆచార్యులు ఎం.కె.రైనా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టు అసోసియేషన్ నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రతినిధులు

విశాఖపట్నం : జీవీఎంసీ ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గం నూతన అధ్యక్షుడుగా పొట్నూరు నాగరాజు ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె.అప్పన్న, కార్యదర్శి మజ్జి చంటి, ఉపాధ్యక్షుడు అలమండ సింహాచలం, జాయింట్ సెక్రటరీ లక్ష్మణరావు, కోశాధికారి ఎం.శ్రీను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.రాంబాబు, కె.జోగయ్య, కామరాజు, సీహెచ్ రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులునాగరాజు, చంటి మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని, కార్యవర్గం, సభ్యుల సహకారంలో సంఘ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

వాల్తేరు డిపో ఎదుట ఆర్టీసీ కార్మికుల ధర్నా

అక్కయ్యపాలెం, ఆగస్టు 2: ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సీతాలక్ష్మి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. వాల్తేరు డిపో ఎదుట బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి నెలకు మూడు రోజులు సెలవు ఇవ్వాలన్నారు. ఉద్యోగులపై ఈపీకే, కేఎంపీఎల్ వేధింపులు మానుకోవాలని కోరారు.

మహిళా కండక్టర్ల విశ్రాంతి గృహాలకు మరమ్మతులు చేయాలని, ఓహెచ్‌పీఓ పాయింట్‌కు కంట్రోలర్‌ను నియమించాలని సూచించారు. ఎంటీడీ 281 చార్టు అవకతవకలు సరి చేయాలన్నారు. 300సి, 555 రూట్ల ఓటీలను పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు కె.రమణ, కె.పి.కుమార్, చిన్న, స్వామి, మహేష్, ఎస్.డి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఈసీఈ విభాగంలో క్లబ్ ఎక్స్ ప్రారంభం

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈసీఈ ఇంజినీరింగ్ విభాగంలో బుధవారం క్లబ్ ఎక్స్ ప్రారంభం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఏయూ పాలకమండలి సభ్యుడు ఆచార్య జి.శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో పనిచేయాలన్నారు. కళాశాల స్థాయి నుంచి మెరుగైన అవగాహన నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలన్నారు. ఉత్సుకత, అన్వేషణాసక్తితో పనిచేసే వారికి అవసరమైన సహకారాన్ని క్లబ్‌ఎక్స్ అందిస్తుందని తెలిపారు. బీఓఎస్ చైర్మన్ ఆచార్య పి.రాజేష్‌కుమార్, క్లబ్ మెంటర్ కృష్ణవీర్ అభిషేక్, సూర్యరాఘవేంద్ర, ఇంతియాజ్‌ఖాన్, వంశీ పాల్గొన్నారు.



జ్ఞానాపురం ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం


రక్తపరీక్షలు చేస్తున్న ఉద్యోగి


ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో అందని సేవలు

సదుపాయాలున్నా సేవల్లో నిర్లక్ష్యం..

మందుల్లో నాణ్యత లేదంటున్న వినియోగదారులు

కో-ఆర్డినేటర్ల పర్యవేక్షణ లోపంపై విమర్శలు

జ్ఞానాపురం: నగరంలోని ఈ వైద్యకేంద్రంలో వైద్య సేవలపై రోగులను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన మందులుండవు సరికదా ఉన్నవాటిలో సగానికి సగం నాసిరకమేనని పలువురు ఆరోపిస్తున్నారు. రక్తపరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కేంద్రంలో 28 రకాల పరీక్షలున్నట్టు బోర్డు పెట్టారే తప్ప రోగులకు ఉపయోగపడడం లేదు. ముఖ్యమైన థైరాయిడ్, టైఫాయిడ్, యూరిన్, కీళ్లనొప్పులకు చెందిన పరీక్షలుండవు. షుగర్ పరీక్షలున్నా రెండుసార్లకు వీలుకుదరదు. అతిముఖ్యమైన వ్యాధులకు సంబంధించి సేవలందించడంలో ఇక్కడున్న వైద్యాధికారి సంతృప్తి పరచలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఆన్‌లైన్ డాక్టరుతో వైద్యం చేయిస్తామని రోగులను రెండు మూడు సార్లు ప్రదక్షిణలు చేయిస్తున్నారు. దీంతో ఇక్కడికి వచ్చే రోగులు ఇటు వీరిని ఆశ్రయించలేక అటు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లలేక సతమతమవుతున్నారు. రోగులను పరీక్షించే వైద్యాధికారితోపాటు, ఫార్మాసిస్టు, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ల్యాబ్‌టెక్నీషియన్, ఆయా తదితరులు ఇక్కడ ఉన్నారు. అయితే సేవలు మాత్రం సరిగా అందడంలేదు. పర్యవేక్షించేవారు లేకపోవడమే ప్రధానకారణం. ప్రస్తుతం ఉన్న వైద్యాధికారులు కూడా పూర్తిస్థాయి వైద్యులు కాకపోవడం తో రోగులు సేవలపై సంతృప్తి చెందడంలేదు. వీటిని పర్య వేక్షించాల్సిన కోఆర్డినేటర్లు పట్టించుకోకపోవడంతో ఏ కేంద్రంలో ఏం జరుగుతుందో అంతు చిక్కడం లేదు. జ్ఞానాపురం ఈవైద్య కేంద్రంలో సమస్యలు అధికంగా ఉన్నాయి.

ఈ ఏడాది జనవరిలో ఈ కేంద్రం ప్రారంభం


కేంద్రంలో మందులు

జ్ఞానాపురంలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. అంతవరకు కొనసాగుతున్న జీవీఎంసీ ఆస్పత్రులను తొలగించారు. ఆ స్థానంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందిస్తామన్నారు. 92 రకాల మందులుంటాయన్నారు. తీరా ఉన్న మందులన్నీ నాణ్యతలేనివేనని విమర్శిస్తున్నారు. ఉన్న వైద్యాధికారిని ప్రశ్నిస్తే తనకు మందులకు సంబంధం లేదంటున్నారు. విషయం తెలియని రోగులు వీటిని వినియోగించి మరిన్ని రోగాల బారిన పడుతున్నారు. నాలుగో జోన్‌కార్యాలయ సమీపాన ఉండడంతో ఈజోన్‌కు చెందిన వారంతా ఈ కేంద్రాన్ని ఆశ్రయించడంతో ఓపీ అధికంగానే ఉంటుంది. ఫిబ్రవరిలో 1900, జూలైలో 1850 మంది రోగులు దీనిని ఆశ్రయించారు. తక్షణం ఈ కేంద్రం సేవలు రోగులకు సక్రమంగా అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

థైరాయిడ్ టెస్టు ఉంటే బాగుంటుంది



ప్రస్తుతం ఇతర పరీక్షలతోపాటు థైరాయిడ్ టెస్టుఅవసరం. అలాగే టైఫాయిడ్, యూరిన్, కీళ్లనొప్పులకు రక్తపరీక్షలుండాలి. వీటి కోసం ఇతర ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం మహిళలకు థైరాయిడ్ సేవలు ఎంతో అవసరం పడుతుంది.

ఎం.కుమారి, జానాపురం

నాణ్యతలేని మందులు



ప్రస్తుతం ఆస్పత్రిలో నాణ్యతలేని మందులున్నాయి. వాటిని రోగులకు ఇస్తున్నారు. అడిగితే ప్రభుత్వం సరఫరా చేసినవి అని అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

బి.శివనాగమణి


హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు

వన్‌టౌన్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో బుధవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఆలయానికి హుండీలలో 34 రోజులకు గాను 17 లక్షల 99 వేల 520 రూపాయల నగదు లభించినట్టు దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి తెలిపారు. అలాగే హుండీల్లో 47 గ్రాముల బంగారం, 835 గ్రాముల వెండి లభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



ఆశీల్‌మెట్ట: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులపై బుధవారం జీవీఎంసీలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన వార్డుల వారీగా వున్న పెండింగ్ పనులను సమీక్షించారు. పనుల్లో జాప్యానికి కారణాలు తెలుసుకున్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందినపుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. సత్వరమే పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇబ్బందులుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

బీజేపీ బూత్‌స్థాయి సమావేశం



మహారాణిపేట: కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటి వారని బీజేపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద్‌రెడ్డి అన్నారు. బుధవారం మహారాణిపేట అఫీషియల్ కాలనీలో పార్టీ 21వ వార్డు అధ్యక్షుడు ఎస్‌కె అబూ ఆధ్వర్యంలో బూత్‌స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు బూత్‌స్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మెడికల్ సెల్ కన్వీనర్ రవికుమార్, ఆల్బర్ట్, తిరుమల రావు, తిరుమల, రమణి, రమ్య పాల్గొన్నారు.

ఆరాధన


కనకమహాలక్ష్మి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కనకమహాలక్ష్మికి శ్రావణమాసం ప్రత్యేక పూజలు

వన్‌టౌన్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఉభయదాతలు శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమపూజను చేశారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.


అమ్మవారికి జలాభిషేకం చేసేందుకు క్యూ కట్టిన భక్తులు

ఎరుకుమాంబకు జలాభిషేకం

విశాఖపట్నం: దొండపర్తి ప్రాంత ప్రజల ఇలవేల్పు ఎరుకుమాంబకు బుధవారం భక్తులు పసుపు నీళ్లతో అభిషేకం చేశారు. అమ్మవారిని భక్తితో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని అందరి నమ్మకం. ప్రతి బుధవారం ఎరుకుమాంబకు జలాభిషేకం నిర్వహిస్తారు. దొండపర్తి, అక్కయ్యపాలెం, లలితానగర్, రైల్వేన్యూకాలనీ, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారికి జలాభిషేకం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులను క్యూ పద్దతిలో పంపించారు.

నేడు షిర్డీసాయి తిరువీధి మహోత్సవం

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న వైర్లెస్‌కాలనీ కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలోని ఈనెల 3న షిర్డీసాయి తిరువీధి మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతి నిధి ఆదిమోహనరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా స్వామివారిని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగిస్తారు. ఊరేగింపు రామాలయం నుంచి బయలుదేరి వైర్లెస్‌కాలనీ, డిడీబీకే కాలనీ, దొండపర్తి, అల్లిపురం తదితర ప్రాంతాలమీదుగా సాగుతుందని తెలిపారు. భక్తులంతా హాజరుకావాలని పి.ఆదిమోహనరెడ్డి కోరారు.

మహిళ మృతదేహం



విశాఖపట్నం: జ్ఞానాపురం రైల్వే స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి వున్న మహిళను కేజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ గత నెల 1న మృతి చెందింది. మృతురాలికి సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే సంప్రదించాలని కంచరపాలెం ఎస్ఐ పి.సూర్యనారాయణ తెలిపారు. సదరు మహిళ వివరాలు ఆరా తీయగా పేరు మౌనిక (27), నెల్లూరు వాసి అని ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మాధ్యమం ఎత్తివేతపై విద్యార్థుల అభ్యంతరం

- ఆంగ్ల మాధ్యమంలో బోధనతో పాఠాలు అర్థంకాక పలువురు విద్యార్థుల ఇబ్బందులు
- తెలుగులో బోధన ఐచ్ఛికంగా ఉండాలని వినతి
- అమలు తీరుపై ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రుల అసంతృప్తి


నేలపైనే చిన్నారుల చదువులు

ప్రభుత్వ అలోచన ఎలా ఉన్నా ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి మున్సిపల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కేవలం ఆంగ్ల మాధ్యమంలోనే బోధన కొనసాగిస్తుండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా అంటున్నారు. ముందస్తుగా సమగ్ర ప్రణాళిక లేకుండా ఒకటి నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలని నిర్బంధ అమలు తగదని వ్యాఖ్యానిస్తున్నారు. అప్పటి వరకూ తెలుగు మాధ్యమంలో పాఠాలు విన్న విద్యార్థులు పలువురు ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమంలో బోధనను అర్థం చేసుకోలేకపోతున్నారని అంటున్నారు.

తెలుగులోనే తెలుసుకుంటాం..

మురళీనగర్ : జీవీఎంసీ పరిధిలోని మొత్తం 155 పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి జీవో 14 ద్వారా ఇంగ్లీషు మీడియం చదువులు ప్రారంభం అయ్యాయి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులు తమ ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా తెలుగు మాధ్యమం నుంచి ఇంగ్లీషు మీడియంలోకి మారాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులు ఇంగ్లీషు పుస్తకారలతో కుస్తీలు పడుతున్నారు. ఇంతకుముందు 'సక్సెస్' స్కూళ్ల పేరుతో ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు బోధించారు. అవి సత్ఫలితం ఇవ్వలేదు. ఆ అనుభవాన్ని కూడా దృష్టికి ఉంచుకుని ముందుకు సాగి ఉంటే బాగుండేదని, 'సక్సెస్' స్కూళ్ల నడపడంతో ఫెయిల్యూర్ అయిన ప్రభుత్వం ఇప్పుడు పాఠశాలల్లో కేవలం ఆంగ్ల మాధ్యమంలోనే బోధన ప్రవేశపెట్టి ఎలా విజయవంతంగా అమలు చేయగలదని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా.. ఇంగ్లీషు బోధనలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులకు పాఠాలు బోధించడం కష్టమని అంటున్నారు. ఇన్నాళ్లూ తెలుగు మాధ్యమంలో బోధించిన ఉపాధ్యాయులు ఎలాంటి ముందస్తు కసరత్తు లేకుండా ఆంగ్ల మాధ్యమంలో బోధనకు ఇబ్బందులు పడుతున్నారు.

ఉన్నపళంగా.. అన్ని తరగతులకు ఒకేసారి ఆంగ్ల మాధ్యమంలో బోధించమని కాకుండా ఏటా తరగతి వారీగా అమలు చేసి ఉంటే బాగుండేదని తల్లిదండ్రులు, నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలాగే ఆంగ్ల మాధ్యమంలోనే చదవాలని నిర్బంధం విధించేలా కాకుండా ఇష్టం ఉన్న వారు తెలుగు మాధ్యమంలో సైతం అభ్యసనం కొనసాగించేలా అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని అంటున్నారు. కనీసం పైలెట్ ప్రాజెక్టు కింద ఒకటి, రెండు పాఠశాలల్లో అమలు చేసి అక్కడ అనుభవాల నుంచి మిగతా పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశ పెట్టాల్సిందని అభిప్రాయ పడుతున్నారు.

కొత్తగా ఆంగ్ల మాధ్యమంలోకి మారడంతో పాఠాలు అర్థం కావడం లేదని, దీనివల్ల ట్యూషన్లకు వెళ్లాల్సి వస్తున్నదని కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే ఆర్థికంగా స్థోమత లేని వారి పరిస్థితి ఏమిటని, అటువంటి వారి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడి పోవాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మౌలిక సౌకర్యాల మాటేమిటి?

కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యను అందిస్తున్నామని చెబుతున్న ప్రజాప్రతి నిధులు, అధికారులు సర్కారీ పాఠశాలల్లో కనీస సదుపా యాల కల్పన గురించి మాత్రం పట్టించు కోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పాఠశా లలో విద్యార్థులు కూర్చునేందుకు బల్లలు లేక నేలపైనే కూర్చుంటున్నారని, అలాగే మరుగుదొడ్లు, వాటికి నీటి సరఫరా గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంగ్లీష్ మాధ్యమం అమలు చేయడంతో ఈ అంశాలను ముడిపెట్టలేమని, కానీ మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని తల్లిదండ్రులు అంటున్నారు.


మాధవధార ప్రాథమిక పాఠశాల

ముమ్మాటికీ తప్పే..



రాష్ట్రంలో అన్ని కార్యాలయా లు, ఫైళ్లు, జీవోలు తెలుగులోనే ఉండాలని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం పాఠశాలల్లో మాత్రం తెలుగు మాధ్యమంలో బోధన వద్దని చెప్పడం నిజంగా దురదృష్టకరం. స్థానిక సమస్యలు, స్థానిక ఔన్నత్యాలు, చరిత్రలు ఉండని ఇంగ్లీష్ మాధ్యమం పుస్తకాలతో విద్యార్థులు ఏం నేర్చుకుంటారు.

ఎం.సత్యవతి, హెచ్‌ఎం,
మాధవధార ప్రాథమిక పాఠశాల

ఇబ్బందులపై ఎమ్మెల్యేతో విద్యార్థుల ఏకరువు

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల గురించి పలు వర్గాల నుంచి వెలువడుతున్న అభిప్రాయాలను బలపరిచేలా సీతమ్మధారలోని ఎన్‌ఎంసీహెచ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఉత్తరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు వద్ద ఏకరువు పెట్టారు. ఇన్నాళ్లూ తెలుగు మాధ్యమంలో బాగా సాగుతున్న తమ చదువులు ఒక్కసారిగా ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమ బోధన వల్ల ఒడిదొడుకులకు లోనవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల మాలో కొందరు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకే వెనుకంజ వేస్తున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మనోభావాలను కూడా గుర్తించాలన్న వాదన మొదలైంది.

తెలుగు మాధ్యమం రద్దు తగదు



ఆంగ్ల మాధ్యమానికి మేం వ్యతిరేకం కాదు గాని మాతృభాష తెలుగులో బోధన లేకుండా చేయడం తగదు. దీనివల్ల అమలులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ప్రక్రియ దశల వారీగా జరిగి ఉంటే బాగుండేది. కేవలం మున్సిపల్ పాఠశాలల్లోనే తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం, ఎయిడెడ్ పాఠశాలల్లో వర్తింపజేయక పోవడం ఎందుకో అర్థం కావడం లేదు. ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా చదివేది అర్బన్ విద్యార్థులే మరి. బోర్డులు మార్చినంత ఈజీగా విద్యార్థుల్లో మార్పు తీసుకురావడం కష్టసాధ్యం. ఏదైమైనా తెలుగు మాధ్యమం రద్దు సమర్థనీయం కాదు.

ఏఎస్ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ పాఠశాల, కె.కాలనీ

తెలుగు మాధ్యమాన్నీ కొనసాగించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమే. దీనివల్ల పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది. అయితే అదే సమయం లో తెలుగు మాధ్యమంలో చదవాలనే విద్యార్థులను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయం. తెలుగులోని పద్యాలు, సామెతలు, సాహితీ ప్రక్రియలు తదితరాలు ఆంగ్ల మాధ్యమం ద్వారా పొందడం సాధ్యమా?

- ఆర్.నవ్యశ్రీ,
ఎనిమిదో తరగతి విద్యార్థిని

ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టు అసోసియేషన్ నూతన కార్యవర్గం


ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రతినిధులు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యవర్గం నూతన అధ్యక్షుడుగా పొట్నూరు నాగరాజు ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కె.అప్పన్న, కార్యదర్శి మజ్జి చంటి, ఉపాధ్యక్షుడు అలమండ సింహాచలం, జాయింట్ సెక్రటరీ లక్ష్మణరావు, కోశాధికారి ఎం.శ్రీను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.రాంబాబు, కె.జోగయ్య, కామరాజు, సీహెచ్ రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంటి మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు. కార్యవర్గం, సభ్యుల సహకారంలో సంఘ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన

తాటిచెట్లపాలెం : నగర పరిధి 34వ వార్డు సంతోషిమాత కాలనీలో బుధవారం సామాజిక భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 19 లక్షలలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ 34వ వార్డు అధ్యక్షులు వాసుపల్లిరాజు, కొప్పిశెట్టి శంకరరావు,గొలగాని సౌజన్య, విజయకుమార్, రావి వెంకటరావు, ఏఈ శ్రీరాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

హెచ్‌ఆర్ సంఘం రాష్ట్ర ఇన్‌చార్జిగా కిరణ్‌కుమార్


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న దృశ్యం

మాధవధార : అంతర్జాతీయ మానవహక్కుల సంఘం ఆంధ్ర రాష్ట్ర ఇన్‌చార్జిగా నగర పరిధి 39వ వార్డు తెన్నేటినగర్‌కు చెందిన కె.కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. అంతర్జాతీయ మానవహక్కుల సంఘం పీఆర్వో భరత్‌కుమార్ ఇందుకు సంబంధి ంచిన ధ్రువీకరణ పత్రాన్ని కిరణ్‌కుమార్‌కు అందజేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

తాటిచెట్లపాలెం : గుర్తు తెలియని వ్యక్తి బుధవారం ఉదయం రామ్మూర్తిపంతులు పేటలో మృతి చెందాడు. మృతుడి వయసు సుమారు 45 ఏళ్లుంటాయి. చామనఛాయగా ఉన్నాడు. కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో భిక్షాటన చేసుకొనేవాడని స్థానికులు తెలిపారు. కంచరపాలెం ఏఎస్ఐ జ్యోతి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం ప్రేమసమాజంకు అప్పగించారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

చెట్లు కూలిపోతున్నా పట్టదా ?

- జోన్ 6 పరిధిలో మొక్కల సంరక్షణను పట్టించుకోని అధికారులు
- పలు చోట్ల ట్రీ గార్డులు ధ్వంసం
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో నాటిన మొక్కల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పలు చోట్ల చెట్లు నేలకొరిగినా అధికారులు ఉదాసీనంగా ఉంటున్నారు.

వేపగుంట : వనం-మనం, నీరు-చెట్టు లాంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కొందరు అధికారుల తీరు వల్ల నీరుగారిపోతోంది. నేతల పిలుపు మేరకు మొక్కల నాటి చేతులు దులిపేసుకుంటున్న అధికారులు వాటి సంరక్షణపై దృష్టి సారించడం లేదు. జోన్ 6 పరిధిలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా నాటిన మొక్కలే ఇందుకు నిదర్శనం. పలు చోట్ల నాటిన మొక్కలు సరైన సంరక్షణ లేక నేలకొరుగుతున్నాయి. అంతేకాక మొక్కల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన ట్రీగార్డులను మొక్కల ఎదుగుదల పరిమితి దాటినా కూడా తొలగించడం లేదు. దీంతో జోన్ 6 పరిధిలోని వివిధ వార్డులు, బీఆర్‌టీఎస్ రహదారి ప్రాంతంలో ఉన్న సుమారు 300 చెట్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.



ప్రహరీపై కూలిన చెట్టు



బీఆర్‌టీఎస్‌లో ఇలా

జోనల్ కార్యాలయం పరిసరాల్లోనే..

వేపగుంటలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయం పరిసరాల్లో నాలుగేళ్ల క్రితం 50కు పైగా మొక్కలు నాటారు. వాటికి ట్రీగార్డులు కూడా ఏర్పాటు చేశారు. ఆ మొక్కలు నేడు ఏపుగా పెరిగాయి. వీటిలో కొన్ని చెట్లు ప్రస్తుతం ఒరిగిపోయాయి. జోనల్ కార్యాలయానికి నిత్యం రాకపోకలు సాగించే అధికారుల్లో ఏ ఒక్కరూ ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం జీవీఎంసీ పరిధిలో మొక్కల పెంపకం బాధ్యతలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. కాంట్రాక్టర్లు రహదారి పక్కన, కాలనీల్లో ఆరు అడుగులు పొడవున్న మొక్కలను నాటుతున్నారు. ఒకటి రెండేళ్లకే ఇవి ఏపుగా పెరిగిపోతున్నాయి. మొక్క పెరుగుదల ఓ దశకు రాగానే ట్రీ గార్డును తొలగించాలి. తొలగించిన ట్రీగార్డులను వేరే చోట వినియోగిస్తుంటారు. అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో స్థానికంగా ఈ పనులు సరిగ్గా జరగడం లేదు.ఈ కారణంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మొక్కల సంరక్షణ విషయంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



వేపగుంట జోనల్ కార్యాలయంలో ఇలా

నిధులు కొరత ఉంది



వేపగుంట జోన్ 6 పరిధిలో ట్రీగార్డ్స్ సంరక్షణపై ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేకపోయాం. నిధులు కొరత ఇందుకు ఓ కారణం. ఈ విషయాన్ని మరోమారు ఉన్నతాధికారులకు తెలియజేసి మొక్కల సంరక్షణకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం

- నల్లి శివాజీ, జోనల్ కమిషనర్

ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేశాం

వార్డుల్లోను, కాలనీల్లో మొక్కల ఎదుగుదల పరిమితిని దాటితే ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేస్తాం. వారు ట్రీగార్డ్స్ తొలగిస్తారు. అయితే ట్రీగార్డులు తొలగించాలని ప్రజలు వస్తే తొలగించుకోమని వారికే చెబుతున్నాం. చాలా మంది సొంత డబ్బుతో పని చేయించుకుంటున్నారు.

- పి.అర్చన, జోన్ 6 హార్టీకల్చర్ అధికారి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

లంకెలపాలెం : లంకెలపాలెంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం విధిస్తుస్తున్నట్లు గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (ఆర్ఈసీఎస్) సెక్షన్ కార్యాలయం ఏఈ సాయిశేషు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను అక్కడ నుంచి మరోక చోటకు తరలిస్తున్నారు. ఈ మేరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబర్‌లో గ్రూప్ వై రిక్రూట్‌మెంట్ ర్యాలీ

సబ్బవరం,రూరల్ : ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హైదరాబాద్ సెలక్షన్ విభాగం ఆధ్వర్యంలో గ్రూప్ 'వై' ఐఎఫ్(ఎస్) ట్రేడ్ కోసం సెప్టెంబర్ 9న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుంది. ఈ మేరకు యువజన సర్వీసులు శాఖ, సెట్విస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 1998 జనవరి 13, 2001 27 జూన్ మధ్యలో జన్మించినవారు అర్హులు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి ఉండాలి. ఇంగ్లీషులో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోగా తమ వివరాలను జిల్లా యువజన సంక్షేమ అధికారి/ముఖ్య కార్యనిర్వహణాదికారి, సెట్విస్,జిల్లా పరిషత్ కార్యాలయం, విశాఖపట్నం చిరునామాకు అందచేయాలని ప్రకటనలో సూచించారు. మరింత సమాచారం కోసం 0891-2558291 నంబర్‌లో సంప్రదించవచ్చు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



టెక్కలిపాలెంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు

సబ్బవరం,రూరల్ : సేంద్రియ ఎరువులు వినియోగంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారిణి శ్రీదేవి పేర్కొన్నారు. మండలంలోని టెక్కలిపాలెం గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. ఖరీఫ్‌లో నారుమడుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కౌలు రైతులు వ్యవసాయాధికారిణి నుంచి పంట ధృవీకరణ పత్రం తీసుకొని బ్యాంకు రుణం పొందవచ్చన్నారు. భూసార కార్డు ఆధారంగా రైతులకు శతశాతం రాయితీపై జింకు సల్ఫేట్, జిప్సం అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కృష్ణవేణి, ఎంపీఈవో బి.దీపిక, పలువురు రైతులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు ఇస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

వేపగుంట : సింహగిరి వాకర్స్ క్లబ్, సింహగిరి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రహ్లాదపురం దరి గొల్లనారాయణపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మహేశ్వరరావు, కార్యదర్శి పి.సత్యారావు, కాలనీ అధ్యక్షుడు పీతల విష్ణు, జె.మురళి, వి.నారాయణరావు, రమాశేషు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎల్ఈడీ బల్బుల పంపిణీ

సబ్బవరం,రూరల్ : అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకారం సంస్థ సమకూర్చిన ఎల్ఈడీ బల్బుల పంపిణీ కార్యక్రమం బుధవారం అంతకాపల్లిలో జరిగింది. సర్పంచ్ చొక్కాకుల గోవింద, ఎంపీటీసీ సబ్బవరపు ముత్యాలనాయుడు వినియోగదారులకు బల్బులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మీనాయుడు, ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి పాల్గొన్నారు.



సబ్బవరం మండలంలో అంతకాపల్లిలో..

పి.భోనంగిలో..

పరవాడ: గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (ఆర్ఈసీఎస్) ఉచితంగా సమకూర్చిన ఎల్ఈడీ బల్బులను పి.భోనంగి గ్రామస్థులకు ఎంపీటీసీ సభ్యుడు గొర్లె శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్ఈసీఎస్ కృషి చేస్తుందన్నారు. ఎల్ఈడీ బల్బులను వినియోగించడం వల్ల విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయవరపు దేముడు, స్థానిక నాయకులు జి.రాము, నాయుడు, ఆర్ఈసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అజయ్‌నగర్‌లో..

సబ్బవరం : మండలంలో బాటజంగాలపాలెం పంచాయతీ అజయ్‌నగర్‌లో సుమారు 60 మంది ఆర్ఈసీఎస్ వినియోగదారులకు టీడీపీ నేత భర్ణికాన సాయినాధరావు బుధవారం ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు పోతల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొర్లి నూకరాజు, వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

వేపగుంట : ప్రహ్లాదపురం దరి పల్లినారాయణపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళుతున్న డి.సరిత, పి.జ్యోతి, జె.అనురాధలను పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన కృషిని వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సత్యానందం, కె.నందిని, ఈశ్వర్, స్థానిక 69వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దాసరి రాజు, బీఏ రాజు, టి. పూడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఉన్నా కానరాని పార్కులు

రహదారులు, వీధులలో చిన్నారుల ఆటపాటలు

గోపాలపట్నం: విస్తారంగా గల ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమై అంతరించి పోతున్నా ప్రజా ప్రయోజనార్థం ప్రభుత్వ స్థలాలను వినియోగించాలని అధికారులుగాని, నేతలుగాని చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నగర పరిధి 66వ వార్డు పరిధిలోని కొత్తపాలెం, యల్లపువానిపాలెం, వెంకటాపురం, పద్మనాభనగర్ గ్రామాల్లో సుమారు 20కి పైగా కాలనీలు ఉన్నాయి. వీటిలో సుమారు 25 వేలకు మందికి పైగా జనాభా ఉన్నారు. వార్డులో ఎంతో కీలకమైన ఈ గ్రామాలకు దశాబ్దాల చరిత్ర ఉంది. ఈ గ్రామాల్లో ప్రభుత్వ బంజర్లు, చెరువు గర్భాలు, చెరువు గట్లు, గెడ్డ పోరంబోకు స్థలాలు వెరసి సుమారు 100 ఎకరాలకు పైగా ఉంటాయి. మూడు దశాబ్దాల వరకూ పెద్దగా అభివృద్ధిలేని ఈ ప్రాంతాల్లో గడిచిన మూడు దశాబ్దాల్లో దశలవారీగా అభివృద్ధి చెండంతో వందల సంఖ్యలో జనావాసాలు, వేల సంఖ్యలో జనాభా పెరిగిపోయింది. ఈ క్రమంలో ఈ గ్రామాల్లో గల చాలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ప్రభుత్వ స్థలాల్లో జనావాసాలు ఏర్పడ్డాయి. అయితే ఇంత విస్తారంగా ప్రభుత్వ భూములు ఉన్న ఈ గ్రామాల్లో ప్రజాప్రయోజనార్థం ప్రభుత్వ స్థలాలు వినియోగించిన దాఖలాలు తక్కువనే చెప్పాలి. వేలాది మంది జనాభా ఉన్న ఈ గ్రామాల్లో ఏ గ్రామంలో కూడా నేటికీ ఒక్కపార్కు కూడా లేదనంటే అతిశయోక్తి కాదు. ఈ గ్రామాల్లో పిల్లలు ఆడుకోవడానికి క్రీడా వైదానంగాని, పార్కులుగాని లేకపోవడంతో పిల్లలు ఆటపాటలు వీధుల్లోనే జరుగుతున్నాయి. దీంతో వీధుల్లో ఆటలాడే పిల్లలు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పిల్లల ఆటపాటలకు అనువుగా ప్రతి గ్రామంలో కూడా కనీసం ఒక పార్కు నిర్మిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నేతలు ఈ దిశగా చర్యలు చేపడితే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.



66వ వార్డులో ప్రభుత్వ స్థలం

వేలాది మంది జనాలు ఉన్నా ఒక్క పార్కు కూడా లేదు



వార్డులో గ్రామాలకు దశాబ్దాల చరిత్ర ఉంది. గ్రామాల్లో వేలాది మంది జనాభా ఉన్నా ప్రభుత్వ స్థలాల్లో కనీసం ఒక్కపార్కు కూడా ఏర్పాటు జరగలేదు. పిల్లలు వీధుల్లోనే ఆటలాడుతున్నారు. గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పార్కులు నిర్మిస్తే బాగుంటుంది. నేతలు దృష్టిసారించాలి.

డి.నరసింగరావు, కొత్తపాలెం

పార్కులు నిర్మించాలి



వార్డులో విస్తారంగా ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. ఇప్పటికే చాలా స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. కనీసం ప్రజాప్రయోజనార్థం వినియోగించేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. గ్రామాల్లో పిల్లలు ఆడుకోవడం కోసం పార్కులు లేకపోవడంతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామాల్లో పార్కులు నిర్మాణం చేపట్టడానికి చర్యలు చేపట్టాలి.

ఎస్.మారయ్య, పద్మనాభనగర్



విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

67వ వార్డులో విద్యార్థుల గణన సర్వే

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డులో బుధవారం విద్యార్థుల గణన సర్వే చేపట్టారు. సర్వశిక్ష అభియాన్ డేటాబేస్‌లో ఉన్న విద్యార్థులు చాలా మంది డ్రాపవుట్లు అయిన నేపథ్యంలో వారి వివరాల ద్వారా ఇంటింటికీ వెళ్తూ విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు గల విద్యార్థులు తప్పనిసరిగా బడిలో ఉండాలనే చట్టం ప్రకారం విద్యార్థుల గురించి వివరాలు సేకరిస్తున్నారు. వీరి వివరాలను ఏపీజీఈఆర్ యాప్ ద్వారా విద్యాశాఖ డేటాబేస్‌లో నమోదు చేస్తున్నారు. గోపాలపట్నం పరిధి సీఆర్‌పీ కరుణరాణి ఆధ్వర్యంలో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు ఈ సర్వే చేస్తున్నారు.



పూడికలు తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 67వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం ఎస్సీ కాలనీ గెడ్డలో పూడికలను బుధవారం తొలగించారు. గత కొంత కాలంగా ఈ గెడ్డలో పూడికలు తొలగించకపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో అధిక వర్షాలు కురిసిన సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయనే ఉద్దేశంతో పూడికలు తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగ్గునాయుడు పర్యవేక్షణలో సిబ్బంది ఎక్స్‌కవేటర్ ద్వారా పనులు చేపట్టారు.

సామాజిక భవనాల నిర్మాణానికి భూమిపూజలో జాప్యమెందుకో?

మల్కాపురం: గ్రేటర్ విశాఖ 47వ వార్డులో సామాజిక భవనాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గణబాబు సిఫారసు మేరకు నెహ్రూనగర్‌లో నాయీబ్రాహ్మణులకు, ములగాడ హౌసింగ్ కాలనీలో వెలమ కులస్థులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ భవనాలు నిర్మించడానికి జీవీఎంసీ నిధులను కేటాయించింది. అయితే ఈ సామాజిక భవనాల నిర్మాణాలకు సంబంధించి జన్మభూమి కమిటీ ప్రతినిధులు శంకుస్థాపన పనులు చేయాల్సి ఉండగా, అందుకు వారు శ్రద్ధ కనబరచడం లేదు. దీంతో అటు అధికారులు, ఇటు ఆయా వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్వయంగా ఎమ్మెల్యే గణబాబు సామాజిక భవనాల నిర్మాణానికి సిఫారసు చేస్తే జన్మభూమి కమిటీ ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం తగదని పలువురు అంటున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పీవీజీ రాజు విగ్రహం ఏర్పాటు చేయాలి

సింహాచలం: ఉత్తరాంధ్ర జిల్లాలోని 104 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్తగా వ్యవహరించి దేవాలయాల మనుగడకు వేలాది ఎకారాల భూములను దారాధత్తం చేసిన దివంగత పీవీజీ రాజు విగ్రహాన్ని సింహగిరిపై ఏర్పాటు చేయాలని అప్పన్న ఆలయ విశ్రాంత పర్యవేక్షణాధికారి పాశర్ల సూర్యనారాయణ ఓ ప్రకటనలో కోరారు.

సంజీవరెడ్డి దృష్టికి షిప్‌యార్డు సమస్యలు



సంజీవరెడ్డికి షిప్‌యార్డు సమస్యలను వివరించిన గుర్తింపు యూనియన్ ప్రతినిధులు

మల్కాపురం: అఖిల భారత ఇంటక్ అధ్యక్షుడు, షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డిని బుధవారం డిల్లీలో షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు నేతృత్వంలో కలిసి పరిశ్రమ సమస్యలను వివరించారు. షిప్‌యార్డుకు తక్షణమే ఆర్థిక పునర్వ్యవస్థీకరణ చేయాలని, అప్పుడే సంస్థ కష్టాల నుంచి గటెక్కుతుందని అన్నారు. అలాగే నౌక నిర్మాణ ఆర్డల కోసం కూడా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా ఎల్అండ్ఎం సీరీస్ కార్మికులకు శాశ్వత ఉపాధి దక్కేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షులు భీమారావు, ప్రతినిధులు మాతా వెంకటరమణ, దాకరపు నూకరాజు, డీవీ రమణ, బాబూరావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై నిరసన



ఊర్వశి జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఆర్పీపేట: పేదలకు అందించే వంట గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేయాలన్న ఆలోచన చేయడం దుర్మార్గమని కంచరపాలెం జోన్ సీపీఎం, సీఐటీయూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతపై బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక బీఎస్ఆర్ భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఊర్వశి జంక్షన్ మీదుగా కంచరపాలెం మెట్టు వద్దకు చేరుకుంది. సీపీఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బొట్టా ఈశ్వరమ్మ, బి.పద్మ, ఒమ్మి అప్పారావు, సింహాచలం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



పగిలిన పైప్‌లైన్ స్థానంలో నూతన పైప్‌ను ఏర్పాటుచేస్తున్న సిబ్బంది

మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

సింధియా: కొండవాలు గ్రామాల్లోని మంచినీటి ట్యాంక్‌కు సరఫరాచేసే భూగర్బ మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవటాన్ని గుర్తించి జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారు. జీవీఎంసీ 45, 49వ వార్డుల పరిధిలోని కాకరలోవ, చింతల్లోవ, క్రాంతినగర్‌లలో ఉన్న వాటర్ ట్యాంక్‌లకు సరఫరా చేసే పైప్‌లైన్ మీదుగా బుధవారం ఉదయం సింధియా మార్కెట్‌కు రాకపోకలు సాగించే భారీవాహనం వెళ్లడంతో భూగర్భంలోని సిమెంట్ పైప్ పగిలిపోయింది. దీంతో మంచినీరు మట్టిలోంచి ఉబికి ధారాళంగా బయటకు రావటం గమనించిన మంచినీటి సరఫరా సిబ్బంది రోజువారీ పర్యవేక్షణలో గమనించి తక్షణ చర్యలు తీసుకున్నారు. సమస్యపై తక్షణ చర్యలు తీసుకోకపోయిఉంటే మంచినీటికి ఇబ్బందులు ఎదురయ్యేవని స్థానికులు తెలిపారు.



వెలగని వీధి దీపాలు

ఎల్వీ నగర్, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో 10 రోజులుగా గాఢాంధకారం

ఆటోనగర్: జీవీఎంసీ 60వ వార్డు ఎల్వీనగర్, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో పది రోజుల నుంచి వీధి లైట్లు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ట్వింకిల్ స్కూల్ నుంచి పైడన్న గార్డెన్స్ మీదుగా ఎల్వీ నగర్‌కు వెళ్లే ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. అంధకారంగా ఉన్న రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా ఉందని విద్యార్థులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలు, పందుల వెంట తరుముతున్నాయని పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక.. రహదారులపై డంప్ చేసిన భవన నిర్మాణ సామగ్రి కనిపించక ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లినా వారు స్పందించాలేని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆలోచింపజేసిన శ్రమణకం

'బౌద్ధం శరణం గచ్ఛామి'తో మార్మోగిన ఉక్కు క్లబ్

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఉక్కుగనరం క్లబ్‌లో బుధవారం ప్రదర్శించిన శ్రమణకం నాటకం ఆలోచింపజేసింది. హైదరాబాద్‌కు చెందిన యువ కళావాహిని, గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటకంలో బుద్ధుడి జీవితాన్ని, ఆయన తత్వాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు.

అంతకముందుకు ఈ కార్యక్రమాన్ని క్లబ్ కార్యదర్శి కేవీ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సభ్యుల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ బౌద్ధ మిషన్ అధ్యక్షుడు కపర్థి, విస్కా అధ్యక్షుడు జయంతి సత్యానారాయణ, ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, ఉమామహేశ్వరరావు, ప్రకాష్, రమేష్, అప్పారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నాటకంలోని ఓ దృశ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దుర్గాప్రసాద్

నిరుపేదలకు చేయూతనివ్వాలి



పాఠ్యసామగ్రి పంపిణీ చేస్తున్న పల్లా

అక్కిరెడ్డిపాలెం: నిరుపేద బాలలను విద్యావంతులు చేసేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు, షీలానగర్‌లోని శబరి విద్యానికేతన్‌లో రోటరి క్లబ్ విశాఖ పోర్టు సిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత, నేత్ర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి అదపురెడ్డి గోవిందరావు, బోగేశ్వర రావు, చంద్రశేఖర్, శీరం రాజేష్, అలమండ రాజు, వంకినేని జీవన్‌బాబు, విష్ణుదేవ్, వైద్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో విద్యార్థులకు ఉచిత కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు, పుస్తకాలు అందచేశారు.

వినాయక చవితి పందిర రాట

అక్కిరెడ్డిపాలెం: వెంకటేశ్వరకాలనీలో ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వినాయక ఉత్సవాలకు పందిరి రాటను బుధవారం వేశారు. ఈ ఏడాది సుమారు 30 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బి.పార్వతీశం, మళ్ల తులసి తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి ఇస్కఫ్ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు

ఉక్కుటౌన్‌షిప్: భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) ఆధ్వర్యంలో ఉక్కు నగరం సెక్టార్-1లోని స్టీల్ క్లబ్ ఆడిటోరియంలో ఈ నెల 13నుంచి రెండు రోజులపాటు జాతీయ స్థాయి ఇస్కఫ్ బహుభాషా సాంస్కృతిక ఉత్సవాలు జరుగుతాయని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు దేశంలోని 16 రాష్ట్రాల నుంచి కళాకారులు విచ్చేస్తారని అన్నారు. ఇస్కఫ్ ఉక్కునగరం యూనిట్ అధ్యక్షుడు జె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు పెంపొందించేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి.ఎస్.సుకుమారన్, జి.బోసుబాబు, నాయకులు ఎన్.మిశ్రా, సోమన్న, తాండ్ర కనకరాజు, రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

'కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి'



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

ఉక్కుటౌన్‌షిప్: ఉక్కు ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాల కల్పనే ప్రధాన ధ్యేయంగా ముందుకుసాగుతున్నామని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ జంక్షన్ వద్ద బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలైన హెచ్‌ఆర్‌ఏ, గ్రాట్యూటీపై సీలింగ్ ఎత్తివేత, పింఛన్ వంటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గంధం వెంకటరావు, నీరుకొండ రామచంద్రరావు, బి.మురళీరాజు, డి.సంపూర్ణం, నీలాపు సైనికుడు, బి.ఎం.కె.నాయక్, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ కో-ఆపరేటివ్ స్టోర్స్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన కారి దేముడు కుటుంబానికి త్రిఫ్ట్ కాంట్రాక్టు సొసైటీ నుంచి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు బుధవారం ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొసైటి కార్యవర్గ సభ్యులు పి.మోహన్‌రావు, ఆర్.రమణ, రాముడు, రామారావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

యూపీ కమిషనర్ల బృందం పర్యటన

వివిధ విషయాలపై అధ్యయనం



జడ్సీతో సమావేశమైన ఉత్తరప్రదేశ్ కమిషనర్ల బృందం

గాజువాక టౌన్: ఉత్తరప్రదేశ్‌లోని కమిషనర్ల బృందం బుధవారం గాజువాక జోన్‌లో పర్యటించారు. స్వచ్ఛభారత్, బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన, శానిటేషన్ వంటి అంశాల ఆధ్యాయానికి కమిషనర్ల బృందం విశాఖ విచ్చేసింది. విశాఖ పర్యటనలో భాగంగా బుధవారం గాజువాకలో పర్యటించింది. ఈ బృంద సభ్యులు శానిటేషన్ కమిటీ ప్రతినిధులు, స్వచ్ఛగ్రహీతలతో సమావేశమయ్యారు. బహిరంగ మలమూత్ర విజర్జన నిర్మూలనకు తీసుకున్న చర్యలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పలు విషయాలను బృంద సభ్యులకు వివరించారు. ప్రజలు, స్థానిక కమిటీల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జోనల్ అధికారులు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ కమిటీ సభ్యులు జి.సువర్ణరెడ్డి, బలిరెడ్డి సత్యనారాయణ, ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎన్‌టీయూసీ సభ్యులు

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, సంస్థ ప్రగతికి సహకారం అందించాలని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు అన్నారు. కార్మిక, సంస్థ సమస్యలతో కూడిన పోస్టర్‌ను పైడిరాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే మరింత అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి కలుగుతుందన్నారు. అదే విధంగా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని కోరారు. యాజమాన్యంకు పూర్తి సహకరాం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.సత్యారావు, జి.నర్సింగరావు, కె.ముత్యాలు, జి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ప్రత్యేక స్థలం

గాజువాక టౌన్: గాజువాకలో వాహనాల తాకిడి అధికంగా ఉండడంతో గాజువాకలో నిత్యం ట్రాఫిక్ సమస్యల తలెత్తుతోంది. ఈ క్రమంలో జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టిసారించారు. తోపుడు బండ్లు, చిరువ్యాపారులను జోనల్ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలోకి గ్రేటర్ కమిషనర్ ఆదేశాల మేరకు తరలించనున్నామని తెలిపారు. సంబంధిత స్థలాన్ని చదును చేయడం జరిగిందని, వ్యాపారులు సహకరించాలని కోరారు.

'కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ క్యాంటీన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నామని యూనియన్ అధ్యక్షుడు బి.కన్నబాబు అన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించామని, యాజమాన్యం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ సందర్భంగా ఇంటక్ యూనియన్ నుంచి సీఐటీయూలోకి చేరిన కార్మికులకు యూనియన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో గౌరవధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.రమణ, నాయకులు నాయుడు, బాబు, సురేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.